అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 03-10-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 275 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



గాంధీ సేవలు మరువలేం

మహాత్ముడికి రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ నివాళులు

న్యూఢిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. "సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ...13లో

మూసీ సుందరీకరణపై ఏకాభిప్రాయం అవసరం

బాధిత ప్రజల్లో భయాందోళనలు తొలగించాలి

పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, మేధావులతో చర్చించాలి

ముందు ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పేద, మధ్య తరగతి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూసీ రివర్‌బెడ్ ప్రాంతంలో ఇండ్లు కట్టుకుని నివాసముంటున్న ప్రజలపై 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' పోలీసులు, అధికారులను ప్రయోగిస్తున్నదనీ, ఇండ్ల కూల్చివేతలకు ఏర్పాట్లు చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బుధవారం ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ తీరుతో పేద, మధ్యతరగతి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు. ఎప్పుడు బుల్డోజర్లు వచ్చి ఇండ్లు కూలగొడతాయోనని ప్రజలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంత హడావుడిగా నిర్ణయాలు తీసుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. పర్యాటక కేంద్రంగా మార్చినంత మాత్రాన ఈ ప్రయోజనాలు నెరవేరవని వివరించారు. పైగా పెద్దఎత్తున సాధారణ ప్రజల ఆవాసాలకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీలో ప్రధాన సమస్య కాలుష్యమని తెలిపారు. మందులు, రసాయనాల పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు, జంట నగరాల మురుగునీరు మూసీలో కలవడం వల్ల కాలుష్యం పెరుగుతున్నదని పేర్కొన్నారు. మూసీ పరిసరాల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఉప్పల్, ఘట్‌కేసర్ ప్రాంతం నుంచి మొదలై, సూర్యాపేట జిల్లా దాటేవరకు కలుషిత మూసీ జలాలను వ్యవసాయం, పచ్చగడ్డి, చేపల పెంపకం, ఎడ్లు, బర్రెలకే కాకుండా, ప్రజల తాగునీటికి కూడా వాడుతున్నారని వివరించారు. దీని వల్ల ఇక్కడ వ్యవసాయ ఉత్పత్తులు పాలు, చేపలు ఉపయోగించిన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. దీనికి తోడు మూసీలోనూ, మూసీ గట్ల మీద నివాసాలు ఏర్పరచుకున్న పేదల ఇండ్లు వరదల్లో ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. మూసీకి సంబంధించిన ఈ అసలైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం కీలకమని సూచించారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన అంశంలో విస్తృత సంప్రదింపులు లేకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం సరైంది కాదని తెలిపారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తదితరులతో విస్తృతంగా సంప్రదింపులు జరిపి ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని కోరారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం పూలపండుగ

కూకట్‌పల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు





మూసీ నిర్వాసితులకు అండగా ఉంటాం

మెరుగైన జీవితాన్ని కల్పించాలి

కుమార్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, డిజి, అబ్బాస్

మూసీ పరివాహక ప్రాంతంలో సీపీఐ(ఎం) నేతల పర్యటన

గోడు వెళ్లబోసుకున్న బాధితులు

సుందరీకరణను స్వాగతిస్తాం.. ఆ పేరుతో పేదల బతుకులు రోడ్డున పడేయొద్దు

నవతెలంగాణ-అంబర్‌పేట

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని, మూసీ సుందరీకరణ పేరుతో పేదలను నగరం బయటికి పంపి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతున్న దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, డీజీ.నర్సింహారావు, అబ్బాస్ అన్నారు. దాన్ని అడ్డుకోవడానికి.. పేదల కోసం.. 13లో

గాంధీజీ జీవితం స్ఫూర్తిదాయకం



ఆయన ఉద్యమ కార్యాచరణ ఆదర్శనీయం

శ్రద్ధాంజలి ఘటించిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో గల గాంధీ విగ్రహానికి, బాపు సమాధి వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మేయర్ జి.విజయలక్ష్మి, మాజీ ఎంపీ హనుమంతరావు, ఇతర ప్రజాప్రతినిధులు గాంధీకి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, అహింసా వాదిగా యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన ఆయన వ్యక్తిత్వం, ఉద్యమ కార్యాచరణ మనందరికి స్ఫూర్తిదాయకమని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంతకుముందు గాంధీ మ్యూజియంలో ...13లో

మూసీ లూటో..ఢిల్లీమే బాటో

హైడ్రా వెనుక రాహుల్ గాంధీ

రూ.16 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.5 లక్షల కోట్లకు పెంచారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో హైడ్రా బుల్డోజర్ల కూల్చివేతల వెనుక ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ...13లో

కేటీఆర్..కామన్‌సెన్స్ ఉందా?

హైడ్రాకు, రాహుల్‌గాంధీకి ఏం సంబంధం ?

రాష్ట్ర పాలనలో ఏఐసీసీ జోక్యం ఉండదు : టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేటీఆర్ కామన్‌సెన్స్ ఉందా? హైడ్రాకు, రాహుల్ గాంధీకి ఏం సంబంధమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. ఏఐసీసీ రాష్ట్ర పరిపాలనలో జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడారు. హైడ్రా విషయంలో రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారనీ, అందువల్లే కూల్చివేతలపై భయపడుతున్నారని విమర్శించారు. డీపీఆరే తయారు కానప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మూసీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని తొలగిస్తున్నట్టు తెలిపారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందన్నారు. మూసీ వేరు.. హైడ్రా వేరని గుర్తు చేశారు. ప్రభుత్వ చర్యలతో హైదరాబాద్‌లోని చెరువులకు పూర్వవైభవం వస్తుందన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటూ గతంలో కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా దూకుడుతో బాధపడుతున్నది బీఆర్ఎస్ వాళ్లేననీ, అందువల్లే ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చుతుంటే సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం ...13లో

మార్కెట్లపై యుద్ధ మేఘాలు

ఇరాన్- ఇజ్రాయిల్‌లో ఆందోళనల ప్రభావం

చమురు ధరలకు ఆజ్యం

ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి : నిపుణులు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లపై మరోమారు యుద్ధ ప్రభావం పడనుందని అంచనాలు వెలుపడుతున్నాయి. పశ్చిమసియా దేశాల్లో ఇటీవల ఇజ్రాయిల్ తీవ్ర దాడులకు పాల్పడుతూ.. తాజాగా హిజ్బుల్లా చీఫ్ నస్రుల్లా హత్యకు కారణమయ్యింది. దీనిపై ఇరాన్ ప్రతికారంగా మంగళవారం నుంచి ఇజ్రాయిల్‌పై యుద్ధం ప్రకటించింది. ఈ పరిణామాలు గురువారం భారత స్టాక్ మార్కెట్లను తీవ్ర ఒత్తిడికి గురి చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లకు సెలవు కావడంతో ఒక్క పూట ఉపశమనం లభించింది. నేటి భారత స్టాక్ మార్కెట్లలో మాత్రం పెద్ద కల్లోలాన్ని సష్టించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.తాజా ఉద్రిక్తలు ఇప్పటికే ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీసింది. ఒక్కరోజులోనే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు దాదాపు 4 శాతం మేర ఎగిశాయి. ఈ సంఘర్షణ మరింత పెరిగితే బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. సమీప భవిష్యత్తులో భారత స్టాక్ మార్కెట్లు 10-15 శాతం వరకు పతనాన్ని చవి చూసే అవకాశం ఉందని డిఆర్ చోక్సీ ఫిన్‌సర్వ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవన్ చోక్సీ అంచనా ...13లో

తెర వెనుక ఆయనే..

కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

- మీ అకౌంట్ కాదంటే ఎందుకు ఖండించలేదు
- నాడు సీతక్క, గద్వాల విజయలక్ష్మి... నేడు నాపై అసభ్యకర పోస్టులు
- నాగ చైతన్య, సమంత దంపతులు విడిపోవడానికి ఆయనే కారణం
- రకుల్ ప్రీత్‌సింగ్ తొందరగా పెండ్లి చేసుకోవడానికి కూడా...
- హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి బెదిరించి కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్
- ఆయన వ్యసనాలకు అలవాటుపడ్డారు
- చాలా మందికి డ్రగ్స్ అలవాటు చేశారు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తనపై బీఆర్ఎస్ కార్యకర్తలు పెట్టిన అసభ్యకర పోస్టులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలను కించపరిచేలా పోస్టులు పెట్టాలని మాజీ మంత్రి కేటీఆరే ఆ పార్టీ కార్యకర్తలకు చెప్పినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తీరుతో సినీ పరిశ్రమలో కొంతమంది ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. 'సమంత, నాగచైతన్య విడిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. హీరోయిన్లకు కూడా మత్తు పదార్థాలను అలవాటు చేశారు. దీంతో హీరోయిన్లు సినిమా పరిశ్రమ నుంచి తప్పుకున్నారు. సినిమా పరిశ్రమలో ఈ విషయం బహిరంగ రహస్యం. నా వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్నారు. ఆ పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదు. సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. పోలీస్ స్టేషన్‌లో కూడా కేసు పెడతాం' అంటూ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ వల్ల కొందరు హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకొంటే మరికొందరు త్వరగా పెండ్లి చేసుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మంత్రి సీతక్క, మేయర్ విజయలక్ష్మి మీద అసభ్యకరంగా పోస్టులు పెట్టారనీ, ఇప్పుడు బీసీ మహిళనైన తనపై అసభ్యకరంగా పోస్టులు పెట్టడం బాధాకరం అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో బ్లాక్‌మెయిల్ చేసి అనేక మంది ...13లో

గౌరవానికి భంగం

కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు 13లో



వాళ్లు ఆడబిడ్డలు కారా?

మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపె మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ట్విట్టర్ వేదికగా కౌంటరిచ్చారు. 'సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చి పుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి, సమాజానికి ఆదర్శంగా ఉండాలి. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి ...13లో

సిగ్గులేని రాజకీయాలు

మంత్రి వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ ఫైర్

వివరాలు 13లో..





రాజకీయాల కోసం మమ్మల్ని వాడుకోకండి


సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి : నాగార్జున

వివరాలు 13లో..

మీ తగాదాల్లోకి మమ్మల్ని లాగకండి

పరస్పర అంగీకారం, సామరస్యపూర్వకంగానే నా విడాకులు : సమంత

వివరాలు 13లో..



మహిళా మంత్రులను కించపరచటం ఫ్యాషనైంది : మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎంగిలి పూల బతుకమ్మ పండుగ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టకరమని రాష్ట్ర మంత్రి సీతక్క బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించ పరిచి ఆయన తన నైజాన్ని చాటుకున్నారని తెలిపారు. మా నోళ్లను ఫినాయిల్‌తో కడగాలనీ మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్ అని విమర్శించారు. పండగ పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచటం ఫ్యాషనై పోయిందని, వారి పట్ల చీప్ కామెంట్ చేసిన ఆయన నోరునే యాసిడ్‌తో కడగాలని అన్నారు. రాఖీ పండగ రోజున కూడా బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు చేసుకోవచ్చని కామెంట్ చేశారని గుర్తు చేశారు. దొర దురంకారాన్ని మానుకోవాలని హెచ్చరించారు. దూషణలకు, బూతులకు బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్ అని తెలిపారు. రాజకీయాల్లో మహిళలు ఉండకూడదన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తోందని పేర్కొన్నారు.

పూణెలో కూలిన హెలికాప్టర్

- ముగ్గురు మృతి

పుణె : మహారాష్ట్రలోని పూణేలో ఒక హెలికాప్టర్ కూలిన ఘటనలో ముగ్గురు చనిపోయారు. ముంబయిలోని జుహుకు వెళ్లడానికి పూణేలోని ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్‌కోర్సు హెలిప్యాడ్ నుంచి బుధవారం ఉదయం 6:45 గంటలకు టేకాఫ్ అయిన క్షణాల్లోనే బవ్దాన్‌లోని కొండల ప్రాంతంలో సదరు హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో భారత వాయుసేనకు చెందిన రిటైర్డ్ పైలెట్లు పరంజీత్ సింగ్, గిరీష్‌కుమార్ పిళ్లై, నావికా దళానికి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ ప్రీతమ్ చంద్ భరద్వాజ్ మరణించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. విపరీతమైన పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. కాగా షెడ్యూలు ప్రకారం ఇదే హెలికాప్టర్ ముంబయికి వెళ్లి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షులు సునీల్ థాకరేని పికప్ చేసుకొని రాయిగడ్‌లోని సుతార్‌వాడీలోని ఆయన నివాసానికి తీసుకెళ్లాల్సివుండేది.

రాష్ట్రంలో గుండా రాజ్యం నడుస్తోంది

- బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్. ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గుండా రాజ్యం నడుస్తోన్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్‌పై దాడి, కేటీఆర్ కాన్వాయ్ అడ్డగింత ఘటనలు కాంగ్రెస్ రౌడీ పాలనకు అద్దం పడుతోన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు, ఇండ్లపై జరుగుతున్న దాడులన్నీ ముఖ్యమంత్రి కనుసన్నలలో జరిగాయని ఆరోపించారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలున్నా, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు. గుండా రాజ్యం ఎంతో కాలం నడవదనీ, ప్రజలు తిప్పికొట్టే రోజులు వస్తాయని వారు హెచ్చరించారు.

అవినీతికి ఆస్కారం లేని నాణ్యమైన చేప పిల్లలే లక్ష్యం

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేని నాణ్యమైన చేప పిల్లల పంపిణీయే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ వెల్లడించారు. తద్వారా మత్స్యకారుల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడతామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 80శాతం చేపపిల్లల కాంట్రాక్టులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారికి ఇచ్చారనీ, 20 శాతం కాంట్రాక్టులు తెలంగాణ రాష్ట్రానికి అప్పగించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 80శాతం తెలంగాణ కాంట్రాక్టులకు అప్పగించిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత పదేండ్లలో చేప పిల్లల పంపిణీలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. చెరువుల రకాలను బట్టి మూడు రకాల చేపలను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తామని తెలిపారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో గురువారం కరీంనగర్‌లో చేపపిల్లల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ అధ్యక్షులు అజీజ్‌పాషా డిమాండ్
- ఇందిరాపార్క్ వద్ద నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ అధ్యక్షులు, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిముల సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ఈ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తేవడం లేదని విమర్శించారు. వక్ఫ్ ఆస్తులు ఇప్పటికే 80 శాతానికిపైగా ఆక్రమణలకు గురయ్యాయని వివరించారు. వాటిని స్వాధీనం చేసుకునే అంశాలు ఈ బిల్లులో ఎక్కడా పొందుపర్చలేదన్నారు. మహిళలు, ముస్లిమేతరులు ఇద్దరు సభ్యులు ఆ కమిటీలో ఉండాలంటూ సవరణలు చేశారని అన్నారు. దీనికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. అయితో అయోధ్య ట్రస్టు కమిటీలో హిందుయేతర మతాల నుంచి ఒకరు ముస్లిం, ఇంకొకరు క్రిస్టియన్‌ను సభ్యులుగా చేర్చుతారా?అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎనిమిది లక్షల ఎకరాల భూమి ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. వక్ఫ్ భూమి నాలుగు లక్షల ఎకరాలే ఉందనీ, అందులోనూ 80 శాతం ఆక్రమణలకు గురైందని వివరించారు. ఆక్రమణలకు గురైన భూమిని వక్ఫ్ పరిధిలోకి తేవాలన్నారు. ఒక్క ఇంచు భూమి ఆక్రమించిన ఆర్నెళ్ల జైలు శిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలని కోరారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలపై మోడీ ప్రభుత్వ కాలంలో దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. భద్రత లేదని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఉందనీ, ముస్లింలకు న్యాయం చేస్తుందన్న నమ్మకముందని చెప్పారు. వక్ఫ్ సవరణ బిల్లును అమల్లోకి రావొద్దని డిమాండ్ చేశారు.



ఎస్‌బీఐ ఉద్యోగుల స్వచ్ఛత సేవా

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) హైదరాబాద్ సర్కిల్ తమ లోకల్ హెడ్ ఆఫీసు పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. బుధవారం గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దివాస్ సందర్భంగా ఆ బ్యాంక్ ఉద్యోగులు స్వచ్ఛత హై సేవా 2024 క్యాంపెయిన్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, ఉన్నతాధికారులు ప్రకాశ్ చంద్ర బరోర్, రవి కుమార్ వర్మ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇషా ఫౌండేషన్‌కు 150 మంది పోలీసులు





తన ఇద్దరు కుమార్తెలు బందీగా ఉన్నారంటూ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. కామరాజ్ పిటిషన్

- మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు కదిలిన అధికారులు

చెన్నై : మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సద్గురుకు చెందిన ఇషా ఫౌండేషన్‌కు వెళ్లారు. కోయంబత్తూర్ అడిషనల్ ఎస్పీ ర్యాంకు అధికారి నేతృత్వంలో దాదాపు 150 మందితో కూడిన పోలీసు సిబ్బంది.. విచారణ నిర్వహించటం కోసం తొండముతూర్‌లో గల ఇషా ఫౌండేషన్ ఆశ్రమంలోకి ప్రవేశించింది. ఫౌండేషన్‌కు వ్యతిరేకంగా నమోదైన్ని అన్ని క్రిమినల్ కేసులపై మద్రాసు హైకోర్టు ఒక నివేదికను కోరిన తర్వాతి రోజు ఇది చోటు చేసుకున్నది. ఈ పోలీసు ఆపరేషన్‌లో ముగ్గురు డీఎస్పీలు పాల్గొన్నారు. ఫౌండేషన్‌లో ఉండేవారు, గదుల వెరిఫికేషన్‌పై దృష్టి సారించామని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. పోలీసులు రావటంపై ఇషా యోగా సెంటర్ స్పందించింది. "కోర్టు ఆదేశాల మేరకు, సాధారణ విచారణ కోసం పోలీసులు ఇషా యోగా సెంటర్‌కు వచ్చారు. వారు నివాసితులు, వాలంటీర్లను విచారిస్తున్నారు. జీవనశైలిను అర్థం చేసుకుంటున్నారు. వారు ఇక్కడ ఎలా వచ్చి, ఉంటున్నారు అన్నదానిని తెలుసుకుంటున్నారు" అని వివరించింది. కోయంబత్తూర్‌లోని ఫౌండేషన్‌లో తన ఇద్దరు కుమార్తెలు బందీగా ఉన్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. కామరాజ్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోయంబత్తూరు రూరల్ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ సంస్థ వ్యక్తులను బ్రెయిన్‌వాష్ చేసి, వారిని సన్యాసులుగా మారుస్తున్నదని, వారి కుటుంబాలతో సంబంధాలను పరిమితం చేస్తున్నదని కామరాజ్ ఆరోపించారు. దీంతో, ఇషా ఫౌండేషన్‌కు వచ్చి పోలీసులు దర్యాప్తు జరిపారు.

అవధూత దత్తపీఠం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలి

సీఎం రేవంత్‌రెడ్డి

- శ్రీదత్తపీఠ అవధూత ప్రార్థనా మందిరం ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్

అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో అవధూత ప్రార్థన మందిరాన్ని బుధవారం గణపతి సచ్చిదానంద స్వామి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డితో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలు సుఖశాంతులతో పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. ఎవరికి ఏ ఇబ్బందులు తలెత్తినా ఈ ప్రార్థన మందిరంలో ధ్యానంలో నిమగ్నమై కూర్చుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. మైసూర్‌లో జరగాల్సిన కార్యక్రమం తెలంగాణలో జరగడం ఎంతో సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో ఈ క్షేత్రం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొంతు రామ్మోహన్‌కు సీఎం పరామర్శ

కాప్రా : నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చర్లపల్లిలోని బొంతు రామ్మోహన్ నివాసానికి బుధవారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. కమలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. రామ్మోహన్, ఆయన భార్య చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవీతో మాట్లాడారు. సీఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, పవని రెడ్డి, సీత రామ్ రెడ్డి దానపాల్ రెడ్డి ఉన్నారు.

పేదల ఇండ్లు కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదు



- గత ప్రభుత్వం కాళేశ్వరంలో రూ.లక్షా 30 వేల కోట్లు పెట్టింది
- ఇప్పుడు రూ.లక్షా 50 వేల కోట్లు మూసీలో పెడుతున్నారు
- కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల ఇండ్లు కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనకు తేడా ఏమీ లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఇద్దరూ కలిసి ఒకరినొకరు తిట్టుకుంటూ అప్పుడు వాళ్లు.. ఇప్పుడు వీళ్లు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. బుధవారం హైదరాబాద్ అంబర్‌పేటలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో బాధితులను ఆయన పరామర్శించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. అది ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన భూమి కాదనీ.. వారు తమ కష్టార్జితంతో ఒక్కో ఇటుక పేర్చుకుని కట్టుకున్న ఇండ్లని చెప్పారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మూసీ సుందరీకరణ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్‌ను చైర్మెన్‌గా పెట్టి ఇదే తరహాలో ఇండ్లపై మార్కింగ్ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ మభ్యపెట్టారని, ఒక్కరికీ ఇల్లు ఇచ్చింది లేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతామంటోందని.. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అందులో రూ.50 వేల కోట్లతో ఇండ్లు లేని పేదలకు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లపైకి బుల్డోజర్ వస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వం రూ. లక్షా 30 వేల కోట్లు కాళేశ్వరంలో పెట్టిందని.. ఇప్పుడు రూ.లక్షా 50 వేల కోట్లు మూసీలో పెడతారంటున్నారని.. అవి ఎవరి డబ్బులని.. మీ ఇండ్ల నుంచి తీసుకొస్తున్నారా అని ప్రశ్నించారు. ముందు రాష్ట్రంలో ఆస్పత్రులు, స్కూళ్లపై దృష్టి పెట్టాలని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతంలో రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుందని చెప్పారు. కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని, ఇండ్లు కూల్చడంలో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, అమృత, ఎక్కాల కన్నా, అజయ్ కుమార్, రవీందర్ గౌడ్, రామ్‌చందర్, శ్రీధర్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా కేవీపీఎస్ ఏర్పాటు

- సామాజిక, ఆర్థిక సమానత్వ సాధనే కేవీపీఎస్ లక్ష్యం :26 వసంతాల ఆవిర్భావ వేడుకల్లో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తరతరాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అసమానతలను అంతం చేయటానికి సమానత్వ సాధనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందని ఆ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా కేవీపీఎస్ ఏర్పడిందని తెలిపారు.

అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. తద్వారా జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను సాధించిందని తెలిపారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని, ఆ నిధులను సక్రమంగా వినియోగించాలని పోరాడిన చరిత్ర కేవీపీఎస్‌దేనని చెప్పారు. సంఘం నగర అధ్యక్షులు బి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్, అధ్యక్షులు కోట రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ తదితరులు మాట్లాడారు.



500 కిలోల కొకైన్ స్వాధీనం



- దేశ రాజధానిలో డ్రగ్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో అతిపెద్ద మాదకద్రవ్యాల ముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే 500కిలోలకు పైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు. దక్షిణ ఢిల్లీలో జరిపిన దాడుల్లో ఇది బయటపడిందని, దీని వెనుకక అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠా వుందని పోలీసులు తెలిపారు. ఆదివారం ఢిల్లీలోని తిలక్‌నగర్ ఏరియాలో ఇద్దరు ఆఫ్ఘన్ జాతీయులను అరెస్టు చేసి వారి నుండి 400గ్రాముల హెరాయిన్, 160గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ వెంటనే తాజా రాకెట్ బయటపడింది. ఆదివారం నాడే ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రయాణికుడి నుండి రూ.24కోట్ల విలువ చేసే 1660గ్రాముల కొకైన్‌ను ఢిల్లీ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రయాణికుడు లైబీరియా జాతీయుడు. దుబాయ్ నుండి ఢిల్లీకి వచ్చాడు. ఎన్‌డిపిఎస్ చట్టం, 1985 కింద ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

ఆ హామీ ఏమైంది?

కాంగ్రెస్ అధికారంలోకొచ్చినా ఫలితం శూన్యం

గాంధీ భవన్‌ను ముట్టడించిన 317 జీవో బాధితులు

ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే జీవో 317 బాధితుల సమస్యను పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని బాధితులు ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ నాంపల్లిలోని గాంధీభవన్‌ను 317 జీవో బాధితులు ముట్టడించారు. జీవోకు వ్యతిరేకంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. రోడ్డుపై వారు బైటాయించడంతో ట్రాఫిక్ జామైంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 317 బాధితుల సమస్యను పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలైనా తమ సమస్య పరిష్కరించలేదని, దీనిపై కమిటీ వేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే 317 జీవోపై ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దసరాలోగా కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులను స్థానిక జిల్లాలకు పంపేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానికులకు అన్యాయం జరిగిందని, దీని సరిచేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

బాలికతో ట్యూషన్ మాస్టర్ అసభ్యకర ప్రవర్తన


నవతెలంగాణ - బంజారాహిల్స్

పాఠశాల అనంతరం ట్యూషన్ కోసం వెళ్తున్న ఓ బాలిక పట్ల టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ ఘటన హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే.. ఫిల్మ్ నగర్‌లో పదో తరగతి చదువుతున్న ఓ బాలిక స్థానికంగా ఉండే ట్యూషన్ మాస్టర్ రాములు వద్దకు క్లాసులకు వెళ్తుండేది. ఈ క్రమంలో రాములు బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక ఈ విషయాన్ని తల్లికి చెప్పింది. దాంతో తల్లి ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

ఆ ప్రాజెక్టు కడితే జీవనోపాధికి విఘాతం

పశువులకు గ్రాసం కూడా కష్టమే..

ఉనికి కోల్పోయిన హిల్ కౌన్సిల్స్



లడఖ్‌లో అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌వే

ఊపందుకుంటున్న రాష్ట్ర హోదా డిమాండ్

లడఖ్ : లడఖ్‌లోని చాంగ్‌తాంగ్ ప్రాంతంలోని పశుపోషకులు ప్రతి సంవత్సరం మే నెలలో తమ గొర్రెలు, మేకలను వెంట తీసుకొని పచ్చిక ప్రదేశాలను వెదుకుతూ వలస వెళ తుంటారు. అక్టోబరులో చలి ప్రవేశించే వరకూ వారు అక్కడే తిరుగుతుంటారు. ఆ తర్వాత స్వస్థలాలకు చేరుకుంటారు. ఇది రొటీన్‌గా జరిగేదే. అయితే గత సంవత్సరం నుంచి చాంగ్‌పాస్‌లు (స్థానికంగా పశు పోషకులు) తీవ్ర ఆందోళనతో ఉన్నారు. తాము వలస పోసే మార్గాలలో 13 గిగావాట్ల సమీకృత పునరుద్ధాదక ఇంధన ప్రాజెక్టును నిర్మించబోవడమే దీనికి కారణం. ఈ ప్రాజెక్ట్ కారణంగా తమ జీవనోపాధికి విఘాతం కలుగుతుందని వారు భయపడుతున్నారు. ప్రాజెక్ట్ నిర్మిస్తే తమ గొర్రెలు, మేకలకు తినడానికి గ్రాసం కూడా దొరకదని వాపోతున్నారు.

ఏమిటీ ప్రాజెక్ట్ ?

ఈ ప్రాజెక్టు ద్వారా తొమ్మిది గిగావాట్ల సౌర విద్యుత్, నాలుగు గిగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ లడఖ్ నుండి 713 కిలోమీటర్ల దూరంలోని హర్యానాకు సరఫరా కావాల్సి ఉంది. అక్కడ దానిని జాతీయ గ్రిడ్‌తో అనుసంధానం చేస్తారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వమే చేపడుతుందా లేక ప్రైవేటు సంస్థకు అప్పగిస్తారా అనేది ఇంకా తెలియడం లేదు. ఈ ప్రాజెక్టుపై చాంగ్‌తాంగ్ వాసులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో వేలాది మంది ప్రజలు రాజధాని లెహ్‌లో సమావేశమై లడఖ్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇవే డిమాండ్లతో స్వచ్ఛంద సంస్థ అయిన 'హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్' వ్యవస్థాపక డైరెక్టర్ సోనమ్ వాంగ్‌చుక్ మార్చి నెలలో 'క్లయిమేట్ ఫాస్ట్' చేపట్టారు. ఈ ఉద్యమం జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందింది. డిమాండ్ల సాధన కోసం వాంగ్‌చుక్, మరో 150 మంది సోమవారం రాజధాని ఢిల్లీ వైపు ప్రదర్శనగా కదిలారు. అయితే రాజధాని సరిహద్దు వద్ద పోలీసులు వారిని నిర్బంధించారు.

ఆరో షెడ్యూలులో చేర్చితే...

ఆరో షెడ్యూలులో చేర్చాలని, పర్యావరణాన్ని కాపాడాలని లడఖ్‌లో వినిపిస్తున్న డిమాండ్ల మధ్య సామీప్యత ఉంది. ఆరో షెడ్యూలులో చేర్చితే గిరిజన ప్రాంతం స్వయం ప్రతిపత్తి జిల్లాగా మారుతుంది. ఫలితంగా ప్రాంతీయ మండలులు (కౌన్సిల్స్) ఏర్పడతాయి. కొన్ని అంశాలలో శాసనపరమైన, న్యాయపరమైన, కార్యనిర్వాహక, ఆర్థిక నిర్ణయాలు తీసుకొని అమలు చేసే అధికారం వాటికి లభిస్తుంది.

1997 లోనే ఏర్పాటు

లడఖ్‌లో ఇప్పటికే అలాంటి ప్రాంతీయ మండలులు ఉన్నాయి. ఒకటి లెహ్‌లో, మరొకటి కార్గిల్‌లో ఉంది. వీటిని స్వయం పాలిత హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ అని పిలుస్తారు. లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ చట్టం కింద 1997లో వీటిని ఏర్పాటు చేశారు. అప్పుడు ఈ ప్రాంతం జమ్మూకాశ్మీర్‌లో భాగంగా ఉండేది. అప్పటి నుండి కొన్ని సంవత్సరాల పాటు ఈ కౌన్సిల్‌కు అధికారాలు, బాధ్యతలు ఉండేవి. భూమికి సంబంధించిన పత్రాలు, ఆ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలలో కౌన్సిల్‌కు ఈ అధికారాలు దఖలు పడ్డాయి.

రాష్ట్ర విభజనతో...

అయితే ఇదంతా ఒకప్పటి మాట. 2019లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా (జమ్ము, కాశ్మీర్) విడగొట్టింది. లడఖ్‌ను నేరుగా తన అధీనంలోకి తీసుకుంది. కౌన్సిల్‌కు అధికారాలే లేకుండా పోయాయని స్థానికులు ఆరోపించారు. నిర్ణయాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయంలోనే కేంద్రీకృతం అయ్యాయి. పునరుద్ధాదక ఇంధన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలేవీ తమకు తెలియవని హిల్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందన్న వార్తలను వారు తోసిపుచ్చుతున్నప్పటికీ వారి ప్రమేయం మాత్రం చాలా స్వల్పంగా ఉంటోంది. స్థానిక ప్రజల సమస్యలను లెఫ్టినెంట్ గవర్నర్ దృష్టికి తీసుకుపోవడం వరకే వారి పాత్ర పరిమితమవుతోంది.



గాలి..నేల..నీరు

భారత్‌లో అన్నీ కలుషితమే

పరిష్కరించటంలో కేంద్రం విఫలం


'సుభాశ్ చంద్ర గార్గ్' పుస్తకంలో వెల్లడి

న్యూఢిల్లీ : మోడీ పాలనలో భారత్‌లో కాలుష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దీనిపై పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు, సంస్థలు హెచ్చరిస్తు న్నప్పటికీ.. భారత్‌లో మాత్రం పరిస్థితి మారటం లేదు. దేశంలో వాహనాల వినియోగం విరివిగా పెరిగిపోవటం, పరిశ్రమలు నిబంధనలను గాలికొదిలేస్తూ కాలుష్య కారకాలను విడుదల చేయటం కారణంగా భారత్‌లో పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్నాయి. గాలి, నేల, నీరు.. ఇలా అన్నీ కలుషితమవుతున్నాయి. భారత ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో చేష్టలుడిగి చూస్తున్నది. ప్రభుత్వ ఉదాసీన వైఖరి కారణంగా భారత్‌లో కాలుష్యం తీవ్రమవుతున్నది. కాలుష్యాన్ని అధిగమించటంలో భారత ప్రభుత్వం విఫలమైంది. కేంద్రంలో వివిధ హోదాల్లో పని చేసిన ఐఏఎస్ అధికారి సుభాశ్ చంద్ర గార్గ్ రాసిన పుస్తక సారాంశం 2019-24 మధ్య మోడీ 2.0 పాలనలో జరిగిన పలు విషయాలను వెల్లడిస్తున్నది.

భారత్‌లోని అనేక పరిశ్రమలు, నగరాలు నదులు, చెరువుల్లోకి కర్బన పదార్థాలతో పాటు ఇతర కాలుష్య కారకాలను వదులుతున్నాయి. దీంతో నీరు కాలుష్యమవుతున్నది. ఫలితంగా నీరు తాగటానికి, ఇతర వినియోగాలకు కూడా అనుకూలంగా ఉండటం లేదు. నీటి నాణ్యత కోసం 2016లో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) పర్యవేక్షించిన 521 నదుల్లో 320కి పైగా కాలుష్యానికి గురి కావటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. 2015లో సీపీసీబీ నివేదిక ప్రకారం భారత్‌లో కాలుష్యానికి గురైన నదుల సంఖ్య 121 నుంచి 275కి, 2018లో 351కి పెరగటం గమనార్హం. 2019లో ప్రపంచ వాయు నాణ్యత నివేదిక ప్రకారం భారత్ 83.2 మైక్రోగ్రామ్స్ పర్ మీటర్‌తో అధిక గాలి కాలుష్యాన్ని కలిగి ఉన్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్ధారించిన సురక్షిత పరిమితి 10 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్ కంటే ఇది ఎక్కువ కావటం ఆందోళనకరం. 2010-19 మధ్య నైజీరియా, బంగ్లాదేశ్ తర్వాత గాలి నాణ్యతతో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. భారత్‌లో కాలుష్య నియంత్రణ (సీఓపీ) పథకం 2018 నుంచి అమలులో ఉన్నది. దేశవ్యాప్తంగా గాలి నాణ్యతను పర్యవేక్షించటం, తగిన ఉపశమన చర్యలు తీసుకోవటం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దీనితో పాటు నీటి నాణ్యతను, శబ్ద కాలుష్యాన్ని కూడా ఇది పర్యవేక్షిస్తుంది. 2022-23లో సీఓపీ కింద వాస్తవ వ్యయం రూ.599.91 కోట్లుగా ఉన్నది. 2023-24లో సవరించిన అంచనాలు రూ.848 కోట్లకు చేరాయి. ఈ పథకం కింద నిధులు సీపీసీబీకి విడుదలవుతాయి. ఆ తర్వాత దాని నుంచి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులకు నిధులు అందుతాయి.

కోట్ల రూపాయల మొత్తంలో ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నప్పటికీ.. కాలుష్య నియంత్రణలో మాత్రం ఆశించిన ఫలితాలు రావటం లేవు. మేనేజింగ్ ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) కింద 2019లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపర్చటానికి నిర్ణయించారు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్‌సీసీ) వెల్లడించిన సమాచారం ప్రకారం.. 2022-23లో కేవలం 9 నగరాల్లో మాత్రం గాలి నాణ్యతలో మెరుగుదల కనిపించింది. దాదాపు నాలుగేండ్ల పాటు పథకం నడిచినా.. ఆ 9 నగరాల్లో కూడా నాణ్యత అనేది ఎంత మొత్తంలో జరిగిందన్నది కేంద్రం వెల్లడించలేకపోవటం గమనార్హం. అలాగే ఏ, 41 నగరాల్లో గాలి నాణ్యత క్షీణించటం లేదా స్తబ్దుగా ఉన్నది.

కేంద్రం వైఫల్యంపై పర్యావరణ, శాస్త్రవేత్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మోడీ సర్కారుకు దేశంలో పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ కరువైందనీ, అందుకే కోట్ల రూపాయలను వెచ్చించినా.. కాలుష్య రక్కసిని దేశంలో నియంత్రించలేకపోతున్నదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, కాలుష్యంపై కఠినంగా వ్యవహరించాలని వారు సూచిస్తున్నారు.



మా హక్కుల్ని అణచివేశారు

సోనమ్ వాంగ్‌చుక్

న్యూఢిల్లీ : నేడు జాతిపిత గాంధీ జయంతి. శాంతి ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన ఈరోజు తమ హక్కుల్ని తుంగలోతొక్కేందుకు చూస్తున్నారని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అణచివేతనైనా ఎదుర్కొంటాం, తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం నిర్బంధంలో ఉన్న వాంగ్‌చుక్‌తోపాటు లడఖ్‌కి చెందిన 150 మంది ఆందోళనకారులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను బుధవారం కూడా కొనసాగిస్తున్నారు.

కేంద్రపాలిత ప్రాంతమైన లడ్‌ఖ్‌కి ఆరోషెడ్యూల్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేహ్ నుండి వాంగ్‌చుక్ నేతృత్వంలో 'ఢిల్లీ ఛలో పాదయాత్ర'ను గత నెల సెప్టెంబర్ 1 నుండి చేపట్టారు. అయితే వీరి పాదయాత్రను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. వారు సోమవారానికి ఢిల్లీ సరిహద్దులకు రాగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నిర్బంధించిన ముఖ్యుల్లో వాంగ్‌చుక్‌ని విడిపెట్టినట్టే విడిచిపెట్టి.. మళ్లీ గాంధీజీ జయంతి రోజున అదుపులోకి తీసుకున్నారు.



24 గంటలకు పైగా వాంగ్‌చుక్‌ని నిర్బంధించారు. ఇది చట్టవిరుద్ధం అని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అపెక్స్ బాడీ కోఆర్డినేటర్ జిగ్మత్ పాల్జోర్ తెలిపారు.

'మేమంతా పాదయాత్రికులం. ప్రస్తుతం మేము ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నాం. మమ్మల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని 24 గంటలకు పైగా నిర్బంధించారు. ఇది చట్టవిరుద్ధం. 24 గంటలు గడిచిపోయింది. చట్టప్రకారం 24 గంటల తర్వాత మమ్మల్ని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. అదుపులోకి తీసుకున్న కొన్ని గ్రూపులను 24 గంటలలోపే పోలీసులు విడుదల చేశారు. కానీ మంగళవారం రాత్రి మళ్లీ తిరిగి పోలీసు స్టేషన్‌కే పంపారు. మమ్మల్ని బలవంతంగా తెలియని ప్రదేశానికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసుల చర్యను మేము ప్రతిఘటించాం. బవానా పోలీస్ స్టేషన్‌లో మా ఫోన్‌లను పోలీసులు జప్తు చేశారు. బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా చేశారు' అని పాల్జోర్ ప్రకటనలో తెలిపారు.

పాదయాత్రికులను మంగళవారం రాత్రి విడుదల చేసి మళ్లీ అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. నిర్బంధించిన వారిని మంగళవారం రాత్రి విడుదల చేసినా.. వాంగ్‌చుక్‌తోపాటు పలువురు ఆందోళనకారులు ఢిల్లీకి పాదయాత్ర చేయడానికి సిద్ధపడటంతో మళ్లీ వారిని అదుపులోకి తీసుకున్నట్లు సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వెల్లడించారు. 'గాంధీ జయంతి రోజు ఢిల్లీలోని బాపూజీ సమాధిని సందర్శించాలని అనుకున్నాము. శాంతియుతంగా చేస్తున్న మా పాద యాత్రను పోలీసులు భగ్నం చేశారు. మా హక్కుల్ని తుంగలో తొక్కారు. మా హక్కుల్ని అణచివేయడంతో దేశంలో ప్రజాస్వామ్యం ఎలా ఉందో తెలియజేస్తోంది.

ఈ క్లిష్ట సమయం లో మాకు సంఘీభావంగా నిల బడా లని మేము పిలుపునిస్తున్నాము' ఈ సందర్భంగా పాల్జర్ అన్నారు. కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కేడీఏ)తో కలిసి లడఖ్‌కు రాష్ట్ర హోదా కల్పిం చాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ) ఈ మార్చ్‌ను నిర్వ హించింది. లడఖ్‌కి ఆరో షెడ్యూల్ హోదా కల్పించాలని, లేహ్, కార్గిల్ జిల్లాలను లోక్‌సభ స్థానాలను ఏర్పా టు చేయాలని వారి డిమాండ్‌గా ఉంది. ప్రస్తుతం వాంగ్ చుక్‌పాటు మరికొంతమందిని బవానా పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. మరికొందరని నరేలా ఇండస్ట్రీయల్ ఏరియా, అలీ పూర్, కంఝువాలా పోలీస్‌స్టేషన్ లలో ఉంచారని పాల్జర్ తెలిపారు.

నేను ప్రధాని ఫోన్ కాల్‌ని తిరస్కరించా : వినేశ్ ఫోగట్



న్యూఢిల్లీ : స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్టోబర్ 5న జరగబోయే హర్యానా ఎన్నికల్లో జులానా నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో ఆమె తాజాగా జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు. 'ప్యారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో నాపై అనర్హత వేటుపడిన సమయంలో నాకు ప్రధానిమోడీ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఆ ఫోన్ కాల్ మోడీ నుంచి నేరుగా నాకు రాలేదు. అక్కడ ఉన్న భారత అధికారులు పీఎం మోడీ నాతో మాట్లాడాలనుకుంటున్నారని నాకు తెలియజేశారు. అయితే నేను ఆయనతో మాట్లాడడానికి సిద్ధంగానే ఉన్నా. కానీ అధికారులు నాకు కొన్ని షరతులు పెట్టారు. నా బృందం నుంచి ఎవరూ మోడీతో మాట్లాడవద్దని చెప్పారు. అటు ప్రధాని వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు సోషల్ మీడియా కోసం సంభాషణను రికార్డ్ చేస్తారని చెప్పారు. నా భావోద్వేగాలు, కృషిని సోషల్ మీడియాలో ఎగతాళి చేసుకోవటాన్ని నేను ఇష్టపడలేదు. సంభాషణను ప్రచారం చేసే షరతు లేకుండా ప్రధాని నుంచి నిజమైన కాల్ వస్తే.. నేను తప్పకుండా అభినందించేదానిని. ఆయన నిజంగా అథ్లెట్ల గురించి శ్రద్ధ వహిస్తే.. రికార్డ్ చేయకుండా కాల్ చేసి ఉండేవారు. అప్పుడు నేను ఆయనకు కృతజ్ఞతగా ఉండేదాన్ని. కానీ పీఎం మోడీ కార్యాలయం షరతులు విధించింది. నాతో మాట్లాడితే గత రెండేండ్ల గురించి అడుగుతానని మోడీకి తెలిసి ఉండవచ్చు. బహుశా అందుకే నా వైపు నుంచి ఫోన్ మాట్లాడే బృందం ఉండకూడదని అధికారులు సూచించారు. ఇలా అయితే.. వారు మాట్లాడిన వీడియో వారికి అనుకూలంగా ఎడిట్ చేయడానికి అవకాశం ఉండదు. మామూలుగా మాట్లాడితే.. నేను ఒరిజినల్ కాల్‌ను బయటపెడతానని వారికి తెలుసు" అని అన్నారు.

ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో వంద గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. దీంతో ఆమె తీవ్ర నిరాశకు గురయ్యారు. పారిస్ రాగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జాట్‌లు ఎటు ?

హర్యానాలో ఆ సామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువే

అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్న వారి ఓట్లు

ఆకట్టుకోవటానికి రాజకీయపార్టీల ప్రయత్నాలు

దక్షిణ హర్యానా, ఓబీసీలపై అధికార బీజేపీ చూపు

జాట్-ఎస్సీ-ముస్లిం ఓట్ల ఐక్యతపై కాంగ్రెస్ దృష్టి

ప్రభుత్వ వ్యతిరేకతనూ అనుకూలంగా మల్చుకోవటానికి యత్నం

20కి పైగా స్థానాల్లో రెండు పార్టీలకూ రెబెల్స్ బెడద

హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని గంటల సమయమే మిగిలి ఉన్నది. మిగిలి ఉన్న ఈ అతికొద్ది సమయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు నిమిషాల చొప్పన లెక్కిస్తూ, వ్యూహాత్మకంగా వాడుకుంటున్నాయి. రాష్ట్రంలో ఓటర్లను ఆకర్షించటానికి ఉపయోగించుకుంటు న్నాయి. ఇందుకోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా, సామాజిక వర్గం ఆధారంగా ఓట్లను రాబట్టాలని చూస్తున్నాయి. వాస్తవానికి, హర్యానా అంటే గుర్తుకు వచ్చేది జాట్ సామాజిక వర్గం అని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. పంజాబ్ నుంచి వేరు పడకముందు, ఆ తర్వాత కూడా వీరి జనాభా శాతం గణనీయంగానే ఉన్నదని వారు గుర్తు చేస్తున్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో వీరి ఉనికి ఉన్నది. అయితే, ప్రస్తుతం హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జాట్ ఓట్లపై అన్ని ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి.

కీలకంగా మారనున్న జేజేపీ-ఏఎస్పీ, ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ కూటములు

రాజకీయ పరిశీలకులు, విశ్లేషకుల అంచనాలు

చండీగఢ్ : హర్యానా లో ఓబీసీల తర్వాత జాట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కాబట్టి.. అసెంబ్లీ ఎన్నికల్లో వీరి ఓట్లు కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు అంటు న్నారు. జనాభాలో ప్రాబల్యం కలిగి ఉండటంలో హర్యానాలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు వీరి మెప్పును పొందే యత్నం చేస్తున్నాయి. ముఖ్యంగా, అధికార బీజేపీ ఓబీసీలపై, ప్రధాన ప్రతిపక్షం జాట్ ఓట్ల వేటలో పడ్డాయి. రాష్ట్రంలో పదేండ్ల అధికారంలో ఉన్న బీజేపీపై సాధారణంగానే ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నది. అలాగే, నిరుద్యోగం, అగ్నిపథ్ పథకం, సాగు చట్టాలు, వాటికి వ్యతిరేకంగా పోరాటంలో రైతులపై కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు కూడా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. దీంతో, అధికార బీజేపీపై పదేండ్ల వ్యతిరేకతను తనకు అనుకూలంగా మల్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తున్నదని వారు అంటున్నారు. దీనితో పాటు పలు అంశాల్లోనూ బీజేపీని ఇరుకున పెట్టాలని హస్తం పార్టీ పావులు కదుపుతున్నది. జాట్ ఓట్లతో పాటు ఎస్సీ, ముస్లిం ఓట్లను ఏకీకృతం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని వారు చెప్తున్నారు.

ప్రభావం చూపనున్న ఇతర అంశాలు

జాట్, ఇతర సామాజికవర్గం ఓట్లు, ప్రాంతీయ అంశాలతో పాటు అగ్నిపథ్ పథకం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్యపు పెన్షన్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం, శాంతి భద్రతలు వంటి అంశాలు రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు చెప్తున్నారు.

ఎన్నికల్లో ప్రతిబింబించనున్న రైతన్న పోరాటం

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వంపై రైతులలో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. మోడీ సర్కారు తీసు కొచ్చిన సాగు చట్టాలకు వ్యతిరేకంగా అప్పట్లో రైతులు తీవ్రంగానే పోరాడారు. ఆ తర్వాత సాగు చట్టాలను కేంద్రం రద్దు చేసినప్పటికీ.. ఆ తర్వాత వారి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు అన్నదాతల్లో ఇప్పటికీ ఆగ్రహాన్ని తెప్పిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా, హర్యానా, ఢిల్లీ సరిహద్దు అయిన సింఘూ వద్ద రైతులను అడ్డుకోవటం వారికి కోపాన్ని కలిగించిందని చెప్తున్నారు. దీంతో, రైతుల పోరాటం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులపై ప్రభా వం చూపనున్నదని వారు అంచనా వేస్తు న్నారు. ముఖ్యంగా, హర్యానా మాజీ హోం మంత్రి, అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్ విజ్‌తో పాటు, ఇతర బీజేపీ అభ్యర్థులు పవన్ సైనీ, సంతోశ్ సర్వాన్, కిషన్ బేడీ, దేవేందర్ బాబ్లి, అనూప్ ధనక్‌లు రైతులు ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

అలాగే, రెజ్లింగ్, ఆర్మీకి మారుపే రుగా ఉన్న హర్యానా.. అప్పటి రెజ్లింగ్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషన్‌కు వ్యతిరేకంగా రెజ్లర్ల పోరాటం, కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలో యువత నుంచి వచ్చిన వ్యతిరేకత బీజేపీకి ప్రతికూలంగా మారుతుందని చెప్తున్నారు.



రెబెల్స్‌తో ఇరుపార్టీలకూ భయం

అయితే, ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు రెబెల్ అభ్యర్థుల నుంచి బెడద తప్పేటట్టు కనబడటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20కి పైగా అసెంబ్లీ స్థానాల్లో ఈ రెండు పార్టీల నుంచి అభ్యర్థులు రెబెల్‌గా బరిలో ఉన్నారు. ఇటు జేజేపీ-ఏఎస్పీ, ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ కూటములు రెండు పార్టీల మధ్య పోటీని బహుముఖంగా మార్చాలనుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇక 90 అసెంబ్లీ స్థానాలు కలిగి ఉన్న హర్యానాలో ఈనెల 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 8న ఓట్ల లెక్కింపు జరిగి తుది ఫలితాలు వెలువడనున్నాయి.

దక్షిణ హర్యానాపై బీజేపీ.. ప్రభుత్వ వ్యతిరేకతపై కాంగ్రెస్ ఆశలు

రాజకీయంగా దక్షిణ హర్యానాకు ప్రాధాన్యత ఉన్నది. ఇక్కడ మూడు లోక్‌సభ సీట్లు (గురుగ్రామ్, ఫరీదాబాద్, భివానీ-మహేంద్రగర్) 27 అసెంబ్లీ స్థానాలను కలిగి ఉన్నాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నది. అలాగే, బీజేపీ ఓబీసీ ఓట్లపైన దృష్టిని సారించింది. హర్యానా సీఎం మార్పు సైతం మరింత ఆసక్తిని పెంచింది. మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో ఓబీసీకి చెందిన నాయబ్ సింగ్ సైనీని తీసుకొచ్చిన విషయం విదితమే. నాయబ్ సింగ్ సైనీ అంతగా తెలిసిన నాయకుడు కానప్పటికీ.. ఓబీసీ ఓట్ల మీద ఆశతోనే ఆ పార్టీ ఈ అడుగు వేసిందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. ఇక పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ గట్టి ప్రయత్నాలనే చేస్తున్నది. ఈ పదేండ్లలో బీజేపీపై ప్రజలు, రైతులు, యువతలో ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు జాట్, ఎస్సీ, ముస్లిం ఓట్లపై హస్తం పార్టీ ఫోకస్ చేసిందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

జాట్ ఓట్లు చీలుతాయన్న ఆశలో అధికార పార్టీ

రాష్ట్రంలో బ్రాహ్మిణ్, ఎస్సీ, ఓబీసీతో పాటు నాన్-జాట్ ఓటు బ్యాంకు నిర్ణయాత్మక శక్తిగా మారనున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. బీజేపీ జీటీ రోడ్ బెల్ట్, దక్షిణ హర్యానాపై దృష్టి సారిస్తున్నదని చెప్తున్నారు. అయితే జననాయక జనతా పార్టీ(జేజేపీ) -ఏఎస్పీ, ఐఎన్ఎల్‌డీ- బీఎస్పీ కూటముల ఓట్లు కాంగ్రెస్ ఓటు బ్యాంకును దెబ్బతీస్తాయనీ, ఫలితంగా అది తమకు లాభం చేకూర్చే అవకాశమున్నదన్న భావనలో బీజేపీ పార్టీ ఉన్న దని వివరిస్తున్నారు. ముఖ్యంగా, కీలకమైన జాట్ ఓట్లు కాంగ్రెస్, ఐఎన్ఎల్‌డీ, జేజేపీ మధ్య చీలిపోతాయని కాషాయపార్టీ నేతలు ఆశతో ఉన్నారు.

సంపాదకీయం

ప్రమాదపుటంచుల్లో పశ్చిమాసియా!

జరుగుతున్న పరిణామాలను చూస్తే మధ్య ప్రాచ్యం ఏ క్షణంలోనైనా మంటల్లో మాడిపోయే ప్రమాదం కనిపిస్తోంది. ఏడాది కాలంగా గాజాలో వేలాది మందిని ఊచకోతకోస్తూ మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను పల్లెత్తు మాట అనని పశ్చిమదేశాలు మంగళవారంనాడు ఇరాన్ జరిపిన క్షిపణిదాడితో "ఇంత ఘోరమా" అన్నట్లు నాటకాలు ఆడుతున్నాయి. ఏడాదిగా గాజాలో జరుపుతున్న మారణకాండగానీ, ఆ దాడికి ముందు ఇజ్రాయిల్ సేనలు లెబనాన్‌లోకి ప్రవేశించి గ్రామాలకు గ్రామాల పౌరులను ఖాళీ చేయించేందుకు బాంబులు వేయటం సదరు అపర "మానవతామూర్తుల"కు కనిపించలేదు. లెబనాన్‌లో తన రివల్యూషనరీ గార్డుల కమాండర్ అబ్బాస్‌ను హిజబుల్లా నేత నస్రల్లాతో పాటు హత్య చేసిన ఇజ్రాయిల్ చర్యకు ప్రతీకారంగా తాను జరిపిన దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. గతంలో సిరియాలో తమ నేతలను హత్య చేసినందుకుగాను ఇరాన్ ఇదే మాదిరి ఒక రోజు క్షిపణి దాడి జరిపిన సంగతి తెలిసిందే. నాటి దాడిలో 140 క్షిపణులను ప్రయోగించగా ఈసారి 180 వచ్చినట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది. తాజా దాడి అంతకు ముందు జరిపిన దాని కంటే తీవ్రమైనదని చెబుతున్నారు. దీనికి స్పందనగా పశ్చిమదేశాల మాటలు, చేతలు, ఇజ్రాయిల్ ప్రకటనలను చూస్తే పరిస్థితి చేయిదాటేట్లు కనిపిస్తున్నది. తమ క్షిపణులు లక్ష్యాలను తాకినట్లు ఇరాన్ చెప్పగా అబ్బే అలాంటిదేమీ లేదు తమ రక్షణ వ్యవస్థలు వాటిని మధ్యలోనే అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ చెప్పుకుంది.

చైనా ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ ఇరాన్‌కు అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇరు పక్షాలూ తమ ఆయుధాల పనితీరును పరీక్షిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇజ్రాయిల్ , ఉక్రెయిన్‌లకు పశ్చిమదేశాలు తమ ఆయుధాలను అందించినట్లే రష్యా తన దగ్గర ఉన్నవాటిని అవసరమైతే రానున్న రోజుల్లో ఇరాన్‌కు అందజేసినా ఆశ్చర్యం లేదు. బాధ్యత రెండువైపులా ఉండాలి తప్ప ఒకవైపే అంటే కుదిరే రోజులు కావివి.



పశ్చిమదేశాల అంచనా ప్రకారమే ఇరాన్ వద్ద మూడువేల ఖండాంతర క్షిపణులున్నట్లు వార్తలు వచ్చాయి.తాజాగా తాము ప్రయోగించిన క్షిపణి ఫతా-1 ఆధునికమైనదని, ధ్వని కంటే ఐదురెట్ల వేగంతో గంటకు 6,100 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదని లక్ష్యాలను మూడువందల మీటర్ల ఖచితత్వంతో విధ్వంసం సృష్టించగలదని ఇరాన్ ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ వద్ద లేదా దానికి సరఫరా చేసే పశ్చిమ దేశాల వద్ద అంతకంటే ఆధునికమైన ఆయుధాలు ఉన్నమాట కూడా వాస్తవం. అందువలన వాటిని మదింపు వేసుకున్న తరువాత పరస్పరం తారసిల్లితే ప్రపంచం మొత్తం ప్రభావితం కావటం అనివార్యం.అదే జరిగితే దానికి ఇజ్రాయిల్, దానికి వెన్నుదన్నుగా ఉంటున్న పశ్చిమదేశాలదే బాధ్యత అవుతుంది. యుద్ధ మంటూ ప్రజ్వరిల్లితే అది ఒకదేశానికే పరిమితం కాదు, ముందుగా బలయ్యేది సామాన్య జనం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఇజ్రాయిల్ , పశ్చిమదేశాలు ఎంతగా రెచ్చగొడుతున్నా ఇరాన్‌తో సహా అనేకదేశాలు సంయమనం పాటిస్తున్నాయి. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఇరాన్ వదలిన కొన్ని క్షిపణులను మధ్యధరా సముద్రంలో తిష్టవేసిన తమ రెండు నౌకదళ డిస్ట్రాయర్లు కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. అదే విధంగా జోర్డాన్‌లో పశ్చిమదేశాలు ఏర్పాటు చేసిన వ్యవస్థలు కూడా కొన్నింటిని కూల్చివేసినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. తదుపరి చర్యల గురించి చురుగ్గా చర్చిస్తున్నట్లు జోబైడెన్ చెప్పాడు. ఎలాంటి తప్పులు చేయకుండా మద్దతు ఇవ్వాలని తన యంత్రాంగాన్ని హెచ్చరించాడు. తమ మిలిటరీ వనరులను ఆ ప్రాంతానికి తరలిస్తున్నట్లు ఫ్రాన్సు ప్రకటించింది. అంటే పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్ తరపున రంగంలోకి దిగినట్లే.వాటిని వ్యతిరేకించే దేశాలు ఈ పరిస్థితిని చూస్తూ ఉండజాలవు.

తాజా పరిస్థితిని చూస్తే రెండు పక్షాలుగా ప్రపంచం సమీకృతం కావటాన్ని పశ్చిమదేశాలు వేగిరం చేస్తున్నాయి. కయ్యానికి కాలుదువ్వుతున్నాయి. మధ్యవర్తులుగా నటిస్తూ శాంతి కబుర్లు చెప్పే తోడేళ్లు తమ మేకతోళ్లను తీసిపక్కన పడేస్తున్నాయి. ఆత్మరక్షణ పేరుతో యూదు దురహంకారులను నిస్సిగ్గుగా సమర్ధిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, జపాన్, జర్మనీ నేతలు ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచాయి. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడిని టర్కీ ఖండిస్తూ తక్షణమే ఐరాస జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. నెతన్యాహు మరో హిట్లర్‌గా మారాడని వర్ణించింది.రష్యా కూడా ఇరాన్ చర్యను సమర్ధించింది. దీనికి అమెరికా వైఖరే కారణమని చెప్పింది. ఎమెన్,లెబనాన్ కూడా ఖండించాయి. చైనా ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ ఇరాన్‌కు అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఇరు పక్షాలూ తమ ఆయుధాల పనితీరును పరీక్షిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లకు పశ్చిమదేశాలు తమ ఆయుధాలను అందించినట్లే రష్యా తన దగ్గర ఉన్నవాటిని అవసరమైతే రానున్న రోజుల్లో ఇరాన్‌కు అందజేసినా ఆశ్చర్యం లేదు. బాధ్యత రెండువైపులా ఉండాలి తప్ప ఒకవైపే అంటే కుదిరే రోజులు కావివి.

మెయిల్ @ నవతెలంగాణ

ఇదేనా 'ప్రజాపాలన'?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి తొమ్మిది నెలలు పూర్తవుతున్నది. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీల అమలుతో ప్రజల్ని ఆకర్షించింది. అధికారంలోకి రాగానే వంద రోజుల్లోనే పథకాలన్నింటినీ అమలు చేస్తామని నమ్మబలికింది. ఇచ్చిన హామీల్లో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మినహా ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేయలేదు. 'లంకెబిందెలు ఉన్నాయనుకుని వచ్చామని, తీరా చూస్తే ఖాళీ గిన్నెలే ఉన్నాయని' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే చెప్పడం, 'వచ్చే రాబడి నెలానెలా వడ్డీలకే సరిపోతోంది' అని వ్యాఖ్యానించడం చూస్తుంటే ప్రజల్ని కాంగ్రెస్ సర్కార్ ఏమారుస్తుందా? అనే సందేహం కలుగుతోంది. ప్రజల నుంచి అసంతృప్తి రాకముందే వారి దృష్టి మరల్చే ఉద్దేశంలో భాగంగానే 'హైడ్రా'ను తీసుకొచ్చారనే చర్చ జరుగుతోంది. అప్పుల్లో ఉన్నామంటూనే, వడ్డీల భారం పెరుగుతోందని చెబుతూనే మూసీ సుందరీకరణ పేరుతో రూ.1.50లక్షల కోట్లు అప్పు చేయడం ఎందుకు? మూసీ పక్కన అన్ని అనుమతులు తీసుకుని, రిజిస్ట్రేషన్లు చేసుకుని పేదలు ఇండ్లు నిర్మించు కున్నారు. కూలీనాలీ చేసుకుంటూ దశాబ్దాలుగా జీవిస్తున్నారు. వారి గూడు కూల్చి చేపట్టే సుందరీకరణ ఎవరికోసం? హైదరాబాద్‌లో చెరువులు ఆక్రమణకు గురైన మాట వాస్తవం. వరదల వల్ల నష్టం జరగకుండా సర్కార్ తీసుకునే ముందస్తు చర్యలు కూడా హర్షించదగినవే. కానీ, చెరువులు, కుంటలు, నాలాలపై కట్టడాలను కూల్చేస్తే బాధితులు ఎక్కడికి పోవాలి? వారికి నష్టపరిహారం చెల్లించిన తర్వాత, ప్రజలకు అవగాహన కల్పించి శాస్త్రీయ పద్ధతిలో కూల్చివేతలు చేపట్టాలి. కానీ సర్కార్ చేపట్టిన హైడ్రా దుందుడుకు చర్యలా కనిపిస్తున్నది. రాజకీయ పెద్దలు, బడాబాబులు, సంపన్నులు విలాసాల కోసం నిర్మించుకున్న విల్లాలు, ఫాంహౌస్‌ల్ని కూల్చకుండా పేదల ఇండ్లను కూల్చే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారు? సర్కార్ ఒంటెద్దు పోకడలతో సామాన్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా? అని వాపోతున్నారు. కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పాలన సాగించాలి.ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా పయనించాలి. లేదంటే గత ప్రభుత్వంలాగే కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు.

- అనంతుల మధు,
9505866698

లెబనాన్ ఆక్రమణలో ఇజ్రాయిల్ - ప్రతిగా ఇరాన్ క్షిపణి దాడి!



ఎం కోటేశ్వరరావు
8331013288

లెబనాన్, గాజాలపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు ప్రతిస్పందనగా మంగళవారం నాడు క్షిపణులతో జరిపిన తమ దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. అయితే ఇజ్రాయిల్ వైపు నుంచి దాడులు కొనసాగితే తాము మరింత గట్టిగా స్పందిస్తామని పేర్కొన్నది. తమ శత్రువు మిలిటరీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు తెలిపింది. ఇదిలా ఉండగా ఇజ్రాయిల్ సేనలు లెబనాన్‌లో ప్రవేశించి దాడులను కొనసాగిస్తున్నాయి. వేలాది మంది నివాసాలు వదలి వెళ్లాలని ప్రకటించాయి. దాడులను తిప్పికొడుతున్న హిజబుల్లా ప్రకటించింది. బుధవారం నాడు కూడా దాడులు కొనసాగాయి. అటు ఇజ్రాయిల్, ఇటు లెబనాన్‌లో జరిగిన నష్టాల వివరాలు వెల్లడికాలేదు. ఇజ్రాయిల్‌పై జరుగుతున్న క్షిపణి దాడులను అడ్డుకోవాలని అమెరికా మధ్యప్రాచ్యంలో తిష్టవేసిన తన సేనలను అమెరికా ఆదేశించింది. ఇరాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ ప్రకటించింది. తాజా పరిణామాలతో ప్రామాణిక బ్రెంట్ రకం ముడి చమురు అక్టోబరు ఒకటిన 70.4 దాలర్లుగా ఉన్నది రెండోతేదీన 74.78డాలర్లకు పెరిగింది. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.

గత శనివారం నాడు లెబనాన్‌లోని హిజబుల్లా పార్టీ నేత హసన్ నస్రల్లాతో పాటు మరికొందరిని ఇజ్రాయిల్ హత్య చేసింది.సెప్టెంబరు 23 నుంచి ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల్లో సోమవారం నాటికి 923 మరణించారని, 2,715 మంది గాయపడినట్లు ప్రకటించింది.1992లో హిజ్‌బుల్లా బాధ్యతలను స్వీకరించిన నస్రల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అంతకుముందు నేతగా ఉన్న అబ్బాస్ ముసావీని కూడా ఇజ్రాయిల్ ఇదే విధంగా హత్య చేసింది.1997లో జరిగిన ఘర్షణల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడిలో నస్రల్లా పెద్ద కుమారుడు హదీ మరణించాడు. 2006లో ఇజ్రాయిల్‌తో జరిపిన 33 రోజుల పోరులో నస్రల్లా నాయకత్వంలో సాధించిన విజయంతో పలుకుబడి పెరిగింది. తాజా హత్యలను నిస్సిగ్గుగా సమర్ధించిన అమెరికా సామ్రాజ్యవాద దుష్టత్వాన్ని మరోమారు ప్రపంచానికి వెల్లడించింది. అది అందచేసిన సమాచారం, విద్రోహుల కారణంగానే ఇరాన్, ఇరాక్, లెబనాన్‌లలో తమ వ్యతిరేకులను ఇజ్రాయిల్ హతమార్చుతోంది. అమెరికా అండ చూసుకొని గాజాలో జరుపుతున్న మారణకాండను వ్యతిరేకిస్తున్న ఇరుగుపొరుగు దేశాలన్నింటి మీదా తెగబడుతోంది. ఈ పూర్వరంగంలో మధ్య ప్రాచ్యంలో పరిణామాలు యుద్ధానికి దారితీస్తాయా అన్న ఆందోళన కలిగి స్తున్నాయి. లెబనాన్‌పై ప్రత్యక్షదాడి వెనుక కారణాలేమిటన్నది ఆసక్తి కలిగించే అంశం. యుద్ధం చెలరేగుతుందా లేదా అన్నది పక్కన పెడితే మధ్యప్రాచ్యంలో పరిస్థితి మరింత దిగజారటం ఖాయంగా కనిపిస్తోంది. లెబనాన్ తరువాత ఎమెన్ మీద దాడులకు దిగవచ్చని చెబుతున్నారు. ఈ నెల ఏడోతేదీ నాటికి గాజాలో మారణకాండకు ఏడాది నిండ నుంది, ఆ తరువాత పరిణామాలు ఏ మలుపు తిరిగేదీ చెప్పలేము. గడచిన రెండు నెలల కాలంలో ఇజ్రాయిల్ చేసిన హత్యలు, దాడుల గురించి ఇరాన్, సిరియా, హమాస్, హిజబుల్లా తక్కువ లేదా తప్పుడు అంచనాతో ఉన్నట్లు కనిపిస్తోందన్న కొందరి విశ్లేషణలను కొట్టిపారవేయలేము. అందుకే వ్యూహాలను తిరిగి రచించుకొనేందుకు కొంతవ్యవధి పట్టవచ్చు.

మధ్యప్రాచ్య పరిణామాలు భారత్‌తో సహ అనేక దేశాల మీద ఆర్థిక ప్రభావాలు చూపుతాయి. ముడి చమురు ధరలు పెరుగుతాయన్నది వాటిలో ఒకటి.1973లో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా చమురు ఉత్పత్తి దేశాలు చము రును ఒక అస్త్రంగా ఉపయోగించాయి. దానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తున్న అమెరికా, జపాన్, కెనడా, బ్రిటన్, నెదర్లాండ్స్ వంటి దేశాలకు చమురు ఎగుమతులను నిలిపివేశాయి. దాంతో పీపా ధర మూడు నుంచి 11 డాలర్లకు పెరిగింది. ఇప్పుడు కూడా అలాంటి పెరుగుదల, దానితో పాటు ఆర్థిక వ్యవస్థల కుదేలు జరగవచ్చని అంటున్నారు. ఇప్పటికే ఎమెన్‌లోని హౌతీలు జరుపుతున్న దాడులతో ఎర్ర సముద్ర ప్రాంతంలో నౌకల రవాణాకు ఆటంకం కలుగుతూ ఆఫ్రికా గుడ్‌హోప్ అగ్రం చుట్టూ తిరిగి రావటంతో ఖర్చులు పెరుగుతున్నాయి. గతేడాది అగస్టు పదకొండవ తేదీతో ముగిసిన వారంలో 70 ఓడలు ఎర్ర సముద్రం బాబ్ అల్ మండాబ్ జల సంధి గుండా ప్రయాణించగా ఈ ఏడాది అదే వారంలో కేవలం 23 మాత్రమే వచ్చినట్లు ఐఎంఎఫ్ రేవుల విభాగం గుర్తించింది. పరిసర దేశాల్లోని చమురు క్షేత్రాలు, శుద్ధి కేంద్రాల మీద దాడులు జరిగితే సంక్షోభం తలెత్తవచ్చు. చరిత్ర పునరావృతం కావచ్చు గానీ ఒకే విధంగా జరుగు తుందని చెప్పలేము.ఈ కారణంగానే భిన్న దృశ్యాలతో రాగల పరిణామాలను అంచనా వేస్తున్నారు. గతేడాది అక్టోబరు ఏడవ తేదీన హమాస్‌దాడులు, ఆ పేరుతో ఇజ్రాయిల్ ప్రారంభించిన మారణకాండ పర్యవసానాల గురించి ప్రపంచ బ్యాంకు మూడు అంచనాలు చెప్పింది, వాటినే ఇప్పుడు విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. స్వల్ప ఆటంకం (లిబియాలో అంతర్యుద్ధం జరిగిన 2011 ఏడాది మాదిరి) ప్రపంచ చమురు సరఫరాలోలో ఐదులక్షల నుంచి ఇరవై లక్షల పీపాల వరకు రోజుకు తగ్గవచ్చు, చమురు ధరలు మూడు నుంచి 13శాతం పెరగవచ్చు. రెండవది (2003లో ఇరాక్ సమయంలో మాదిరి) సరఫరా 30 నుంచి 50లక్షల పీపాల వరకు తగ్గవచ్చు, ధరలు 21 నుంచి 35శాతం పెరుగుదల, మూడవది 1973 చమురు సంక్షోభం మాదిరి ఎనభై లక్షల పీపాల మేరకు సరఫరా తగ్గుదల, 56 నుంచి 75శాతం మేరకు ధరలు పెరగవచ్చు.





ఈ నెల ఏడవతేదీ నాటికి గాజాలో ప్రారంభమైన ఇజ్రాయిల్ మారణ కాండకు ఏడాది నిండుతుంది.ఇప్పటి వరకు 41,586 మంది మరణించగా 96,210 మంది గాయపడ్డారు, పది వేల మంది జాడ కనిపించటం లేదు.లక్షలాది నివాసాలు నేలమట్టమయ్యాయి. పాఠశాలలు, ఆసుపత్రులు, ఐరాస నిర్వహించే సహాయశిబిరాలు దేన్నీ దాడులలో వదలటం లేదు. అయినప్పటికీ హమాస్ సాయుధులను అంతం చేస్తామన్న ఇజ్రాయిల్ పంతం నెరవేరే సూచనలు కనిపించటం లేదు. ఇదే సమయంలో పాలస్తీనా దురాక్రమణ, గాజా మారణకాండను వ్యతిరేకిస్తున్న హిజబుల్లాను అణచేపేరుతో లెబనాన్ మీద వైమానికదాడులకు దిగింది. దాని అధిపతి, ఇతర ముఖ్యనేతలను హతమార్చవచ్చు తప్ప పూర్తిగా అణచివేయటం ఇజ్రాయిల్ తరం కాదని అందరూ చెబుతున్నారు. ఎందుకంటే హమాస్‌తో పోల్చితే దాని పోరాట యోధులు, ఆయుధ సంపత్తి కూడా ఎక్కువే. ఇజ్రాయిల్ మిలిటరీతో పోల్చితే దాని ఆయుధాలు, సాయుధుల సంఖ్య చాలా తక్కువ అని కూడా గమనించాలి.హిజబుల్లా దగ్గర 30 నుంచి 50వేల మంది వరకు ఉన్నారని అంచనా. అయితే తమ యోధుల సంఖ్య లక్షకు పైబడే అని ఇటీవల హత్యకు గురైన నస్రల్లా గతంలో ప్రకటించాడు. ఐదు నుంచి 500 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లే క్షిపణులు లక్షా ఇరవైవేల నుంచి రెండు లక్షల వరకు ఉన్నట్లు అంచనా, ఇవి గాక ఇరాన్ సరఫరా చేసిన మానవరహిత విమానాలు కొన్ని, ఉపరితలం నుంచి ఉపరితలం మీదకు క్షిపణులను ప్రయోగించే సంచార వాహన వ్యవస్థలు కూడా ఉన్నాయి. ఇజ్రాయిల్‌లోని ఏ ప్రాంతం మీదనైనా దాడికి ఇవి ఉపయోగపడతాయి. అయితే ఇజ్రాయిల్ వద్ద త్రివిధ దళాల రెగ్యులర్ మిలిటరీ, రిజర్వు దళాల మొత్తం 1,69,500 నుంచి 6,34,500 మంది ఉన్నారు. తమ మీదకు వదిలే క్షిపణులను ముందుగా లేదా మధ్యలో గుర్తించి కూల్చివేసే ఆధునిక రక్షణ వ్యవ స్థలు, భారీ క్షిపణులు, వందలాది విమానాలు, నౌకలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ ఎటువైపు నుంచి ఏ దాడి జరగ నుందో అనే భయంతో వణికిపోయే జనం, వారి రక్షణకు ప్రతి నగరంలో భూగర్భ గృహాలు కూడా ఉన్నాయి.

పాలస్తీనా దురాక్రమణ, గాజా మారణకాండను వ్యతిరేకిస్తున్న హిజబుల్లాను అణచేపేరుతో లెబనాన్ మీద వైమానికదాడులకు దిగింది. దాని అధిపతి, ఇతర ముఖ్యనేతలను హతమార్చవచ్చు తప్ప పూర్తిగా అణచివేయటం ఇజ్రాయిల్ తరం కాదని అందరూ చెబుతున్నారు. ఎందుకంటే హమాస్‌తో పోల్చితే దాని పోరాట యోధులు, ఆయుధ సంపత్తి కూడా ఎక్కువే. ఇజ్రాయిల్ మిలిటరీతో పోల్చితే దాని ఆయుధాలు, సాయుధుల సంఖ్య చాలా తక్కువ అని కూడా గమనించాలి.హిజబుల్లా దగ్గర 30 నుంచి 50వేల మంది వరకు ఉన్నారని అంచనా. అయితే తమ యోధుల సంఖ్య లక్షకు పైబడే అని ఇటీవల హత్యకు గురైన నస్రల్లా గతంలో ప్రకటించాడు.

ఇజ్రాయిల్‌కు ఇంతబలం ఉన్నప్పటికీ తన రక్షణ కోసం అవసరం అంటూ గతంలో దక్షిణ లెబనాన్ ప్రాంతాన్ని ఆక్రమించింది. ఇరాన్‌లో అయాతుల్లా ఖొమైనీ అధికారానికి వచ్చిన తరువాత 1979లో షియా ముస్లిం తెగకు చెందిన కొద్ది మందితో హిజబుల్లా (దేవుడి పార్టీ)ను ఏర్పాటు చేశారు. అయితే 1982లో ఇజ్రాయిల్ దురాక్రమణకు పాల్పడిన తరువాతే అది ప్రాచర్యంలోకి వచ్చింది. 1985లో లెబనాన్ అంతర్యుద్ధం సందర్భంగా అక్కడి వివిధ షియా సంస్థలన్నీ హిజబుల్లా నాయకత్వంలో ఐక్యమయ్యాయి. తరువాత ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా సాయుధ పోరును ప్రారంభించింది.2006లో ఇజ్రాయిల్ వైదొలగే వరకు అది పోరుబాటలో ఉంది. ఈ క్రమంలోనే అది రాజకీయ సంస్థగా కూడా రూపుదిద్దుకుంది. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూనే తన సాయుధ విభాగాన్ని కొనసాగిస్తున్నది. దీనికి లెబనాన్ ప్రభుత్వ గుర్తింపు కూడా ఉంది.ప్రస్తుతం సంకీర్ణ మంత్రివర్గంలో ఇద్దరు సభ్యులు, 128 మందితో ఉన్న పార్లమెంటులో 15 స్థానాలతో హిజబుల్లా పెద్ద పక్షంగా ఉంది.

పలుచోట్ల తనను వ్యతిరేకించే సంస్థల నేతలను దొంగ దెబ్బలతో హత్య కావించటం, పేజర్లు, వాకీటాకీలను పేల్చి లెబనాన్‌లో హిజబుల్లాపై దాడుల ద్వారా తనకు ఎదురులేదని ఆప్రాంతంలోని వ్యతిరేకులను బెదిరించటమే ఇజ్రాయిల్ "దానికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదశక్తుల లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడొస్తాడన్నట్లు చరిత్ర రుజువు చేసింది. నస్రల్లా ఉన్న బంకర్‌ను బద్దలు చేసేందుకు అమెరికా సరఫరా చేసిన ఎఫ్-15 విమానాలతో వెయ్యి కిలోల బరువుండే 85బాంబులను ప్రయోగించి హత్యచేశారు. నాలుగు పెద్ద భవనాలు నేలమట్టమయ్యాయి. నస్రల్లా హత్యతో అనేక మంది బాధిత కుటుంబాలకు న్యాయం జరిగిందని జో బైడెన్ అన్నాడు. ఈ చర్యలన్నీ ఇరాన్‌ను రెచ్చగొట్టి యుద్ధంలోకి దించే అమెరికా కుట్రలో భాగం తప్ప మరొకటి కాదన్నది పదే పదే చెప్పనవసరం లేదు. ఐరాస సాధారణ అసెంబ్లీ సమావేశంలో నెతన్యాహు మాట్లాడుతూ ఒక మ్యాప్‌ను చూపుతూ దానిలో ఉన్న లెబనాన్, ఇరాన్, సిరియా, ఇరాక్ ఒక చీడ అంటూ దాన్ని దాన్ని తొలగించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. అమెరికా మద్దతుతో అనేక మంది అనుకుంటున్నదాని కంటే ముందే ఈ కలను సాకారం చేస్తామని కూడా వివరించారు. పాలస్తీనా ఉనికే లేని నూతన మధ్య ప్రాచ్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నస్రల్లాను చంపిన బాంబుదాడి జరిపిన విమానపైలట్ మాట్లాడుతూ తాము ప్రతివారినీ, ప్రతి చోటా దెబ్బతీస్తామన్నారు. ఎలాగైనా సరే ప్రపంచాన్ని గెలుచుకుంటామంటూ అమెరికా చెబుతున్నది కూడా అదే.

తాజా దాడుల విషయానికి వస్తే హిజబుల్లాను లక్ష్యంగా చేసుకొని చేస్తున్నట్లు ఇజ్రాయిల్, పశ్చిమదేశాల మీడియా చిత్రిస్తున్నప్పటికీ వాటి తీరుతెన్నులను చూస్తే సామాన్య జనం మీదనే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. మరణించిన వారిలో అత్యధికులు మహిళలు, పిల్లలే ఉన్నారు. వేలాది గృహాలను నేలమట్టం చేశారు. గాజా, బీరూట్, లెబనాన్ కేంద్రాలుగా పనిచేస్తున్న సాయుధ సంస్థలు తమ ఆయుధాలను సొరంగాల్లో దాస్తున్నాయి తప్ప పశ్చిమ దేశాల మీడియా చెబుతున్నట్లు సాధారణ పౌరుల ఇండ్లలో కాదు. అయితే ప్రతిఘటన పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న కారణంగా పరిస్థితి అడవుల్లో మాదిరి ఉండదని వేరే చెప్పనవసరం లేదు. అందుకే ఇజ్రాయిల్ దాడులు చేసినపుడు పౌరులు ఇండ్లను ఖాళీచేయాలని పదే పదే చెబుతోంది. గాజాలో మాదిరే బీరూట్, పరిసరాల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. పాలస్తీనా విమోచన సంస్థ(పిఎల్‌ఓ) లెబనాన్ నుంచి తమ మీద దాడులు జరుపుతోందని, అందువలన రక్షణగా కొన్ని ప్రాంతాలు తమకు అవసరమంటూ 1982 ఇజ్రాయెల్ ఆక్రమణలకు పూనుకుంది. నిజానికి సిరియా-లెబనాన్ మధ్య వివాదం ఉన్న గోలన్ గుట్టలను 1967 తరువాత 1973, 1981లో కూడా కొత్త ప్రాంతాలను ఇజ్రాయిల్ ఆక్రమించింది. ఇప్పటికీ ఆ ప్రాంతం దాని ఆక్రమణలోనే ఉంది. జెనీవా ఒప్పందాల ప్రకారం ఆక్రమిత ప్రాంతాల పౌరులకు ప్రతిఘటించే హక్కును గుర్తించారు. ఆ విధంగా ఇజ్రాయిల్ ఆక్రమణలోని లెబనాన్ ప్రాంతాల విముక్తికి తాము పోరాడుతున్నట్లు హిజబుల్లా చెబుతోంది. నస్రల్లా మరణం తరువాత ఉపనేత నయిమ్ ఖాసిం దేశ పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ నస్రల్లా మరణ సమయంలో 20 మంది నేతలతో సమావేశం జరుగుతున్నదని వారంతా మరణించారని ఇజ్రాయిల్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పార్టీ మిలిటరీ కమాండర్, ఇరాన్ రివల్యూషనరీ గార్డుల డిప్యూటీ కమాండర్, భద్రతా సిబ్బంది అక్కడ ఉన్నారని చెప్పారు. 2006లో మాదిరే ఇజ్రాయిల్‌ను వెనక్కు కొడతామని విజయం మనదే అని ప్రకటించారు. ■

రాష్ట్ర విద్యా కమిషన్-ముందున్న సవాళ్లు

విద్య వ్యక్తిని సమాజానికి ఉపయోగించే వాడిగా తీర్చిదిద్దుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంపూర్ణ మూర్తిమత్వ నిర్మాణంలో, మానవ వనరుల రూపకల్పనలో విద్య పాత్ర ప్రధానం. అందుకే ప్రపంచంలోని అన్ని సమాజాలు తమకు కావాల్సిన విద్య రూపకల్పనకు పూనుకుంటున్నాయి. విద్యకు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నాయి. స్వాతంత్రోద్యమ కాలం నుంచి దేశంలో విద్యా విధానం గురించి, అందరికీ విద్య గురించి చర్చలు జరిగాయి. స్వాతంత్రానంతరం కూడా అనేక కమిషన్లు ఏర్పాటు చేసి దేశంలో విద్యా విధానం గురించి అనేక సిఫార్సులు కూడా చేశాయి. రాజీవ్‌గాంధీ కాలంలో1986లో జాతీయ విద్యా విధానం వచ్చింది.



కె. వేణుగోపాల్
9866514577

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం మెజారిటీగా ప్రయివేటు రంగం ఆధీనంలో ఉంది. పది విశ్వవిద్యాలయాలు ప్రయివేటు రంగంలో ప్రారంభమయ్యాయి. వృత్తి విద్యా కోర్సులలో ప్రయివేటు సంస్థల ప్రాబల్యం పెరిగి పోయింది. ఇంటర్మీడియట్ విద్య వేళ్ళ మీద లెక్కబెట్టగలిగిన మూడు, నాలుగు సంస్థల చేతుల్లో బందీ అయింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలు కూడా వివక్షకు గురై పూర్తిస్థాయిలో అన్ని శాఖలతో అభివృద్ధి జరగలేదు. సమాజ అవసరాలు తీర్చగల నైపుణ్యత గల మానవ వనరులను తీర్చిదిద్దడం విశ్వవిద్యాలయాల కర్తవ్యం. కానీ రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలన్నీ అధ్యాపకుల కొరత, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పూర్తిస్థాయిలో అధ్యాపకుల నియామకాలు లేవు . వైస్ ఛాన్సలర్‌లు లేరు. వైస్ ఛాన్సలర్ల ఎంపికలో విద్యావేత్తలను ఎంపిక చేయాల్సిన అవసరం ఉంది. కానీ, ప్రభుత్వ అధినేతలకు వీర విధేయత ప్రాతిపదికన ఎంపిక జరగరాదు. లేనిచో సంక్షోభంలో ఉన్న విద్యావ్యవస్థను రక్షించలేము. చివరికి వైస్ ఛాన్సలర్లు కూడా లేనటువంటి విశ్వవిద్యాలయాల ద్వారా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను ఆశించలేము.

విద్యా కమిషన్ బాధ్యత

సాంప్రదాయ డిగ్రీ కోర్సులు, హ్యూమానిటీ సబ్జెక్టులన్నీ నిరాదరణకు గురవుతున్న నేపథ్యంలో విద్యా కమిషన్ అన్ని కోర్సుల సమతుల్యతకు, అభివృద్ధికి సిఫార్సులు చేయాల్సి ఉంది. స్థానిక సహజ వనరులతో ఆయా జిల్లాలను స్వయం పోషకంగా రూపొందించే సరికొత్త ఆవిష్కరణలు జరిగే పరిశోధన కేంద్రాలుగా, విజ్ఞాన కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు రూపొందేలా చూడాల్సిన అవసరం ఉంది. సాంప్రదాయ సైన్స్ సబ్జెక్టుల ద్వారానే విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు, హ్యూమానిటీస్ సబ్జెక్టుల ద్వారా సామాజిక పరిశోధనలు జరిగి సమాజాభివృద్ధికి తోడ్పడు తాయి. శాస్త్ర సాంకేతిక రంగాలతో సహా వృత్తి విద్యా కోర్సులు ఆర్థిక అభివృద్ధిలో తోడ్పడుతాయి. ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన ఐఐటీ లాంటి విద్యా సంస్థలు కేవలం సాంకేతిక కోర్సులకే పరిమితం కాకుండా, వాటి క్యాంపస్‌లలో మేనేజ్మెంట్, హ్యూమా నిటీస్, వైద్య విద్య, ఉపాధ్యాయ విద్య అందించే కోర్సులను ప్రవేశపెట్టి, క్యాంపస్‌లలోని విద్యార్థులకు ఇతర సబ్జెక్టులు చదివే వారితో సహజీవన అనుభవం కలిగించే సందర్భంలో కేవలం నైపుణ్యాల అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ స్థాపించడాన్ని సమీక్షించాలి.

విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని నూతన విద్యా విధానం-2020 ప్రతిపాదించింది. విద్యాలయాలను శ్రేణులుగా వర్గీకరించి కార్యసరళిని బట్టి పరిశోధనా నిధులు కట్టబెట్టే ఆలోచన చేసింది. ఇది సామాజిక న్యాయానికి, సమాన అవకాశాలకు విఘాతం కలిగిస్తుంది. స్థాయి భేదాలు కూడా తీవ్రమవుతాయన యదార్థాన్ని అర్థం చేసుకోలేకపోయింది. నూతన విద్యావిధానంలోని ప్రతిపాదనలు విద్యను కార్పొరేట్‌పరం గావించేవిగా ఉన్నాయి. ఫలితంగా పేదలకు చదువులు దూరం చేసేందుకు దోహదపడతాయనిలో సందేహం లేదు. నాణ్యత లేకపోవడం, ఉపాధికి ఉపయోగపడకపోవడం మన ఉన్నతవిద్యలో ఉన్న పెద్ద బలహీనత.ఉద్యోగాలకు వెళ్లే గ్రాడ్యుయేట్లలో సగం మందికి ఇంటర్వ్యూలో పాల్గొనే మెళకువలు కూడా ఉండటం లేదని "ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2023" వెల్లడించింది. దేశంలో విద్యా నాణ్యత దిగజారుతోందని యూనిసెఫ్ తాజా నివేదిక తెలుపుతోంది. ప్రాథమికవిద్యలో కొంత పురోగతి సాధించినప్పటికీ సెకండరీ స్థాయి విద్యను పూర్తిచేసే రేటు ఆందోళన కలిగిస్తుందని కూడా తెలిపింది. ఇంటర్ స్థాయి విద్యను పూర్తి చేసిన వారి రేటు కూడా కేవలం 51శాతంగానే ఉన్నది.ఇవన్నీ కమిషన్ మెరుగు పరుస్తుందా?



రాష్ట్రంలో విద్యారంగానికి నిధుల కేటాయింపు 7.31శాతంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యకు కేటాయించిన బడ్జెట్ 11 శాతంగా ఉండేది. డాక్టర్ కొఠారి రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని సూచించారు. ఢిల్లీ 25శాతం, కేరళ 20శాతం బడ్జెట్ కేటాయిస్తోంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం పై రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని విద్యారంగానికి కేటాయించే నిధులను పెంచాలి. పెట్టుబడి తప్ప తక్షణ ఆర్థిక రాబడి లేని రంగంగా విద్యావ్యవస్థను చిన్నచూపు చూసే విధానం మారాలి.

సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండాలి

సాంకేతిక విద్య అంటే ఇంజనీరింగ్ డిగ్రీలని, ఉద్యోగం అంటే ఐటీ ఉద్యోగమనే భావన పెరిగిపోయింది. ఇంజనీరింగ్ విద్యాసంస్థలు మెజార్టీగా ప్రయివేటురంగంలోనే ఉండటంతో ఉన్నత వర్గాల , ధనిక వర్గాలకు మాత్రమే అందుబాటులోకి రావడంతో పేదవారికి ఇంజనీరింగ్ విద్య "అందని ద్రాక్ష " అయింది. ప్రభుత్వరంగంలో చాలినన్ని విద్యాసంస్థలు లేకపోవడంతో పేద విద్యార్థులు ఇంజనీరింగ్, సాంకేతిక విద్య అందుబాటులో లేకుండా పోయింది. ఐటీ విద్యనే సాంకేతిక విద్య అనే అనారోగ్య ప్రచారంతో, ప్రభుత్వ విద్యా సంస్థలు మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను అందజేసే కోర్సులను ప్రవేశపెట్టే విషయంలో వెనుకబడిపోవడం ఒక కారణం. పేద విద్యార్థులకు అన్ని రకాల కోర్సులను అందుబాటులోకి వచ్చే విధంగా కళాశాలలను ఆధునీకరించి, ప్రభుత్వ రంగంలో చాలినన్ని విద్యాసంస్థలను స్థాపించి అభివృద్ధి చేయాలి. ఐటీ ఉద్యోగాలు కూడా కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు చౌక కూలీలను అందజేసే సంస్థలుగా మారకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే పరిశోధక కేంద్రాలుగా సాంకేతిక విద్యాసంస్థలు అభివృద్ధి కావాలి. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని మన సమాజ అవసరాల కనుగుణంగా రూపొందేలా ఉండాలి. అందుకు తగిన నిధులు కేటాయించి, పరిశోధనలు జరగాలి.

జిల్లా కొక్క వైద్య కళాశాల పేరుతో 27 ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. అందులో సరిపడా అధ్యాపకుల నియామకాలు లేకపోవడంతో యేటా నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులివ్వడం లేదు. అటువంటి పరిస్థితులను రాకుండా చూడాలి. ప్రయివేటు రంగం లోని 28 వైద్య కళాశాలలో కూడా ప్రమాణాలతో కూడిన వైద్య విద్యను అందించే చర్యలు తీసుకోవాలి. తాజాగా డీమ్డ్ యూనివర్సిటీ పేరుతో మెడికల్ కాలేజీల నిర్వహణ వల్ల పేద, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లతో లభించే సీట్లు, కన్వీనర్ కోటా, రిజర్వేషన్ కోటా వల్ల సీట్లు తగ్గిపోయి మెరిట్‌తో పాటు పేద విద్యార్థులకు అన్యాయం జరుగనుంది.

రాష్ట్రంలో విద్యారంగానికి నిధుల కేటాయింపు 7.31శాతంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యకు కేటాయించిన బడ్జెట్ 11 శాతంగా ఉండేది. డాక్టర్ కొఠారి రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని సూచించారు. ఢిల్లీ 25శాతం, కేరళ 20శాతం బడ్జెట్ కేటాయిస్తోంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం పై రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని విద్యారంగానికి కేటాయించే నిధులను పెంచాలి. పెట్టుబడి తప్ప తక్షణ ఆర్థిక రాబడి లేని రంగంగా విద్యావ్యవస్థను చిన్నచూపు చూసే విధానం మారాలి. నిధుల లభ్యతతోనే పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం, ఉపాధ్యాయుల నిరంతర నియామకాల కోసం యేటా డీఎస్సీ నిర్వహించడం, కొత్త పాఠశాలలను స్థాపించడం చేయవచ్చు. నిధుల లభ్యతతోనే విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తూ పరిశోధనలను ప్రోత్సహిస్తూ, యువతను అన్ని రకాల నైపుణ్యత గల సృజన శీలురుగా తయారు చేసుకోవచ్చు. తద్వారానే దేశం ప్రగతిపథంలో పయనిస్తుంది. నెదర్లాండ్స్, స్వీడన్, డెన్మార్క్, ఫిన్లాండ్ వంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని, మేలిమి విద్యను అందిస్తున్నాయి. అద్భుతమైన విద్యకు పునాది వేసుకుంటున్నాయి. ■

కేంద్రం గుప్పెట్లో విద్యారంగం!

ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం రూపకల్పన

- హిందూత్వ భావజాలంతో ఉండేలా సిలబస్ తయారీ
- రాష్ట్రాల అధికారాలను లాక్కుంటున్న మోడీ సర్కారు
- విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ పెరిగే ప్రమాదం
- నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు
- ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వీర్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగం కేంద్రం గుప్పెట్లోకి తీసుకునేందుకు కుట్ర జరుగుతున్నది. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం-2020ని మోడీ ప్రభుత్వం రూపొందించింది. నూతన విద్యావిధానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను లాక్కుంటూనే దాన్ని అమలు చేయాలంటూ ఒత్తిడి పెంచుతున్నది. ఇంకోవైపు జీడీపీ, కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ఎన్ని నిధులు కేటాయిస్తుందో స్పష్టత ఇవ్వలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇష్టమొచ్చినట్టు నిధులను ఖర్చు చేయడానికి అవకాశముంటుంది. దాని వల్ల బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు, కేంద్రాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపే ప్రమాదమున్నది. జీడీపీలో ఆరు శాతం, కేంద్ర బడ్జెట్‌లో పది శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని కొఠారి కమిషన్ సిఫారసు చేసింది. ఇప్పుడు నూతన విద్యావిధానం ద్వారా సరిపోయినన్ని నిధులు కేటాయించకుంటే ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమయ్యే అవకాశమున్నది. దానివల్ల పేద పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదమున్నది. జాతీయ విద్యావిధానం వల్ల విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ పెరుగుతుంది. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకే ప్రోత్సాహం ఉంటుంది.


సంస్కృతం, హిందీ భాషలకే ప్రాధాన్యత

ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లో మాతృభాషతోపాటు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన సాగుతున్నది. కానీ ఎన్ఈపీలో సంస్కృతం, హిందీకే ప్రాధాన్యత ఉంటుంది. విద్యార్థులపై బలవంతంగా ఆ భాషలను రుద్దే ప్రమాదమున్నది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఆధునిక యుగంలో సంస్కృతం, హిందీ భాషలను నేర్చుకోవాల్సి ఉంటుంది. దాని వల్ల విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడి ఉద్యోగాలు పొందుతారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం దేశంలో 10+2+3 విద్యావిధానం అమల్లో ఉన్నది. నూతన విద్యావిధానం ప్రకారం పాఠ్య ప్రణాళిక బోధనా నిర్మాణాన్ని 5+3+3+4గా మార్చాలని ప్రతిపాదించింది. దాని వల్ల విద్యారంగం గందరగోళానికి గురవుతుంది. పాఠశాల విద్యారంగం ధ్వంసమవుతుంది. ఈ ఆలోచనను విరమించుకోవాలని తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'విద్యారంగంలో వస్తున్న మార్పుల పయనం ఎటువైపు?'అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఒకటి నుంచి 12వ తరగతి వరకు సిలబస్‌ను జాతీయ విద్యా, పరిశోధన శిక్షణా మండలి (ఎన్‌సీఈఆర్టీ) రూపొందిస్తుంది. ఆర్ఎస్ఎస్, హిందూత్వ భావజాలం ఉండేలా సిలబస్‌ను రూపకల్పన చేస్తుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మహాత్మాగాంధీ, అంబేద్కర్, భగత్‌సింగ్ వంటి వారి చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించి భగవద్గీతను సిలబస్‌లో చేర్చింది. ఆర్ఎస్ఎస్ నాయకులైన హెడ్గేవార్, వీడి సావర్కర్ వంటి చరిత్రను చేరుస్తున్నది.

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ప్రారంభమయ్యేనా?

అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను నియోజకవర్గానికి ఒకటి ప్రారంభిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. అందుకనుగుణంగా ప్రస్తుత బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ ఇంత వరకు దానిపై ఎలాంటి ప్రణాళికను రూపొందించలేదు. ఎప్పుడు ప్రారంభమవుతాయో స్పష్టత లేదు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటి అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించలేదు.





రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి : కె లక్ష్మీనారాయణ

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కె లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారం అందించాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వొద్దని సూచించారు. ప్రస్తుతం నడుస్తున్న వాటిపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు.

మౌలిక వసతుల లేమి వెంటాడుతున్నది. మరుగుదొడ్లు, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తామంటూ ఊదరగొడుతున్నది. ఇంకోవైపు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒకటి నుంచి మూడో తరగతి వరకు బోధన సాగిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. దానిపై పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులు (ప్రీప్రైమరీ) విద్యను అందించాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోని 17 విశ్వవిద్యాలయాలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఐటీఐ కాలేజీల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాల్సిన అవసరమున్నది. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన నైపుణ్యాన్ని అక్కడే అందించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించాలని భావిస్తున్నది. దాని వల్ల బహుళజాతి సంస్థలు, కార్పొరేట్ సంస్థలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పించడానికి అవకాశం లభిస్తుంది తప్ప తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దొరకవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీలు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఉరుములు మెరుపులతో కురిసిన ఆకస్మిక వర్షంతో పిడుగులు పడి ఇద్దరు మహిళా కూలీలు మృతిచెందిన ఘటన హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌళ్లపల్లికి చెందిన ఇటికాల నిర్మల(51), సోలంకి రమ (48).. గ్రామంలోని ఓ రైతు వ్యవసాయ భూమిలో పత్తి ఏరేందుకు కూలీ పనికి వెళ్లారు. పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో సాయంత్రం ఈదురు గాలులతో వర్షం రావడంతో సమీపంలోని కల్లు మండవ వద్ద ఉన్న చెట్టుకిందకు వెళ్లారు. అదే సమయంలో చెట్టు కింద ఉన్న మహిళలపై పిడుగుపడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, నిర్మలకు ముగ్గురు కుమార్తెలు, రమకు ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేదలైన వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ ప్రధానికి సీఎం నివాళి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయనతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్ఎల్‌టీఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం (ఎస్ఎల్‌టీఏటీఎస్) 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ ఎస్ఎల్‌టీఏ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాపండితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు 2003, అక్టోబర్ 2న ఎస్ఎల్‌టీఏ ఆవిర్భవించిందని చెప్పారు. ఈ ఏడాది జూన్ 19న భాషాపండితులకు పదోన్నతులు లభించాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా పదోన్నతులు పొందకుండా మిగిలిన తెలుగు, హిందీ పండితులకు పదోన్నతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. భాషా సేవకు అంకితమై ప్రభుత్వానికి మంచిపేరు తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టీఏటీఎస్ ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య, జీవీ ప్రసాద్, అడ్లూరి వెంకటేశ్వర్లు, బషీర్, అనిల్, భాగ్యమ్మ, శ్రీహరి, దయాకర్, గౌస్‌పాషా, స్వామి, గుండు రవి, లింగమూర్తి, సురేంద్రనాథ్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ పునరుద్ధరించాలి

- ప్రభుత్వానికి టీసీపీఎస్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాదు

రాష్ట్రంలో ఉద్యోగులకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పెరి విజయ్‌భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకిచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, జార్ఖండ్ హిమాచల్ ప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పెరి విజయ్‌భాస్కర్, కోశాధికారి మారం లింగారెడ్డి,ఉపాధ్యక్షులు లెక్కల వీరేశం, మంగ నర్సింహులు, భూలక్ష్మి, జాయింట్ సెక్రటరీ నాగవెల్లి ఉపేందర్, అసోసియేట్ అధ్యక్షులుగా శిరందాసు రామదాసు, సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపతి, శోభన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకు పూలు కరువు

నవరాత్రి ఉత్సవాల్లో భారీ డిమాండ్

బతుకమ్మ పండుగలో పూలకే గిరాకీ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఊరూరా బతుకమ్మ పూజలు ప్రతి ఇంట్లో తోరణాలు పూజాలంకరణ ఇలా అనేక రకమైన పూలతో సేవలు చేస్తుంటారు. గుమ్మడి, గునుగు, చామంతి, తంగేడు పూలతో బతుకమ్మను అలంకరించి ఊరి నడిబొడ్డున లేదా.. చివరన ఒక చోట పెట్టి మహిళలు ఆటపాటలతో వైభవంగా జరుపుకుంటారు. కానీ సామాన్యుల ఆనందాన్ని పూల కొరత పట్టిపీడిస్తోంది. పూలకు ప్రత్యేక పేరుగాంచిన బంతి, చామంతి, తంగేడు, గుమ్మడి ఒంటి పూలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు ధరలను మరింత పెంచుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారు. గతంలో వ్యవసాయ పొలంలోనే బంతిపూలు, గుమ్మడి, తంగేడు, చామంతి పూలు ఉచితంగా లభించేవి. ఇప్పుడు వ్యవసాయంలో చిన్న కమతాలు పోయి భారీ కమతాలు వచ్చాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిపోయింది. కంపెనీలు పట్టణీకరణ పెరిగిపోవడంతో పూలు సాగయ్యే పరిస్థితులు లేవు. అందుకే పండుగకు సామాన్యులు పూలను కొనాలంటే బెంబేలెత్తిపోతున్నారు. గత నెల తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా పూలతో పాటు ఆహార పంటలు భారీగా నష్టపోయాయి. దీంతో దిగుబడి తగ్గింది.

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలో రైతు చంద్రయ్య తనకున్న 30 గుంటల భూమిలో బంతి పూలు సాగు చేశాడు. దిగుబడి ఆశించిన స్థాయిలో లేదు. దీంతో ఆ రైతు పెట్టుబడులు రాక అప్పుల్లో కూరుకుపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే రైతులు పూలసాగు పట్ల ముందుకు రావడం లేదు. నాగర్‌కర్నూలు జిల్లాలో 16 ఎకరాలు, నారాయణపేట జిల్లాలో 8 ఎకరాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 11 ఎకరాలు, గద్వాల జిల్లాలో 5 ఎకరాలు, వనపర్తి జిల్లాలో 7 ఎకరాల చొప్పున వివిధ రకాల పూల పంటలను సాగు చేశారు. దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల నూనెల ధరలు భారీగా పెరిగాయి. సరిగ్గా పండుగల సమయం చూసి కేంద్రం షాకిచ్చింది. అప్పటికే వెల్లుల్లి, ఉల్లి ధరలు అమాంతం పెరిగాయి. ఇప్పుడు ఏ వస్తువు తక్కువ ధరకు ఉందోనని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఎదురైంది.గ్రామీణ ప్రాంతాల నుంచి రావాల్సిన పూలు లేకపోవడంతో అధిక రేట్లతో పూలు కొనుగోలు చేసి మహిళలు బతుకమ్మను ఆడుతున్నారు.

బతుకమ్మ

దసరా, దీపావళి పండుగలకు కావాల్సిన పూలు, పండ్లు అన్నీ వ్యవసాయ పొలాల్లోనే లభించేవి. కాల క్రమేణా ప్రకృతిలో స్వతహాగా లభించే తంగేడు, సోపు, గడ్డి చామంతి, జిల్లేడు పువ్వు, గునుగు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎక్కువగా చామంతి, బంతి పూలతోనే పండుగలు చేసుకోవాల్సి వస్తోంది. అయితే, వాటి సాగు కూడా నానాటికీ తగ్గడం.. ప్రభుత్వాల సహకారం లేకపోవడం.. వినియోగం పెరగడంతో బతుకమ్మకు పూల కరువు ఏర్పడుతోంది. ఓవైపు నిత్యావసర సరుకుల ధరలు.. మరోవైపు పూల ధరలూ పెరిగాయి. బంతి పూలు కిలో రూ.100 నుంచి 120లకు పైగా పలుకుతున్నాయి. చామంతి రూ.80 నుంచి 100, రోజా పువ్వులు రూ.100 నుంచి 120 అయింది. తంగేడు, గునుగు, కట్ల పువ్వులకు గిరాకీ పెరిగింది.

కట్టుబడి వచ్చేటట్టు లేదు.. : చంద్రయ్య, రైతు బిజినపల్లి

అర ఎకరం పొలంలో బంతి పూల తోట సాగు చేశా. ఒక మొక్క రూ. 50 పెట్టి ఖరీదు చేశా. దిగుబడి పూర్తిగా తగ్గింది. నాసిరకం విత్తనానికి తోడు అధిక వర్షాలు పంటను నాశనం చేశాయి. ఆహార వాణిజ్య పంటలతో పాటు పూల తోటలకు ప్రభుతత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబుతో పాటు మరో ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన కేయూ రిజిస్ట్రార్
- వర్సిటీ స్థలంలో ఇల్లు కట్టుకున్నారని ఫిర్యాదు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబును సస్పెన్షన్ చేస్తూ ఇన్‌చార్జి వీసీ ఆమోదంతో కేయూ రిజిస్ట్రార్ ప్రొ॥మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆశోక్‌బాబుతో పాటు బయో కెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న బుచ్చయ్య, పబ్లికేషన్ సెల్‌లో పనిచేస్తున్న ఎల్లస్వామికి సస్పె ఎన్ఎస్ఎస్ ఆఫీస్ విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రైవర్‌గా పనిచేస్తున్న టి.యాదగిరి.. యూనివర్సిటీ భూములను ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నారనే ఆరోపిస్తూ కేయూ అధ్యాపక సంఘం, వివిధ విద్యార్థి సంఘాలు.. ప్రభుత్వానికి, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో.. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై విజిలెన్స్, రెవెన్యూ, కేయూ అధికారుల జాయింట్ విచారణ చేపట్టి, సర్వే చేయగా.. అది నిజమని తేలింది. దాంతో కేయూ పరిధిలోని 229 సర్వే నెంబర్‌లో ఉన్న ఇండ్లను కూల్చివేయాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఈ సర్వే నంబర్‌లో ఇండ్లు ఉన్న యూనివర్సిటీ ఉద్యోగులకు మెమోలు జారీ చేశారు. మూడు రోజుల్లోగా సమాధానం చెప్పాలని మెమోలో పేర్కొన్నారు. కాగా, సర్వే నెంబరు 229లో ఇల్లు నిర్మించి 235 సర్వే నెంబర్‌లో ఇల్లు ఉందని ఆశోక్‌బాబు వాదిస్తూ వస్తున్నారు. మెమోకు సమాధానంగా కూడా ఇదే ఇచ్చారు. దాంతో ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాలతో ఏఆర్ అశోక్ బాబుతోపాటు బుచ్చయ్య, ఎల్లస్వామిపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. డ్రైవర్ టి.యాదగిరికి టెర్మినేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఈ ఉత్తర్వులతో బుధవారం కేయూలో జరిగిన గాంధీ జయంతి ఉత్సవాల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబు వీరంగం సృష్టించినట్టు సమాచారం. రెవెన్యూ అధికారుల సర్వేలో.. కేయూ భూముల్లో 70ఎకరాలకు పైగా అన్యాక్రాంతం అయినట్టు గుర్తించారు. యూనివర్సిటీ ఉద్యోగులే కాక, మరో 30 వరకు అక్రమణ నిర్మాణాలు గుర్తించారు. వారిపై మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ పేర్కొనట్టు తెలుస్తోంది.

ఆయుష్‌లో ఖాళీలు


ఫార్మసిస్టులు లేక వెల వెల

- కాంట్రాక్టు ఉద్యోగులకు అన్యాయం
- డిప్లొమా కోర్సు ప్రవేశపెట్టాలని సిబ్బంది విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలోని ఆయుష్ విభాగంలో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. ఈ విభాగంలో 580 ఫార్మసిస్టు పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం 250 మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. 2022 నాటికే 308 ఆయుష్ ఫార్మసిస్ట్ (పాత పేరు కంపౌండర్) ఖాళీలు భర్తీ చేయాల్సి ఉన్నది. గత మూడు సంవత్సరాల్లో 60 నుంచి 70 మంది వరకు పదవీ విరమణ చేశారు. చివరిసారిగా ఈ విభాగంలో 1998లో రెగ్యులర్ ఫార్మసిస్టుల నియామకాన్ని చేపట్టారు. గత 27 సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగాల భర్తీ ఊసే లేకుండా పోయింది. 2008లో దశలవారీగా నేషనల్ హెల్త్ మిషన్ కింద ఫిక్స్‌డ్ రెమ్యునరేషన్ ప్రాతిపదికన 268 మంది నియమితులయ్యారు. కంపౌండర్‌గా పేరున్న ఈ పోస్టులో ఇంటర్‌లో ఏదేనీ సైన్స్ గ్రూపు చేసిన అర్హత కలిగిన వారిని రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నియమించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో పాత జీవోను సవరించి కొత్త జీవోను ఇస్తూ అందులో ఆ పోస్టులో కొనసాగేందుకు డిప్లొమో ఇన్ ఫార్మసీ (ఆయుర్వేద, హోమియో, యునానీ)ని అర్హతగా నిర్ణయించింది. దీంతో అప్పటికే ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న వారి ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిన అర్హత తెచ్చుకునేందుకు రాష్ట్రంలో అలాంటి కోర్సే లేకపోవడంతో అభ్యర్థులు ఆ కోర్సును ప్రవేశపెట్టాలని కోరారు. అయితే గత ప్రభుత్వం ఆ కోర్సును ప్రవేశపెట్టలేదు. ఆ తర్వాత 2024 వరకు కూడా అలాంటి కోర్సు రాష్ట్రంలో లేకపోవడంతో ఈ పోస్టులకు అభ్యర్థులు కరువయ్యారు.



దీంతో ప్రభుత్వమే ఇన్ సర్వీస్ కోర్సుగా ప్రవేశపెట్టి ఇప్పటికే కాంట్రాక్టు ప్రాతిపదికన చేస్తున్న వారికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించారు. వారి విజ్ఞప్తిని గత ప్రభుత్వం బేఖాతరు చేయగా, ప్రస్తుత వైద్యారోగ్యశాఖ మంత్రి పరిగణనలోకి తీసుకుని ఆ దిశగా సమీక్ష నిర్వహించి ఇతర రాష్ట్రాల్లో కోర్సుపై అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ అధ్యయనం చేసి సిలబస్ తదితర వాటిపై నివేదిక సమర్పించింది. దీంతో కాంట్రాక్టు కంపౌండర్ ఉద్యోగుల్లో ఆశలు చిగురించాయి. తమ ఉద్యోగాలు తమకే ఉంటాయని భరోసా కలిగింది. అయితే సెప్టెంబర్ మాసంలో ఆయుష్ కమిషనర్ ఫార్మసిస్టు పోస్టులను డిప్లొమో ఇన్ ఫార్మసీ అర్హత కలిగిన వారితో నింపాలన్న ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించినట్టు సమాచారం. ఒక వైపు ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోగా, అభ్యర్థులు కోరుతున్నట్టు కోర్సు ప్రవేశపెట్టక, శాఖాపరమైన శిక్షణకు ఏర్పాట్లు లేక, అర్హత నుంచి వన్ టైం మినహాయింపు జీవో జారీ చేయకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. మంత్రిని తప్పుదోవ పట్టించేలా కొంత మంది డిప్లొమో ఇన్ ఫార్మసీ అర్హతను ముందుకు తీసుకు వచ్చారనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే డిప్లొమో ఇన్ ఫార్మసీ చదివిన వారికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 763 పోస్టులకు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఆయుష్ ఫార్మసీ పోస్టులను కూడా వారికే ఇస్తే తమ పరిస్థితి ఏంటని ఆయుష్‌లో అనుభవజ్ఞులైన కాంట్రాక్ట్ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. దేశంలో దాదాపు సగం రాష్ట్రాల్లో డిప్లొమో ఇన్ ఫార్మసీ (ఆయుర్వేద, హోమియోపతి, యునానీ) కోర్సు ఉందనీ, రాష్ట్రంలో ఆ కోర్సును ప్రవేశపెట్టాలని సూచిస్తున్నారు. తద్వారా సంబంధిత వైద్యం తెలిసిన వారే ఫార్మసిస్టులుగా ఉద్యోగాలు పొందుతారనీ, పేద రోగులకు కూడా సరైన అర్హత కలిగిన వారి ద్వారా ఆయుష్ ఔషధాల పంపిణీ జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో ఆయుష్‌కు సంబంధించి 5 మెడికల్ కాలేజీలు, 11 ఆస్పత్రులు, ఆయుర్వేద, యునానీ, హోమియోపతి స్టోర్స్, 440 ఆయుష్ రెగ్యులర్ డిస్పెన్సరీలున్నాయి. ఇప్పటికే 421 డిస్పెన్సరీలను ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లుగా మార్చారు. నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా డిస్పెన్సరీల్లో ఔషధ మొక్కల పెంపకం, ల్యాబ్ టెస్టులు, మెడికల్, వృద్ధాప్య శిబిరాలతో ప్రజలకు సేవలందుతున్నాయి. ఇలాంటి విభాగంలో ఖాళీలు దీర్ఘకాలంగా ఉంచడం, తీరా ఖాళీల భర్తీ సమయంలో ఆయుష్ కాకుండా ఇతర అర్హతలు కలిగిన వారిని ఈ విభాగంలో తీసుకురావడం సరికాదని ఆయుష్ నిపుణులు సూచిస్తున్నారు. ఖాళీలను భర్తీ చేయాలనీ, జీవో నెంబర్ 147ను సవరించి రెగ్యులర్ ఫార్మసిస్ట్ లేదా కంపౌండర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలనీ, రెండేండ్ల ఆయుష్ డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టాలనీ, 2023-24 జాబ్ క్యాలెండర్‌లోని ఆయుష్ ఫార్మసిస్ట్ పోస్టులకు ఎన్ఆర్ హెచ్ఎం కాంట్రాక్టు ఆయుష్ ఫార్మసిస్టులను అర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు.

మైనార్టీలపై విషం గక్కిన మోడీ

- మత విద్వేషాలు రాజేసే యత్నం



హజారీబాగ్ (జార్ఖండ్) : బాధ్యతాయుత స్థానంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ అన్ని హద్దులు ఉల్లంఘించి మైనార్టీలపై విషం గక్కారు. జార్ఖండ్‌లో హిందువులు, ఆదివాసీల జనాభా తగ్గిపోతుందని ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జార్ఖండ్‌లో మత విద్వేషాలను రాజేసేందుకు ఆయన బాహాటంగా యత్నించారు. జార్ఖండ్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, వారసత్వాలను పణంగా పెట్టి చొరబాటుదారులకు మద్దతునివ్వడం ద్వారా జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ప్రమాదకరమైన ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఎదురు దాడి చేయడం మోడీ తెంపరితనానికి మరో నిదర్శనం. అరిగిపోయిన రికార్డులా మన భుక్తిని, భూమిని, కుమార్తెలను కాపాడుకోవాలంటే అటువంటి శక్తులను బయటకు పారదోలాలని అన్నారు. వీటిని పరిరక్షించుకోవడంతో పాటు అవినీతిపై పోరు సల్పేందుకు జార్ఖండ్‌లో పరివర్తన తీసుకురావాల్సి వుందన్నారు. చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను దెబ్బతీసేలా ప్రభుత్వం ప్రమాదకరమైన ఆట ఆడుతోందని విమర్శించారు. బిజెపి పరివర్తన యాత్ర ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని 81 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5400 కిలోమీటర్లు పొడవునా యాత్ర కొనసాగింది. రెండు వారాల వ్యవధిలో మోడీ రెండోసారి ఈ రాష్ట్రంలో పర్యటించారు. ఈ యాత్ర సందర్భంగా ప్రధాని ప్రత్యేక వాహనంలో ముందుకు సాగుతూ గిరిజనులతో మాట్లాడారు. సెప్టెంబరు 20న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ యాత్రను ప్రారంభించారు.

ఐరాస చీఫ్‌పై 'అవాంఛనీయ' ముద్ర

- దేశంలో ప్రవేశంపై నిషేధం
- ఇజ్రాయిల్ బరితెగింపు



జెరూసలెం : అమెరికా అండ చూసుకుని ఫాసిస్టు హిట్లర్‌లా చెలరేగిపోతున్న నెతన్యాహు ఇప్పుడు ఏకంగా ఐక్యరాజ్యసమితినే టార్గెట్ చేశారు. ఆ ప్రపంచ సంస్థ అధిపతిగా ఉన్న ఆంటానియో గుటెరస్‌ను 'పర్సనో నాన్ గ్రాటా'గా ప్రకటించి, తన దేశంలోకి ప్రవేశించడానికి వీల్లేదని హుకుం జారీ చేసింది. గుటెరస్‌ను అవాంఛనీయ వ్యక్తిగా పేర్కొంటూ ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కాట్జ్ బుధవారం ఈమేరకు ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. తమ దేశంపై ఇరాన్ 'అసహ్యకరమైన దాడి'ని గుటెరస్ ఖండించలేదని, అందువల్ల ఆయనకు ఇజ్రాయిల్ గడ్డపై అడుగుపెట్టే అర్హత లేదు అని ఇరాన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. ఇది ఒక రకంగా ఐరాస చీఫ్‌ను అవమానించడమే.. మంగళవారం సాయంత్రం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేయడాన్ని గుటెరస్ ఖండించలేదని అందుకే ఈ నిర్ణయం తీసుకున్న ట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఇరాన్ దాదాపు 180 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిం చింది. హమాస్ నేత హనియె, హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా, ఇరాన్ అనుకూల సంస్థలను, వ్యక్తులను, అమాయక పౌరులను దారుణంగా ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ ఇప్పుడీ యుద్ధంలోకి ఇరాన్‌ను లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని చూస్తోంది. ఈ దుష్ట పన్నాగానికి ఐరాస చీఫ్ సహకరించడం లేదన్న ఆక్రోశంతో ఇజ్రాయిల్ ఈ నిషేధాన్ని విధించిందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇష్టానుసారంగా చెలరే గుతున్న నెతన్యాహు దురాగతాలపై గుటెరస్ ఆందోళన వ్యక్తం చేయడం, కాల్పుల విరమణ గురించి పదే పదే నొక్కి చెప్పడం ఇజ్రాయిల్‌కు సుతరామూ ఇష్టం లేదు. గుటెరస్‌ను టార్గెట్ చేయడం ద్వారా ఈ ప్రపంచ సంస్థ ఉనికినే అది సవాల్ చేస్తోంది. మరో వైపు నెతన్యాహు లెబనాన్‌పై తీవ్ర స్థాయిలో దాడులకు తెగబడు తున్నాడు. తదుపరి లక్ష్యం ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీయేనని ప్రకటించాడు. ఇజ్రాయిల్‌పై క్షిపణుల దాడికి దిగడం ద్వారా ఇరాన్ పెద్ద తప్పిదమే చేసిందని నెతన్యాహు వ్యాఖ్యానించాడు. అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ విస్తరణ యత్నాలపై అరబ్బు దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది ప్రాంతీయ యుద్ధానికి దారి తీసే ప్రమాదముందని హెచ్చరించాయి.

మూసీ నిర్వాసితులకు డబుల్ ఇండ్లు రూ.25వేల ఆర్థిక సాయం

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మూసీ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు తీపి కబురు అందించింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతోపాటు రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటన విడుదల చేశారు. స్వచ్ఛందంగా మరో ప్రాంతానికి తరలివెళ్లే మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రతి కుటుంబానికీ డబుల్ బెడ్ రూమ్ ఇంటితో పాటు రూ.25వేల పారితోషికం ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు.

అమరుల చరిత్ర సమాజానికి చెబుదాం

- ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమరుల చరిత్రను సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బుధవారం టీజేఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద పెత్తరమాస సందర్భంగా అమరవీరులకు బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రసాధన కోసం 650 మంది బలిదానాలు చేసుకునీ, మరో 650 మంది ఆవేదనతో మరణించి తమ ప్రాణాలను ఉద్యమానికి అర్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, పల్లె వినయ్, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, సర్దార్ వినోద్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు బట్టల రాంచందర్, జైపాల్ రెడ్డి, ఇస్మాయిల్, సురేష్, రసూల్, లక్ష్మణ్, శేఖర్, నాయక్ ,ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

- లైంగికదాడి.. ఆపై హత్య చేసినట్టు అనుమానాలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుజూసింది. యువతిపై లైంగికదాడి ఆపై.. హత్య జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి లోధా అపార్ట్‌మెంట్స్ సమీపంలోని కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ తెలంగాణ దశాబ్ది పార్కు ముందు పొదల్లో మృతదేహం ఉన్నట్టు 100 డయల్ కాల్ ద్వారా పోలీసులకు సమాచారం అందింది. వెంటనే కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ ముత్తు అక్కడకు చేరుకుని పరిశీలించారు. యువతి వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని, బ్లాక్ కలర్ ప్యాంట్, బ్రౌన్ కలర్ లోదుస్తులు, క్రీమ్, బ్లాక్ కలర్ డ్రెస్ ధరించి ఉంది. ఆమె చాతికి ఎడమ వైపు లక్కీ అనే పేరుతో టాటూ, ఎడమ చేతిలో ఒక టాటూ ఉన్నాయి. ఆమె గొంతును పిసికిన గుర్తులు, దారం లేదా వైర్‌ల గుర్తులు ఉన్నాయి. అలాగే శరీరంపైనా, ప్రయివేటు పార్ట్స్ వద్ద గాయాలున్నాయి. ఆమె బట్టలు చిరిగాయి. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంకు సమాచారం అందించి వివరాలు సేకరించారు. యువతిపై లైంగికదాడి చేసి.. ఆ తర్వాత హత్య చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక, ఆర్థిక, సమానత్వ సాధనే కేవీపీఎస్ లక్ష్యం

కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ

- ఘనంగా సంఘం 26వ వార్షికోత్సవం

నవతెలంగాణ-తుర్కయంజాల్



తరతరాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, అసమానతలను అంతం చేయడానికి సమానత్వ సాధనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం కేవీపీఎస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మండలం రాగన్నగూడలోని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా కార్యాలయం వద్ద సంఘం జెండాను జాన్‌వెస్లీ ఎగరవేశారు. అనంతరం నగర కార్యదర్శి మస్కు ప్రకాశ్‌కరత్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా ఒక చారిత్రాకవసరం గా1998లో కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కులవివక్ష, అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలతో సర్వేలు, అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికితీసినట్టు తెలిపారు. వందల సంఘాలను ఐక్యం చేసి.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీ పోరాటాలు నిర్వహించామని, జస్టిస్ పుల్లయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కేవీపీఎస్‌కు ఉందన్నారు. 2004 నుంచి 2013 వరకు సుమారు పదేండ్లు.. పోరాడి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా సంఘం నిలబడిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేలా పోరాడుతున్నట్టు చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, కులదురహంకార హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించినట్టు తెలిపారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు దాటుతున్నా నేటికీ గ్రామాలు, పట్టణాల్లో కులవివక్ష విలయతాండవం చేస్తోందని, అరికట్టాల్సిన పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఇంకా దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. పదేండ్ల మోడీ పాలనలో దళితులు, గిరిజనులు, మహిళలపై 300 రెట్లు దాడులు పెరిగాయని తెలిపారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తూ భారత సెక్యులర్ విలువలను దెబ్బతీస్తోందని ఆరోపించారు.

విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా దేశ ప్రజల మధ్య ఐక్యతను చెదరగొట్టడమే కాక అభద్రత సృష్టిస్తుందన్నారు. మతసామరస్యం కోసం, కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా సామాజిక, సమానత్వం కోసం కేవీపీఎస్ మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాడిగాళ్ల భాస్కర్, జిల్లా అధ్యక్షులు బోడా సామేల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, కవిత, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ పగడల యాదయ్య, శోభన్, సీఐటీయూ జిల్లా నాయకులు కిషన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు వెయిటేజీ ఇవ్వాలి

- టీయుఎంహెచ్ఇయూ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



స్టాఫ్ నర్స్ కోర్సులు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు సెప్టెంబర్ 18న విడుదల చేసిన నోటిఫికేషన్ లో వెయిటేజీ ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి బి.కిరణ్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి నియమితులై గత 17 ఏండ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తూ రెగ్యులరైజేషన్ కోసం ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. వీరిలో చాలా మందికి జీఎన్ఎం అర్హత ఉందని స్పష్టం చేశారు. జీఎన్ఎం కోర్సు పూర్తి చేసి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలుగా పని చేస్తున్నారని తెలిపారు.

గతేడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు రెగ్యులరైజేషన్ కోసం సమ్మె చేస్తే గత ప్రభుత్వం త్రీమెన్ కమిటీ వేసి చేతులు దులుపుకుందని గుర్తుచేశారు. ఆ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రెగ్యులరైజేషన్ కోసం కృషి చేయాలని కోరారు. నోటిఫికేషన్‌లో ఏఎన్ఎంలకు వెయిటేజీ ఇచ్చి రెగ్యులర్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలనీ, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

రోడ్డు పనులు పూర్తిచేయాలి



- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-వెంకటాపురం

రెండేండ్ల కిందట ప్రారంభించిన రోడ్డు పనులు ఇప్పటికీ పూర్తిచేయకపోగా, ఇసుక లారీలు నిలుపుదల చేస్తేనే రోడ్డు మరమ్మతులు చేపడతానంటూ కాంట్రాక్టర్ బుకాయించడంతో గ్రామస్తులు రాస్తోరోకో చేశారు. ఈ సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంటకటాపురం మండల కేంద్రం నుంచి నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీల రాకపోకలు ఈ రోడ్డు గుండా వస్తూ ఉంటాయి. దాంతో రోడ్డు మొత్తం గుంతలు పడి దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో రోడ్డుపై దుమ్ము కారణంగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు వేపచెట్టు సెంటర్ వద్ద ఢీ కొన్నాయి. దాంతో రోడ్డు మరమ్మతులు ఎప్పుడు పూర్తి చేస్తారంటూ ఆర్అండ్‌బీ అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్‌ను వెంకటాపురం గ్రామస్తులు నిలదీశారు. ఇసుక లారీలు నిలుపుదల చేస్తేనే రోడ్డు మరమ్మతులు చేపడుతామని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో వేపచెట్టు సెంటర్ వద్ద భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై గ్రామస్తులు బైటాయించి.. రెండు గంటలకు పైగా ఆందోళన చేపట్టారు. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అధికారులు.. రోడ్డు కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కాగా, గతంలో ఇసుక లారీల వల్ల వచ్చే దుమ్ము తగ్గించడం కోసం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఇసుక కాంట్రాక్టర్లు ట్యాంకర్లను ఏర్పాటు చేసి రోడ్లపై నీటితో తడిపేవారు. ఈ ఏడాది ఇసుక కాంట్రాక్టర్లు ప్రధాన రహదారిపై నీటిని తడపకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దాంతో ప్రధాన రహదారిపై దుమ్ము చేరి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి మండల కేంద్రంలోనైనా ప్రధాన రహదారిపై ట్యాంకర్లతో నీరు పట్టించి దుమ్ము సమస్య తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీలో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

ఫ్యూయల్ సెల్ పరిశ్రమలు ఏర్పాటు చేయండి : జపాన్ కంపెనీలకు డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో ఇకపై అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ, ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌కే తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ దశలో జపాన్‌కు చెందిన తోషిబా సంస్థ సేవలు అవసరమవుతాయన్నారు. సింగరేణి వ్యాపార విస్తరణలో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజాల తవ్వకాలు చేపడుతుందన్నారు. లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సంస్థ సింగరేణితో కలిసి ముందుకు సాగితే మార్పు త్వరగా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం డిప్యూటీ సీఎం నేతృత్వంలోని బృందం తోషిబా ప్రధాన కార్యాలయం, పరిశ్రమలు, ఫ్యూయల్ సెల్ విభాగాలను సందర్శించింది. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర, కనేట తదితరులు డిప్యూటీ సీఎం బృందానికి స్వాగతం పలికారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వివరించారు. సోలార్ విద్యుత్‌లో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్‌సెల్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఉన్న అవకాశాలను డిప్యూటీ సీఎం అక్కడి అధికారులకు వివరించారు. ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుందనీ, సంబంధిత యూనిట్లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్‌ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బయిన్లు, జనరేటర్ల తయారీ యూనిట్లను పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తోషిబా సేవల్ని విస్తరిస్తామన్నారు. అనంతరం అక్కడి నుంచి బుల్లెట్ ట్రైన్‌లో 700 కిలోమీటర్లు ప్రయాణించి, పానసోనిక్ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బుల్లెట్ ట్రైన్‌పై ప్రసంసలు కురిపించారు. 700 కి.మీ., దూరాన్ని కేవలం 2 గంటల 20 నిమిషాల్లో చేరుకున్నామని తెలిపారు. రైలులో సౌకర్యాలు కూడా ఆధునికంగా ఉన్నాయని చెప్పారు. డిప్యూటీ సీఎం వెంట రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్ బలరాం, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్, శ్రీమతి దేవజాని తదితరులు ఉన్నారు.

ఘనంగా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మహాత్మాగాంధీ 155, లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి వేడుకలు బుధవారం హైదరాబాద్‌లోని ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమిలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్, మాజీ ఐఓఎఫ్ఎస్ వై సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలని సూచించారు. తద్వారా వారి జీవితాల నుంచి ఆచరించిన అంశాల నుంచి అనేక విషయాలను గ్రహించాలని కోరారు. వాటిని ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నించాలని వివరించారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవిత చరిత్రలు ఆచరించదగినవని అన్నారు. దేశానికి ఇద్దరూ చేసిన త్యాగాలు, పోరాటాలు ఉద్యమాలు అనేక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ శంకరన్ ఐఎఎస్ అకాడమి పరిపాలన అధికారి కె సతీష్‌కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జీ కోట మురళీకృష్ణ, కోర్సు కోఆర్డినేటర్ జనార్ధన్ దండుతోపాటు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకమై బీజేపీని తరమాలి : ఆప్ ఎంపీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



దేశాన్ని అతలాకుతలం చేస్తున్న అతిపెద్ద దుష్ట శక్తి బీజేపీని లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకమై తరమాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన వాలంటీర్ల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ మాట్లాడుతూ బీజేపీ పాలిత మణిపూర్‌లో హింసపై మౌనం వీడడం లేదని విమర్శించారు. పేదల సొమ్మును కార్పొరేట్లకు దోచి పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ, ఐటీలతో దాడులు చేయించి జైళ్లలో వేస్తున్నారని తెలిపారు. మద్యం పాలసీ కేసులో ఎలాంటి సాక్ష్యాధారాలు లేకున్నా..ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను జైలుకు పంపించారని విమర్శించారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, రాష్ట్ర ప్రభుత్వాలను కూలుస్తూ బీజేపీ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఆప్ బలోపేతానికి కృషి చేయాలని ఆప్ శ్రేణులకు సూచించారు. ఈ సదస్సులో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, అడ్వొకేట్ డాక్టర్ సోలొమన్ రాజ్, ఎం.ఏ. మజీద్ పాల్గొన్నారు.

అక్రమాలను బయట పెడుతూనే ఉంటా

- హరీశ్‌రావుకు ఎంపీ అనిల్‌కుమార్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నువ్వు నాకు ఎన్ని లీగల్ నోటీసులు పంపినా... పదేండ్లలో నువ్వు చేసిన అక్రమాలను బయటపెడుతూనే ఉంటా' అంటూ కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ట్వీట్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో రంగనాయక సాగర్ ప్రాజెక్టు పక్కనే ఉన్న విలాసవంతమైన ఫామ్‌హౌజ్ అక్రమాల చిట్టా ఇదిగో అని పేర్కొన్నారు. రంగానాయక సాగర్ ప్రాజెక్టు కోసం సర్వే నంబర్ 402లో హరీశ్‌రావుకు గెస్ట్ హౌస్ ఉన్న 2.36 ఎకరాల ప్రాంతాన్ని భూసేకరణ నుంచి ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు మినహాయించిందని ప్రశ్నించారు. అదే సర్వే నంబర్ 402లో సామాన్య రైతులకు చెందిన 2.08 ఎకరాల భూములను మాత్రమే ఎందుకు సేకరించిందని నిలదీశారు. ఆ భూమిని, భూసేకరణ నుంచి మంత్రి స్థానంలో ఉండి మినహాయించలేదా? అని ప్రశ్నించారు.

స్నేహితులతో కలిసి.. యువతిపై సామూహిక లైంగికదాడి

- వరంగల్‌లో ఆలస్యంగా వెలుగులోకి..

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్‌లో ఓ యువతిపై స్నేహితులతో కలిసి సామూహిక లైంగికదాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్నేహం ముసుగులో యువతి స్నేహితుడే.. అతని మిత్రులతో కలిసి ఈ ఘటనకు పాల్పడ్డాడు. ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన యువతి నగర శివారులోని ఓ కళాశాలలో డీ ఫార్మసీ చదువుతూ ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటుంది. ఆమె స్వస్థలానికి చెందిన ఇద్దరు యువకులు నగరంలో బీటెక్ చదువుతూ స్థానికంగా ఓ హాస్టల్‌లో ఉంటున్నారు. కాగా, ఒకే ఊరు కావడంతో వారు ముగ్గురు మంచి స్నేహితులయ్యారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 15వ తేదీన వారు ముగ్గురు సరదాగా బయటకు వెళ్దామని అనుకోగా, వారు వచ్చిన కారులో మరో యువకుడు ఉండటంతో ఆమె నిరాకరించింది. దాంతో ఆమెను బలవంతంగా కారులో ఎక్కించి వరంగల్ నగరానికి తీసుకొచ్చారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఓలాడ్జిలో రెండు గదులు తీసుకొని ఓగదిలో యువతి, మరో గదిలో వారున్నారు. కాగా, యువకుల గదిలో బీర్లు తాగిన వారు.. మద్యం మత్తులో యువతి గదిలోకి వెళ్లి ఆమెతో బలవంతంగా బీర్లు తాగించి ఆమెపై ముగ్గురూ లైంగికదాడికి పాల్పడ్డారు. దసరా సెలవులకు ఇంటికి వచ్చిన యువతి.. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. కాగా, లాడ్జిలోని సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోగా, మరొకరు పరారీలో ఉన్నట్టు సమాచారం.

రక్తదానం చేయండి

- నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రక్తదానం చేసి ప్రాణాలు నిలిపేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నిమ్స్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆ సంస్థ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ మాధవితో కలిసి డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. ఈ శిబిరంలో శిక్షణలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, స్టాటిస్టిక్స్ డిపార్మెంట్‌లో సెలెక్ట్ అయిన ట్రెయినీ ఆఫీసర్స్ దాదాపు 100 మంది రక్తదానం చేశారు. ఈ కారక్రమంలో సౌజన్య రాణి, నిమ్స్ బ్లడ్ బ్యాంక్ నుంచి డాక్టర్ గాయత్రీ, బిడుగు శేఖర్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు నో పెన్షన్ సర్టిఫికెట్లు

ఆదిలాబాద్ ఆర్ఎమ్ ఉత్తర్వులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు నో పెన్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని టీజీఎస్ఆర్టీసీ ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లకు పంపారు. ఈ నిర్ణయాన్ని ఆర్టీసీలోని కొన్ని కార్మిక సంఘాలు స్వాగతించాయి. ఇటీవల ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ ఆర్ఎమ్‌కు మెమోరాండం ఇచ్చింది. తమకు సంస్థ నుంచి ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేదనీ, అయినా ఆర్టీసీలో పనిచేసినందుకు రేషన్‌కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హులం కాలేకపోతున్నామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. తమకు పెన్షన్ సౌకర్యం లేదనే సర్టిఫికెట్ తేవాలని ప్రభుత్వ శాఖలు కోరుతున్నాయనీ, అయితే కొన్ని డిపోల మేనేజర్లు ఈ సర్టిఫికెట్ ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఆర్ఎమ్ నిబంధనల మేరకు అర్హులైన రిటైర్డ్ ఉద్యోగులకు నో పెన్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని రాజ రాజేశ్వరి కాలనీలో బుధవారం కాలనీ మహిళలు ఎంగిలి బతుకమ్మ పండుగ సందర్భంగా.. తీరొక్క పూలను పేర్చి, బతుకమ్మ పాటలతో సంబరాలు జరుపుకున్నారు. నవతెలంగాణ-హయత్‌నగర్

శుభం కన్వెన్షన్ హాల్‌ను పరిశీలించిన ఎంపీ చామల

నవతెలంగాణ -నాగోల్



ఈ నెల 5 (శనివారం)న జరిగే ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని మూసీ నది పరివాహక ప్రాంత రైతుల సమావేశం కోసం బుధవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిలు నాగోలులోని శుభం కన్వెన్షన్ హాలును సందర్శించి పరిశీలించారు. వారి వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, వేణు యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పంజాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, కిరణ్, బద్రి, శివ, లోకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మూసీ బాధితులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

మూసీ బాధితులకు అండగా ఉంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చైతన్యపూరి, కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న చుట్టుపక్కల కాలనీవాసులు, భవాని నగర్, ద్వారాకపురం, గణేష్ పూరి కాలనీ, ఇంద్ర నగర్, ఫణిగిరి కాలనీ, మారుతీ నగర్, వినాయక నగర్, సత్య నగర్, బృందావన్ కాలనీ వాసులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని, నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని, నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసీ నీళ్లను తాగేవారని, రాను రాను మురికి కూపంగా మారిందని, నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మెన్‌గా ఉన్నప్పుడు మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించినట్టు గుర్తుచేశారు. మూసీ బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టీపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని, అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తను 50 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా దాని నిర్ణయం వెనక్కి తీసుకున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలను అడ్డుకుంటాం అని తెలియజేశారు. ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, లింగాల రాహుల్ గౌడ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, త్రివేది పాల్గొన్నారు.

అన్యాయం జరిగితే ప్రజల పక్షాన నిలిచేది సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణం - నాగోల్

ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ సీపీఐ(ఎం) ముందుండి, ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని సీపీఐ(ఎం) జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సరూర్‌నగర్ సర్కిల్ కొత్తపేట డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతమైన వినాయక కాలనీని బుధవారం ఆయన సందర్శించి.. కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తర్వాత చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన పేరుతో ఎఫ్టిఎల్, బఫర్ జోన్ అంటూ ఇండ్లను కూల్చివేస్తామని నోటీసులు అందజేస్తున్నారని, దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కష్ట, నష్టాలను భరించి లక్షలాది రూపాయలను వెచ్చించి కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తామని చెప్పడంతో ప్రజలు



మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. వారి ఇండ్లను తొలగించి ఎక్కడో 30, 40 కిలోమీటర్ల దూరంలో ఎటువంటి వనరులు లేని చాలీచాలని రెండు పడకల గదుల ఇళ్ళను కేటాయిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

పెద్దల ఆస్తులను కాపాడడం కోసం ప్రయత్నిస్తున్న ప్రభుత్వం..

ఈ ప్రభుత్వం పెద్దల ఆస్తులు కాపాడటం కోసం ప్రయత్నిస్తుందని, అదేవిధంగా కాంట్రాక్టర్లకు, రియల్ ఎస్టేట్‌ల కోసం ఈ ప్రభుత్వం ఆలోచనలు ఉన్నాయి తప్పా పేదలలో మార్పులు తీసుకురావడానికి వారి ఆలోచనలు లేవని ఈ చర్యల ద్వారా తెలుస్తుందని అన్నారు. మూసీని కలుషితం చేశారని చెబుతున్నారు.. పెద్దలు, బడా బాబులు ఫ్యాక్టరీలు నెలకొల్పి వ్యర్థ పదార్థాలను మూసీలోకి తోసేస్తూ కాలుష్యం చేసిందని, వారిపై చర్యలు తీసుకోకుండా మూసీ ప్రక్షాళన అంటూ పేదల కడుపు కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా పెద్ద పెద్ద భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోకుండా..సక్రమంగా అన్ని ప్రభుత్వ అనుమతులతో ఇళ్ల నిర్మాణం చేసుకున్న పేదలపై చర్యలు తీసుకోవడం ఇది సమంజసం కాదన్నారు. వెంటనే ప్రభుత్వం తమ పద్ధతిని మార్చుకోవాలని లేని పక్షంలో ప్రజలు ఎదురు తిరిగితే తగిన గుణపాఠాన్ని చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, కమిటీ సభ్యులు ఎం వీరయ్య, కేవీపీఎస్ నాయకులు జి మనోహర్, కే శ్రీనివాసులు, గోపి నాయక్, ఆలేటి ఎల్లయ్య, చెన్నారం మల్లేష్, గాజుల ఆంజనేయులు, కే అరుణ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల శ్రమ ఎనలేనిది



- కమిషనర్ వాణిరెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మున్సిపల్‌లో పారిశుధ్య కార్మికుల శ్రమ మరువలేనిదని, వారు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం వల్లనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపల్ స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా జల్ పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా కమిషనర్ వాణిరెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి.. ప్రశంసా పత్రాలతో పాటు ప్రధాన మంత్రి భీమా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుడుమల యాదగిరి, పల్లపు శంకర్, మేనేజర్ జ్యోతి రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, భాను, సుదర్శన్ జూనియర్ అసిస్టెంట్ నవీన్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, శానిటరీ జవాన్లు కుమార్, హరినాథ్ , శ్రీనివాస్, కామేశ్వర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షతపై ఎన్నో పోరాటాలను చేసింది కేవీపీఎస్



నవతెలంగాణ -నాగోల్

కుల వివక్షతపై కేవీపీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.మనోహర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ సర్కిల్ మున్సిపల్ కాలనీ దిల్‌సుఖ్‌నగర్‌లో కేవీపీఎస్ 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ లక్ష్యాల గురించి నాటి నుండి నేటి వరకు ఎన్నో సర్వేల ఆధారంగా 28 రకాల వివక్ష రూపాలు ఉన్నాయని, ప్రభుత్వానికి పున్నయ్య కమిషన్ ద్వారా నివేదించడం జరిగిందన్నారు. వాటన్నింటికి నాటి నుండి నేటి వరకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు జరిపి విజయాలు సాధించినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళిత గిరిజన దామాషా ప్రకారంగా ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం, సుమారుగా 101 సంఘాలను ఐక్యం చేసి ఇందిరా పార్క్ దగ్గర నిరాహారదీక్ష ఫలితంగా సబ్ ప్లాన్ చట్టం రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దళితులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేక పోరాటాలు ఎన్నో చేసి బాధితులకు అండగా నిలబడి వారిలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాలను కేవీపీఎస్ నింపిందని పేర్కొన్నారు. ఈ జెండా ఆవిష్కరణలో సరూర్నగర్ సర్కిల్ కేవీపీఎస్ కార్యదర్శి మేకల కృష్ణ, ఎం వీరయ్య, అరుణ్, శివ, సిహెచ్ మల్లేష్ నాయకులు పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి'

నవతెలంగాణ - ఎల్బీనగర్



నందనవనం భూపేష్ గుప్తా నగర్ శాఖ మహాసభ అనిత అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే కవిత, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్యలు హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు తీసుకొచ్చి.. కార్పొరేట్ శక్తులు తీసుకున్న అప్పులను 17 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో కొట్లాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మారుస్తూ 4 లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం జెమిలి ఎన్నికల పేరుతో ఒకటే కార్డు ఒకటే మతం ఒకటే సారి ఎన్నికలు జరపాలని వాదనలు ముందు తీసుకొస్తుందన్నారు. అలాంటి చట్టాలు వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల్లో ఐక్యత దెబ్బతీటుందని, భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులని, భారత రాజ్యాంగాన్ని మార్చటానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలపైన నిత్యం అత్యాచారాలు, దళితులపైన దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి అన్నారు. ప్రభుత్వ స్కూల్లో పిల్లలకు నాణ్యతమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలందరికీ ఉచిత వైద్యం సేవలు అందేటట్లు చూడాలని కోరారు. భూపేష్ గుప్తా నగర్‌లో ఉన్న చాపల చెరువు భూమిని అధికారులు సర్వే చేసి చెరువు భూమిని రక్షించాలి అన్నారు. అనంతరం భూపేష్ గుప్తా నగర్ శాఖ కార్యదర్శిగా సభ్యులందరూ దండు రాధను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శౌర వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నారం మల్లేష్, పార్టీ సభ్యులు అంజమ్మ, సాలమ్మ పద్మ, అనిత, మంగమ్మ, బుచ్చమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, శాంతి కుమారి, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్ నియోజకవర్గ పరిధిలోని మూసనగర్, శంకర్ నగర్ మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను బుధవారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. తర్వాత ఈ ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారిని వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, ఇతర వసతులు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో అన్ని వసతులు కల్పించి..ఇబ్బంది లేకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆయన క్యాంప్ కార్యాలయంలో డీఎంసీ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి శానిటేషన్ అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంఎ షాహిద్, ఎంఐఎం కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుందాం



కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

మన డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుందామని కార్పొ రేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నా రు.'సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు అండ్ ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం' అనే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం రాజ్ గోపాల్, మేనేజర్ రాజు, వాహిని, అసిస్టెంట్ బాలు నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగీ అశోక్, నాయకులు అరుణ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

'పేదల ఇండ్లను కూల్చడం సరికాదు'



నవతెలంగాణ - మలక్ పేట్

సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో మలక్‌పేట్ నియోజకవర్గంలోని మూసీ పక్కన ఉన్నటువంటి ఇండ్లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ బాగ్ శాలివాహన నగర్, ఓల్డ్ మలక్పేట్ శంకర్ నగర్ తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు, ఎం.డి.అబ్బాలు మాట్లాడారు. మూసీ పక్కన నివసించే ప్రజలు సుమారుగా 50 సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తున్నారని అన్నారు. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పేదల ఇండ్ల జోలికి రాలేదన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పేదల సమస్యలు పరిష్కరించకుండా, వారికి సౌకర్యాలు కల్పించకుండా వాళ్లను మూసీ పరివాహక ప్రాంతాల నుండి ఖాళీ చేయించడానికి ఇండ్లను కూల్చడం సరైందని కాదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు సరైన న్యాయం జరిగే విధంగా నష్టపరిహారం ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షాన పేదలను కూడగట్టి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మలక్పేట్ జోన్ కమిటీ కార్యదర్శి ఎం.బాలు నాయక్ ఎం.శ్రవణ్ కుమార్, ఎస్.కిషన్ జంగయ్య, ఎం. లక్ష్మమ్మ, శశికళ, సత్తార్, కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు కోటయ్య, మీనా, జిల్లా నాయకులు స్వరూప, ఎండి అలీమ్, రమేష్, వెంకటేష్, మహేష్ దుర్గే కవిత పాల్గొన్నారు.

భారతీయ కళా మహోత్సవంలో లార్డ్స్ పాఠశాల విద్యార్థులు సందడి



నవతెలంగాణ - మీర్‌పేట్



రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో జిల్లెలగూడ లార్డ్స్ విద్యాసంస్థల విద్యార్థులు సందడి చేశారు. బాలాపూర్ మండలంలోని లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు సికింద్రాబాద్‌లోని బొల్లారంలో శీతాకాల విడిదిలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి నిలయంలో ఉన్న విషయం తెలిసిందే... ఈ సమయంలో రాష్ట్రపతి నిలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ" కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. లార్డ్స్ పాఠశాల విద్యార్థులను ఆ పాఠశాల చైర్మెన్ సిద్ధాల బీరప్ప, బెర్లు శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు, మరియన్, కొండలరావు, మోహన్ కుమార్, శివాని, రైజా బేగంలు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతూ దొరికిన భార్యభర్తలు

కొనుగోలు చేస్తున్న ఇద్దరు అరెస్ట్



నవతెలంగాణ - హయత్‌నగర్

గంజాయి అమ్ముతున్న భార్య భర్తలను ఎల్బీనగర్ పోలీసులు పట్టుకున్నారు. అలాగే కొనుగోలు చేస్తున్న ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మాచర్లకు చెందిన యాపర్తి గోపి, చల్ల ఉమమహేశ్వరీ దంపతులు మాచర్ల నుండి ద్విచక్ర వాహనంపై గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొని వచ్చారు. ఎల్బీనగర్‌లోని పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న లక్ష్మీ హ్యుందాయి షో రూమ్ పక్కన నాగోల్ జైపూర్ కాలనీకి చెందిన తంగిళ్ళ ప్రభు చరణ్, నగేష్‌లకు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 931గ్రాముల గంజాయి, ఒక ద్వి చక్ర వాహనం, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు

- డిపో మేనేజర్ విజయ్



నవతెలంగాణ-హయత్ నగర్

కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత గుండె పరీక్షలు నిర్వహించినట్టు డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. హయత్ నగర్ 1 డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల కోసం ఉచిత ఆరోగ్యం(%ఘుతీఎఱశీఘుఎబ- శ్రీఘుతీ ఎవంఘుంవ%) పరీక్షలు చేస్తున్నామని, దీని ద్వారా గత 3 నెలల షుగర్ విలువలు, లిపిడ్ ప్రొఫైల్ ఎలా ఉన్నాయో తెలుస్తాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేర్ ఫౌండేషన్ ఇంత మంచి అవకాశం మా ఆర్టీసీ ఉద్యోగులకు కలిపించినందుకు సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరీక్షలు రెండు రోజులు ఉంటాయని, ప్రతి ఒక్క ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేర్ ఫౌండేషన్ ఆపరేషనల్ మేనేజర్ ప్రసాద్, కేర్ ఫౌండేషన్ సభ్యులు అరుణ్ కుమార్, కృష్ణ శాండిల్య, డిపో సహాయ మేనేజర్‌లు విజయకుమారి, శ్రీనివాస్, సత్తయ్య, మైస.నరేష్, హెల్త్ వాలంటీర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో ఉప్పల..

నవతెలంగాణ -నాగోల్

ఐవీఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఏవీఎస్ ఆడికొనెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ కార్పొరేటర్ గందే శైలజ, కటకం శ్రీనివాస్, ఐవీఎఫ్ ముషీరాబాద్ జోన్ అధ్యక్షుడు వీరేందర్ గుప్త, సతీష్ గుప్త, యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్, ఐవీఎఫ్ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు బెల్దే రవి కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గుప్త, బౌద్ధనగర్ శాఖ కార్యదర్శి బుషేట్టి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి గూడ శ్రీనివాస్ గుప్త, ప్రాజెక్ట్ చైర్మెన్ వెంకటేశ్వర్ రావు, సుధాకర్ గుప్త, బాబు గుప్త తదితరులు పాల్గొన్నారు.



మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-హయత్ నగర్

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం అయిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీఎస్ఈబీ కాలనీ, ఓంకార్ నగర్ కాలనీ నివాసం ఉంటున్న ఆకాష్.. ఫిబ్రవరి 1న ఇంట్లో నుండి బయటికి వెళ్లడంతో అతని కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వారిని, బంధువులను ఆరాతీయగా ఎలాంటి సమా చారం లభించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ- నాగోల్

ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృషినగర్ రోడ్ నెంబర్ 10లో నివాసముండే పూషణపల్లి జానకిరామ్(40) అనే వ్యక్తి మంగళవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం మృతుని తల్లి, భార్య పెద్దల పండుగ సందర్భంగా కాచిగూడకు వెళ్లగా రాత్రి 8 గంటల ప్రాంతంలో భార్యకు వాట్సాప్ కాల్ చేసి నేను చనిపోతున్నానని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమైన భార్య సుజాత ఇంటి యజమానికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా.. యజమాని అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే జానకి రాము మృతి చెందినట్లు చెప్పారు. నా భర్త ఫ్లిప్ కార్డ్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడని, ఈ మధ్యకాలంలో ఆర్థిక ఇబ్బందులతో కొంత మానసికంగా ఇబ్బంది పడుతుండేవాడని, దీంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని.. ఆయన మరణం పై మాకు ఎవరిపైన అనుమానం లేదని భార్య సుజాత ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

నవతెలంగాణ- బడంగ్‌పేట్

పారిశుధ్య కార్మికుల శ్రమ అభినందనీయమని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేటర్లతో కలిసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌లు బడంగ్‌పేట్‌లోని ప్రజా భవన్‌లో ఉత్తమ శానిటేషన్ సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ముందుగా కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి రఘు, ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, సుర్గంగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, జీ.ఇంద్రసేన, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి : ఏసీపీ



నవతెలంగాణ-శామీర్‌పేట

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని పేట్ బషీర్‌బాద్ ఏసీపీ రాములు యువతకు పిలుపునిచ్చారు. బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.టెక్ సాయిగౌడ్ సభ్యులు ఆధ్వర్యంలో ఆరాధ్య బ్లడ్ సెంటర్ సహకారంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యతిథిగా ఏసీపీ రాములు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ విజయవర్ధన్, మున్సిపల్ చైర్మెన్ కె. రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీకి ఘన నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారిని హరిప్రియ ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి గాంధీకి నివాళులర్పించారు. అనంతరం మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.సుధాకర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని, డిప్యూటీ కలెక్టర్ కంటే వీణ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎల్.రామ్మోహన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భాష్యం స్కూల్లో సైంటిఫిక్ టెంపర్‌పై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, విజ్ఞాన దర్శిని, డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 31 వరకు నిర్వహించే విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏఎస్‌రావు నగర్‌లోని భాష్యం హైస్కూల్ విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టీ. రమేష్ హాజరై మాట్లాడుతూ.. ఏఎస్‌రావు జీవితం,చదువు కోసం ఆయన పడిన తపనను వివరించారు. అమెరికాలో ఉన్నత విద్య చదివి ఎన్ని అవకాశాలున్నా భారతదేశంలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి పరచడానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రతి ఒక్కరూ సైంటిఫిక్ టెంపర్ కలిగి శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని కోరారు. మూఢనమ్మకాలకు పోకుండా మానవ పరిణామక్రమాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి, శివరామకృష్ణ, గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. డాక్టర్ ఏ ఎస్ రావు జీవితంపై ఆయన చేసిన కృషి సాధించిన విజయాలపై డాక్యుమెంటరీ బయోగ్రఫీ ఫిలిం చిత్రీకరించినట్టు తెలిపారు. దానిని డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక యూట్యూబ్ ఛానల్‌లో అందరూ చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 8, 9 తరగతుల విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ పాలకవర్గం బుధవారం సన్మానం నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఉత్తమంగా విధులు నిర్వహించిన కార్మికులను సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం మూడో వార్డులో పర్యటించి మొక్కలు నాటి పచ్చదనం ఆవశ్యకతపై స్థానికులకు అవగాహన కల్పించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరారెడ్డి పలువురు కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నప్రసాదం వితరణ



నవతెలంగాణ-కాప్రా

వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డులో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల రూ.1000 పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్తా, తాటి శ్రీనివాస్ గుప్తా , కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్తా, చందా సంతోష్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..మహా దానం



శ్రీ బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అన్నదాన కమిటీ

నవతెలంగాణ - జవహర్ నగర్

అన్నదానం మహాదానమని, అమావాస్య రోజు అన్నదానం చేయడం పితృదేవతల్ని స్మరించడం లాంటిదని, శ్రీబాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అన్నదాన కమిటీ సభ్యులు అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ ఎదురుగా శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ప్రతి అమావాస్య రోజు నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉన్నదని, యాచకులకు, అన్నార్తులకు, ఆహారాన్ని వడ్డించడం వారి ఆకలిని తీర్చడం విశిష్టమైన సేవ లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాస్, సాయికుమార్, వెంకట నరసయ్య, వెంకటేశం, బాలమహేష్ గుప్తా, సిద్దులు యాదవ్, సోమయ్య గౌడ్, వెంకటయ్య యాదవ్, మురళి, కిరణ్ కుమార్, వెంకటేష్, గణేష్, కనకయ్య గౌడ్, దశరథ్ గౌడ్, బూడిద నరేందర్, గౌరీ శంకర్ గుప్తా, కృష్ణ, రాజ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, అల్వాల్ నాగరాజు, జ్ఞానేశ్వర్ గౌడ్, మద్దోజు నరేష్ చారి, జడల కృష్ణ, మంద రాజు, పాల్గొన్నారు.



స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్‌లో బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ శానిటేషన్ సిబ్బందితో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చెత్తను స్వచ్ఛ ఆటో లలో వేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓహెచ్ మంజుల, బాలమణి, నాగరాజ్, వాకర్స్ క్లబ్ చారీ, స్పైడర్ శ్రీనివాస్, శ్రీనివాస్, విశాల్, మురళి తదితరులు పాల్గొన్నారు. - నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రోడ్ల విస్తరణపై రీ సర్వే చేయండి

- చర్లపల్లి టెర్మినల్ వెనుక వైపు మూడు రోడ్లను అభివృద్ధి చేయాలని
- మహాలక్ష్మీ నగర్ కాలనీ వాసుల డిమాండ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఉత్తరం వైపున రోడ్డు విస్తరణపై రీసర్వే చేయాలని మహాలక్ష్మీ నగర్ కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ నిర్ణయం సరికాదని, ప్రయాణీకుల భవిష్యత్ అవసరాలని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని తెలిపారు. కాలనీ మధ్యలో ఉన్న రోడ్డు విస్తరణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా మహాలక్ష్మి నగర్ కాలనీ వాసులు రైల్వే స్టేషన్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రస్తుత 30 ఫీట్ల రోడ్డును 80 ఫీట్లుగా విస్తరించడం వలన ఇండ్లు కోల్పోయి వీధిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నేతలు శ్రీనివాస రావు, శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్ 9వ ప్లాటు ఫారానికి దారితీసే అన్ని రోడ్లను అభివృద్ధి చేయాలని, ఒకే రోడ్డును విస్తరిస్తే ప్రయాణీకులకు ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. కాలనీలోని 40 ఫీట్ల రోడ్డుకు అనుసంధానంగా 100 ఫీట్ల హెచ్‌సీఎల్ రోడ్డు, బస్టాండ్ వంటి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగకరంగా ఖాళీ స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. మింట్ కాలనీలోని 40 ఫీట్ల రోడ్డు, మహాలక్ష్మీ నగర్‌లోని 40 ఫీట్ల రోడ్డు నేరుగా రైల్వే టెర్మినల్లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. వాటిని అభివృద్ధి పరచడం వల్ల ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. టెర్మినల్ ప్లాటు ఫారానికి ఆనుకొని ఉన్న హిందుస్థాన్ కేబుల్స్ 100 ఫీట్ల రోడ్డును అందుబాటులోకి తెస్తే తమ ఇండ్లు కోల్పోయే పరిస్థితి ఉండదని చెప్పారు. టెర్మినల్‌కు దక్షిణం వైపున (ముందు వైపు) 3 రోడ్లను అందుబాటులోకి తీసుకొచ్చిన విధంగానే, వెనక వైపు కూడా మింట్ కాలనీ, మహాలక్ష్మీ కాలనీలోని 4 రోడ్లను వినియోగించుకుంటే భవిష్యత్తులో ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు.ఈ విషయమై ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర అధికారులతో పాటు రైల్వే శాఖ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని తెలిపారు. కానీ వారి నుంచి స్పందన కరువైందని చెప్పారు. ఈ విషయంలో సీఎం చొరవ తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీ వాసులు మురళీధర్, అశోక్, హరినాథ్, నాగేశ్వర్ రావు, ఫణి, జాన్, ప్రేమ్ సాగర్, జ్యోతి కుమార్, నీరజ, అన్నపూర్ణ, పద్మావతి, మాధురి, మమత తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ నిషేధం : సీపీ సుధీర్‌బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో/నేరేడ్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 1 లక్ష జరిమానా ఉంటుందని, ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని, ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీ అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన బాలికల సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని సుచిత్ర అకాడమీ, సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించిన 'బాలికల సీబీఎస్ఈ క్లస్టర్-4 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2024' ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఒలింపిక్ పతక విజేతల కోచ్ రమేష్ నాగపురి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించారు. ఈ చాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించారు. అండర్-14 విభాగంలో 20 పాఠశాలల నుంచి 75 మంది విద్యార్థులు, అండర్-17 విభాగంలో 15 పాఠశాలల నుంచి 41 మంది విద్యార్థులు, అండర్-19 విభాగంలో 6 పాఠశాలల నుంచి 21 మంది విద్యార్థులు మొత్తం 3 విభాగాల్లో ఈ పోటీల్లో దాదాపు 45 పాఠశాలల నుంచి 137 మంది విద్యార్థులు పోటీ పడ్డారు.

విజేతలు వీరే..

అండర్-14 బాలికల విభాగంలో సైనికపురి భవన్స్ శ్రీరామకృష్ణ విద్యాలయం, అండర్-17లో శేరిలింగంపల్లి విద్యాంజలి ఉన్నత పాఠశాల, అండర్-19 విభాగంలో బొల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్ విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా యువ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి ఈ పోటీలు నిర్వహించామని సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీ సహ వ్యవస్థాపకులు ప్రదీప్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్, కామన్ - వెల్త్ గేమ్స్ పురుషుల సింగిల్స్ గోల్డ్ మెడలిస్ట్ ముహమ్మద్ హఫీజ్ బిన్ హషీమ్, ప్రఖ్యాత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జీవనీ దీప్తి, సుచిత్ర అకాడమీ ప్రిన్సిపాల్ దీపా కపూర్, అథ్లెటిక్స్‌లో ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఒలంపిక్ పతాక విజేతల కోచ్ రమేష్ నాగపూరి, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి..బాధితులకు అండగా ఉంటా



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్, రామంతాపూర్, మూసీ బాధితులు అధైర్య పడకండి, ఆందోళన చెందకండి, హైడ్రా పేరుతో ఎవరైనా వస్తే, మీకు అండగా నేనుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాధితులకు భరోసానిచ్చారు. బుధవారం రామంతపూర్ డివిజన్‌లోని కేసీఆర్ నగర్, బాలకృష్ణ నగర్, మూసీ పరివాహక ప్రాంతాలలో బీఆర్ఎస్ నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా మూసీ బాధితుల ఇండ్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తరఫున బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆరే అన్నారు. ఒక్క ఫోన్ చేస్తే చాలు మేమంతా వస్తామని, మీకు అండగా నిలబడతామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు, బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బాబు యాదవ్, జహంగీర్, నరసింహ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, చాంద్ పాషా, సురం శంకర్, స్వామీ, నరేష్ ,మనీష్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి, సాగర్, మహేందర్, సంధ్య , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇందిరా నగర్ కార్యదర్శిగా బాలయ్య



నవతెలంగాణ-ఉప్పల్

సీపీఐ(ఎం) రామంతపూర్ డివిజన్‌లోని ఇందిరానగర్ శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ మహాసభకు సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. వినోద, ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జి. వెంకన్న హాజరయ్యారు. అనంతరం ఇందిరానగర్ శాఖ కార్యదర్శిగా బాలయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. సమస్త సమస్యల పరిష్కారానికి మూలం కమ్యూనిజం మాత్రమే అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం చూపడంలో ముందుండి పోరాటాలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో రామంతపూర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ ప్రణాళిక రూపొందించుకుందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నాయకులు చార్లెస్ చలపతిరావు, రామాంజనేయులు, శ్రీనివాస్, ఉప్పల్, సర్కిల్ కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మౌలాలి డివిజన్‌లోని గీతా నగర్‌లో శానిటేషన్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు, యూట్యూబ్ స్టార్ లావణ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ఉన్న తృప్తి దేనిలో దొరకదన్నారు. స్టడీ టూర్‌లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరానికి ఏడుసార్లు క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు ఎలా వచ్చిందో, దానికి వాళ్ల చేసిన కృషి, ప్రజల భాగస్వామ్యం గురించి వివరించారు. ఇండోర్ ప్రజలకు ఆరు రకాల వేస్ట్ అంటే ఏమిటో తెలుసునని, వ్యర్థాలను ఆరు రకాలుగా విభజించి ఉదయం ఆరు గంటల నుంచి పన్నెండు వరకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి ఇస్తారని తెలిపారు. దీని ద్వారా రోడ్లపై చెత్త ఉండదని పేర్కొన్నారు. సేకరించిన చెత్తను ఏ విధంగా బయో చెత్త, డ్రై చెత్త అనే విభజించి, బయో చెత్త నుంచి సీఎన్జీ గ్యాస్ తయారు చేస్తారని, ఆ గ్యాస్‌తో ఇండోర్ సిటీలో 5 వందల బస్సులు నడుపుతున్నారని వివరించారు. జీవ వ్యర్థాలను వేరు చేసి దాని నుండి గ్యాస్ తయారు చేసి ఆ తర్వాత ఏర్పడిన లిక్విడ్ సాలిడ్ నుంచి మొక్కలకు నీరు, ఎరువు అందించే ప్రతిపాదనను జీహెచ్ఎంసీ ఆలోచించాలని కోరారు.

సామాజిక సమనత్వమే కేవీపీఎస్ ఆశయం

కేవీపీఎస్ మండలాధ్యక్షురాలు మహేశ్వరి

అన్నోజిగూడలో జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-ఘట్కేసర్

సామాజిక సమానత్వమే కేవీపీఎస్ ఆశయం అని, కులాల పేరిట మనుషులు చీల్చి సాటి మనిషిని మనిషిగా చూడకుండా వివక్ష పాటిస్తున్న తరుణంలో 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఆవిర్భవించిందని సంఘం మండలాధ్యక్షురాలు చిలకమారి మహేశ్వరి అన్నారు. బుధవారం కేవీపీఎస్ 26వ వసంతాల ఆవిర్భావ వేడుకల సందర్భంగా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అనోజిగూడ రాజీవ్ గృహకల్పలో కేవీపీఎస్ జెండాను ఎగురవేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాకవసరంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్షపై వందలాది గ్రామాల్లో వేలాది కార్యకర్తలతో సర్వేలు నిర్వహించి 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పుల్లయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కేవీపీఎస్‌కు ఉందన్నారు. 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయిపునకు చట్టం చేయాలని పోరాటం చేశామన్నారు. ఆ పోరాటల ఫలితంగా 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ఏర్పడిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నా రు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటుతున్నా నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష కొనసాగుతుందన్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. సామాజిక సమానత్వం కోసం అందరూ కృషి చ లని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతల యాదయ్య, కేవీపీఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్. సబిత, స్వప్న, గౌరీ, సరళ, రేణుక, సిహెచ్ అరుణ, పార్వతమ్మ, భారతమ్మ, నాగమణి, అలివేల, సునీత వాణి, జోత్స్న, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాయిబాబా ఆలయ నిర్మాణ పనులు





- రూ.30 లక్షల సొంత నిధులతో పనులు చేయిస్తున్న జీ.వెంకటరమణరెడ్డి
- దాతలు, గ్రామస్తులు విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో సాయిబాబా ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లుగా ఆలయ చైర్మెన్ జీ.వెంకటరమణారెడ్డి (నాని) తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పూడూరు గ్రామ సర్పంచ్‌గా పని చేసిన తన తండ్రి జీ.భాస్కర్ రెడ్డి పరుపులబండ వద్ద చిన్నపాటి సాయిబాబా ఆలయాన్ని నిర్మించారని గుర్తు చేశారు. తన తండ్రి నిర్మించిన ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం మంజూరు చేసిన 1500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో ఆలయ పున:నిర్మాణ పనులు గతేడాది 26డిసెంబర్ రోజు భూమి పూజతో ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రూ.5లక్షలు, గ్రామానికి చెందిన మరికొంతమంది ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. గ్రామస్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి అవరోధాలు లేకుండా అద్భుతమైన డిజైన్లతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామ పురోహితుడు కాలగ వెంకట్ శర్మ పర్యవేక్షణలో వారి సూచనలు సలహాలు తీసుకుంటూ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. దాదాపుగా 80శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మేలు రకమైన పాలరాతితో చేసిన సాయిబాబా, వినాయకుడు, దత్తాత్రేయ విగ్రహాలను ప్రతిష్టించి వీలైనంత తొందరగా ఆలయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

గుండ్లపోచంపల్లిలో భగ్గుమన్న రాజకీయ విభేదాలు

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొనని కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు
- మూడు పార్టీల మధ్య శిలాఫలకం చిచ్చు
- కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల పేర్లు పెట్టకపోవడంపై వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్ మండిపాటు





నవతెలంగాణ-మేడ్చల్

మహాత్మా గాంధీ జయంతి సాక్షిగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య రాజకీయ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీనికి ఇటీవల మున్సిపల్ ఆఫీస్ ముందు ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి వేసిన శిలాఫలకం కారణమైంది. ఈ శిలాఫలకంపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల పేర్లు మాత్రమే పెట్టి కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల పేర్లను పెట్టకపోవడంపై మూడు పార్టీల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. ఇంతకాలం లోలోపల అంతర్గతంగా ఉన్న ఈ విభేదాలు గాంధీ జయంతి సందర్భంగా విభేదాలు బహిర్గతమయ్యాయి. గాంధీ జయంతి వేడుకలకు హాజరుకావాలని కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లకు ఆహ్వానాలు అందినప్పటికీ వారు గైరాజరయ్యారు. శిలాఫలకంపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల పేర్లు పెట్టుకొని కాంగ్రెస్ కౌన్సిలర్ల పేర్లు పెట్టకపోవడం మమ్మల్ని అవమానపరచడమేనని పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్ వాపోయారు. కాగా శిలాఫలకంపై మున్సిపల్ వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్ పేరును సైతం పెట్టకపోవడం శోచనీయమని ఆవేదన వెలిబుచ్చారు. తాను కాంగ్రెస్ కౌన్సిలర్ కావడం వల్లే శిలాఫలకంపై పేరు పెట్టలేదని విమర్శించారు. మేము సైతం ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రతినిధుల మేనని, ఇలా అవమానపచ్చడం సరైన విధానం కాదన్నారు. కాగా గతంలో మున్సిపల్ ఆఫీస్ ముందు గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసే సమయంలో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు వ్యతిరేకించారని, అందుకే ఇప్పుడు శిలాఫలకంపై వారి పేర్లను పెట్టలేదని బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్ సమాధానం ఇచ్చారు. వ్యతిరేకిచ్చిన వారి పేర్లు ఇప్పుడు శిలాఫలకంపైన పెడితే ఎలాంటి స్పందన వస్తుందోనన్న భయంతో వారి పేర్లను పెట్టలేదన్నారు. ప్రస్తుతం ఈ వివాదం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హాట్ టాపిక్ మారింది.



మల్కాజిగిరి ఆనందబాగ్‌లోని రైల్వే ట్రాక్ పక్కన గల సాయి బాబా టెంపుల్ దగ్గర అనుమానాస్పదంగా ఒక వ్యక్తి ఉన్నాడని స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ ఉపేందర్ సిబ్బందితో కలిసి అతడిని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌కు తెచ్చారు. అతడిని ఈస్ట్ ఆనంద్ బాగ్‌కు చెందిన బుడుమురి వెంకట రాజు (19) గుర్తించి అతడి వద్ద పచ్చి గంజాయి కొమ్మలు, అతడు పెంచిన రెండు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అతడిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా.. గాంధీ పటానికి సీపీఐ నాయకులు జి.కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మనోచారి, శ్రీశ్రీ నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి నారాయణ చంద్రమ్మ.. నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ 118 భరత్ నగర్ కాలనీలో కొన్ని సంవత్సరాల నుంచి గాంధీ విగ్రహం స్థాపించడానికి కొన్ని అనురాగ కారణాలవల్ల ఆటంకాలు కలిగాయి. ఈ సంవత్సరంలో గాంధీ జయంతి సందర్భంగా నాగిరెడ్డి అధ్యక్షతలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సునీత మహేందర్ రెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ వైస్ చైర్మెన్ లక్ష్మణ్ గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్ప రెడ్డి నల్ల పోచమ్మ మాజీ కౌన్సిలర్లు డివిజన్ ప్రెసిడెంట్లు బ్లాక్ ప్రెసిడెంట్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. కాలనీ నాయకులు వచ్చిన వారికి వెంటనే అల్పాహారము ఏర్పాటు చేశారు. నవతెలంగాణ-బాలానగర్

పర్యవేక్షణ పెరిగేనా..?

- 11మంది ఇన్‌చార్జి ఎంఈవోలను నియమించిన విద్యాశాఖ
- ఇప్పటికే ఇద్దరు ఇన్‌చార్జిలు, ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓల కొనసాగింపు
- పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు నిరాశజనకంగానే ఉంటున్నాయి. అరకొర ఉపాధ్యాయులు ఉండటం, పాఠశాలల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు ఇబ్బంది పడేవారు. ఈ క్రమంలో నూతన ప్రభుత్వం జిల్లాలో 13 మంది ఇన్‌చార్జి విద్యాధికారులను నియమించింది. పాఠశాలలపై పర్యవేక్షణ పెరిగితే 'పది' ఉత్తీర్ణత మరింత పెరిగే అవకాశం ఉంది.

13 మంది ఇన్‌చార్జి ఎంఈవోలు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 505 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 2024-25 విద్యా సంవత్సరంలో దాదాపు 90వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో జిల్లాలోని రెండు మండలాలకు మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉండేవారు. ఇన్‌చార్జిలతో కలిపి నలుగురు మాత్రమే విద్యాధికారులు ఉండేవారు. వీరు ఒక్కరు రెండు, మూడు మండలాల బాధ్యతలను నిర్వర్తించే వారు. అనంతరం ఉన్న ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓలు పదవీ విరమణ చేయడంతో ప్రభుత్వం మరో ఇద్దరు ప్రధానోపాధ్యాయులను ఇన్‌చార్జి ఎంఈఓలుగా నియమించింది. దీంతో పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ కుంటుపడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉన్నత పాఠశాలల్లోని 11 మంది సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జి ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. ఇటీవలే మరో ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓలు వచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 15 మండలాలకు గాను 13 మంది ఇన్‌చార్జి, ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. అల్వాల్ మండలానికి జ్యోతిరెడ్డిని ఎంఈఓగా నియమించగా.. బాచుపల్లికి ఎంవీవీ రామకృష్ణ, దుండిగల్-గండిమైసమ్మకు జె.కృష్ణ, ఘట్‌కేసర్‌కు వి.శ్రీధర్, కాప్రాకు జి.బాపురెడ్డి, కీసరకు జి.శశిధర్, కూకట్‌పల్లికి వి.కృష్ణ, మల్కాజిగిరికి ఎ.సురేష్, మేడ్చల్‌కు ఎ.రంగాచారి, మేడిపల్లికి జి.శ్రీనివాస్‌రెడ్డి, మూడుచింతలపల్లికి ఎ.భాగ్యమణి, కుత్బుల్లాపూర్‌కు ఎస్ఎస్.కుమారి, శామీర్‌పేటకు జె.వసంతకుమారి విద్యాధికారిగా నియమితులయ్యారు.

సమయానికి వస్తారా..?

ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కొందరు స్కూళ్లకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలున్నాయి. మరికొందరు సమయపాలన పాటించకుండా నచ్చిన సమయానికి వస్తారనే అపవాదు సైతం ఉంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లకుండా డుమ్మా కొడుతున్నట్టు సైతం సమాచారం ఉంది. ఇలాంటి ఆరోపణల నేపథ్యంలోనే గత ప్రభుత్వం 2023 జూన్‌లో అన్ని స్కూల్స్‌లో బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం రెండుసార్లు బయోమెట్రిక్ హాజరు వేసేవాళ్లు. 2022-23 విద్యా సంవత్సరం తర్వాత ఈ విధానాన్ని తొలగించారు. నూతనంగా ఎంఈవోలను నియమించిన నేపథ్యంలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యూనియన్ నాయకులు కోరుతున్నారు.

'పది'లో అరకొర ఫలితాలే..

పదో తరగతి ఫలితాల్లో జిల్లాకు ఆశించిన ఫలితాలు రావడం లేదు. 2023-24 విద్యా సంవత్సరంలో 89.61శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 27వ స్థానంలో నిలిచింది. ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లోని 46,736 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా.. 41,879 మంది విద్యార్థులు పాసయ్యారు. ఈ నేపథ్యంలో పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యా వ్యవస్థ గాడి తప్పిందనే విమర్శలు వచ్చాయి. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులతో జిల్లాలో ఎస్జీటీలు నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు పొందారు. ఫలితంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో భారీగా ఖాళీలు ఏర్పడ్డాయి. డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తయితే మరికొన్ని పోస్టులు భర్తీ కానున్నాయి. ఈ నేపథ్యంలో నూతన ఇన్‌చార్జి ఎంఈఓలు సక్రమంగా పర్యవేక్షణ చేసి మెరుగైనా ఫలితాలు సాధిస్తారో..? లేదో..? వేచి చూడాలి మరీ..!

గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం రావాలి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం రావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘ భవనంలో సభ్యులు ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు, గుట్ట వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పార్శి ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మెన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, పలువురు రాజకీయ ప్రముఖులు జెకె.శేఖర్ యాదవ్, వి.కృష్ణగౌడ్, సయ్యద్ రషీద్‌లు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైశ్య సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. సుమారు 35 మంది యువకులు రక్తదానం చేశారు. గాంధీ జయంతి రోజున ఇటువంటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన సభ్యులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, కార్పొరేటర్ కే.జగన్‌లు అభినందించారు. ప్రేమ, సత్యం, అహింస అనే మూడు ఆయుధాల ద్వారా ఎదుటివారి ప్రేమను ఎలా పొందవచ్చో ప్రపంచానికి చాటి చెప్పిన అహింస వాది మహాత్మా గాంధీ అని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో గాంధీజీ చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వైశ్య సంఘం ప్రతినిధులు యస్.కృష్ణమూర్తి గుప్తా, గోలి రాజయ్య గుప్తా, డి.అన్నయ్య గుప్తా, గున్న కిషన్ గుప్తా, యూత్ విభాగ్ అధ్యక్షులు పబ్బ నరేష్, కార్యదర్శి పూర్ణచందర్, కోశాధికారి రవికాంత్, మహిళా విభాగం అధ్యక్షురాలు కే.జయశ్రీ, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సిహెచ్.భాస్కర్ రెడ్డి, కే.శ్రీ రామరాజు, ఎస్.నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



- పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని, వివేకానందనగర్ కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం, సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భజలాలు పెంచడమే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 02 నుంచి డిసెంబర్ 31 వరకు 90 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా.. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జలమండలి జీఎం ప్రభాకర్, జలమండలి అధికారులతో కలిసి జెండా ఊపి వాహనాలను ఆరెకపూడిగాంధీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కాలనీ వారు సద్వినియోగం చేసుకోవాలని, అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కాలనీలలో నెలకొన్న డ్రయినేజీ సమస్యను పరిష్కరించడానికి, బకెట్ క్లినింగ్ చేపట్టి, మ్యాన్ హెూల్ నుంచి ప్రతి మ్యాన్ హెూల్ వరకు, బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్‌లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించడం.. డ్రయినేజీ నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని ఆయన తెలియచేసారు. ఎక్కడ డ్రయినేజీ సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో... కాలనీలలో ప్రథమ ప్రాధాన్యతగా బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని జల మండలి అధికారులకు తెలియజేశారు. స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దుతామన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. కార్పొరేటర్ దృష్టికి గానీ, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన తెలియచేసారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవలని, వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. భావి తరాలకు మంచి నీటి కొరత రాకుండా చూడలంటే ఇప్పటి నుంచి వర్షపు నీటిని పొదుపుగా ఒడిసిపట్టుకోవాలని, ఇంకుడు గుంతలు తప్పనిసరి.. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాలని పీఏసీ చైర్మెన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ప్రశాంతి, ఝూన్సీ, సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాలలో దసరా ఉత్సాహలో భాగంగా.. బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలతో, ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి , సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో హెూరెత్తించారు. సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయునులు ఆడి పాడారు. బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని విద్యార్థులకు చదువు , మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ డి.రాందాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, నేటితరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలసిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. విద్యార్థులకు ముందస్తు దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ స్వయంగా బతుకమ్మను ఎత్తుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు



- వివేకానంద విద్యా మందిర్ హైస్కూలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని వి.వి.హెచ్.ఎస్ ప్రిన్సిపల్ మండవ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం,130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని 'వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్'లో సద్దుల బతుకమ్మ, రావణసూరిని దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సొంతంగా సేకరించి తెచ్చుకున్న వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి తయారు చేసుకొని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఉయ్యాల పాటలతో నృత్యాలతు ఆడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆట పాటలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ..సద్దుల బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను, నవరాత్రుల యొక్క గొప్పతనాన్ని విషయకరించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు చదువు, మానసిక ఉల్లాసంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయా లనే ఉద్దేశంతో.. పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం చెడుపై మంచిని గెలిపించుట కొరకు రావణసూరిని దహన కార్యక్రమం చేసారు. అంతేకాకుండా దసరా పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని దుర్గ మాత ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం. సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఫ్లోర్ ఇన్‌చార్జి పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ సేవలు చిరస్మరణీయం




- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాంధీజీ మన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీ లక్ష్మీ గణపతి, భువనేశ్వర సహిత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మెన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో.. గుట్ట చివరి బస్ స్టాప్‌లో గల గాంధీజీ విగ్రహానికి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు యాద నరేంద్ర గుప్తా మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గం మనకు శాంతి, సమన్వయం, సమాజ సేవకు ప్రేరణనివ్వాలని, మనలో ప్రతి ఒక్కరు సత్యం, ధైర్యం, అహింసా ప్రాతిపదికతో ముందుకు సాగుదాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో పేద ప్రజలకు వైశ్య సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఉప్పల రమేష్ గుప్తా, నేతి శంకర్ గుప్తా, సిహెచ్.లక్ష్మణరావుగుప్తా, గంజి స్వామి గుప్తా, లక్ష్మీనరసయ్య గుప్తా, ఎస్.కృష్ణమూర్తి గుప్తా, పులిగిళ్ళ నరసింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకులపై కబ్జాదారులు దాడి..!



- బాలానగర్ పోలీసులకు పిర్యాదు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధి ఇందిరానగర్ బస్తీలో కబ్జాలను పరిశీలించేందుకు వెళ్లిన దళిత నాయకులపై కబ్జాదారులు దాడికి పాల్పడ్డారు. ఇక్కడి దళితుల స్మశాన వాటికను కొంతమంది తొలగించి ఆక్రమణకు పాల్పడ్డారు. స్థానికులు గత కొంతకాలంగా అధికారులతో పాటు వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులను కలిసి పరిస్థితిని తెలియజేశారు. ఇదే విషయమై పరిశీలించేందుకు మాదిగ దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ మాదిగ, నాయకులు సంజీవరావు, మోజెస్, యాదగిరిలతోపాటు స్థానిక యువకులు వెళ్లారు. విషయం తెలుసుకున్న కబ్జాదారులు మధు గౌడ్, దేవయ్య, అజీజ్, అంజాద్‌లు మరి కొంతమందితో కలిసి దాడికి పాల్పడినట్లు సదర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాదిగ మాట్లాడుతూ సర్వే నంబర్ 252 ఐడిపిఎల్‌కు చెందిన భూమి అన్నారు. ఇక్కడ 24 ఎకరాల పై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కన్ను పడిందని ఆరోపించారు. దీంతో ఇది ఓ వర్గానికి చెందిన ఆస్తిగా పేర్కొంటూ.. సమాధులను, కొంతమంది ఇండ్లను తొలగించి.. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, లోపల ప్లాట్లు చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. దొంగ రిజిస్ట్రేషన్లు కూడా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. 252 సర్వే నంబర్ ఓ వర్గానిది అయితే ఇందిరానగర్ బస్తీ కూడా అదే సర్వే నెంబర్‌లో ఉందని, సగం మాత్రమే ఆ వర్గానిది ఎలా అవుతుందని ప్రశ్నించారు. రూ.10 లక్షల ఒక ప్లాట్ చొప్పున విక్రయిస్తున్నారని తెలిపారు. భూ ఆక్రమణకు పాల్పడడంతో పాటు, పరిశీలించేందుకు వెళ్లిన తమపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు, మీడియా సమక్షంలోనే ఈ దాడి జరిగిందన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అరాచకం మితిమీరి పోయిందన్నారు. తప్పకుండా 24 ఎకరాల భూమిని కాపాడే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇదిరానగర్‌లో నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు. దాడి విషయమై బాలానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట వార్డు పరిధిలోబుధవారం వీధి కుక్క ఒక బాబును కరవడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు వెంటనే స్పందించి.. బ్లూ కాస్ సొసైటీ వారిని పిలిపించి ఆ ఏరియాలో ఉన్నటువంటి అన్ని కుక్కలను దగ్గరుండి పట్టించడం జరిగింది. ఆ కుక్కలకు పిల్లలు పుట్టకుండా స్టెరిలైజేషన్ చేయటం, యాంటీ రేబిస్ టీకా వేయించడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలో, వీధి కుక్కలు ఎక్కడన్నా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇబ్బంది కలిగించినట్లయితే వెంటనే మా మున్సిపల్ నెంబర్‌కు 9542715377, 9030095839, ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన ఎడల వెంటనే వాటిని తీసుకెళ్లి బ్లూ క్రాస్ సొసైటీ కి అప్పగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా కుక్క కరిచిన బాబుని మున్సిపల్ కమిషనర్ పరామర్శించారు. కుక్కలు ఆహారము మంచినీరు అందని యెడల వింతగా ప్రవర్తిస్తాయని, కావున జంతు ప్రేమికులు ఎవరైనా వాటికి ఆహారం అందించాలంటే జనసంచారం లేని ప్రదేశంలో ముఖ్యంగా చిన్నపిల్లలు తిరగని ప్లేసులలో వాటికి ఆహారము మంచినీళ్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతము అన్ని స్కూళ్లలో పిల్లలకు వీధి కుక్కల పైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

విచ్చలవిడిగా భూకబ్జాలు..



- చోద్యం చూస్తున్న దుండిగల్ రెవిన్యూ అధికారులు

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల పరిధిలోని పలు బస్తీలలో గల ప్రభుత్వభూమిలో కబ్జాలకు గురిఅవుతున్న మండల తహసీల్దార్ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులే విస్మయం చెందుచున్నారు. గతం నుంచే దుండిగల్ మండలంలో పలు చోట్ల తప్పడు ధ్రువీకరణ పత్రాలు, ఫోటో కాపీలతో పట్టా ఉందని, లేదా కోర్ట్ కాపీ ఉన్నదంటూ.. కేవలం రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని రిసీవ్ కాపీ స్టాంప్ వేసుకొని మాది పాత రూమ్ ఉన్నదని కొత్తగా కట్టుకునేందుకు పెట్టామని ఏదో రకంగా అధికారులను మభ్యపెట్టి కబ్జాలకు పాల్పడుతు అక్రమ రూమ్ నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శలు ఉన్నాయి అలాగే 120 సర్వే నెంబర్‌లో గతంలో టీచర్స్ కాలనీ పేరుతో అక్రమ వెంచర్ చెబట్టుతే కూల్చి వేసిన అధికారులు, మరల నిర్మాణాలు జరుగుచున్న క్రింది స్థాయి సిబ్బంది తో అక్కడ ఏమి జరుగడం లేదంటు చెబుతున్నారు. 120లోని సైదప్ప బస్తీలో గతంలో పలువురు కబ్జాలకు పాల్పడితే వెంటనే చర్యలు చేపట్టి కూల్చి వేసిన పరిస్థితి.. ఇప్పుడికి అక్రమ నిర్మాణం వేస్ట్ మెటీరియల్ అలాగే ఉన్నాయి. సదరు అక్రమ కబ్జాదారుడు అదే వ్యక్తి ఆస్థలం దాని పక్కనే మరొక ఇటీవల రూమ్ నిర్మాణం చేపెట్టిన విషయం తహసీల్దార్‌తో సహా అర్ఐ అధికారులకు తెలిసిన చర్యలు మాత్రం చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కబ్జాదారుడు అధికారులకు ఛాలెంజ్ విసురుతూ దర్జాగా రూమ్ నిర్మాణం చేపట్టి వారం రోజులు అవుతున్న, తహసీల్దా ర్‌కు పలువురు దృష్టికి తీసుకువచ్చిన చర్యలు తీసుకుంటామంటూ దాటవేత ధోరణి అవాలంభిస్తున్నారు. మరో చోట అదే సర్వేలో మరో వ్యక్తి అక్రమ భూ కబ్జాచేసి ఇప్పడికే రూమ్ నిర్మాణం చేపట్టాడు. దానికి చర్యలు శూన్యం.. అలాగే ఎప్పడికప్పుడు కబ్జా దారులు కొత్త కొత్తగా సాంకేతిక పరిగ్యాణం పెంపొందుచున్నారనాడానికి ఎన్నో ఉపాయలతో కొత్త ట్రెండ్ తీసుకొని వచ్చారు.

కంటైనర్‌తో కబ్జాలు..

సర్వే నెంబర్ 120/13 మజీద్ ఎదురుగా గల స్థలం మేడ్చల్ ప్రధాన రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా వరుసగా కంట్రైనర్‌లతో కబ్జాలు రోజు రోజుకు విస్తరిసున్నా మండలం రెవిన్యూ అధికారులు పట్టించు కోవడంలేదని విమర్శలు ఉన్నాయి. గతంలో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకున్న తహసీల్దార్ ఇప్పుడు మాత్రం విచ్చలవిడిగా జరుగుతున్నా తహసీల్దార్ మౌనందాల్చడం కొసమెరుపు..

దుండిగల్ తహసీల్దార్ డి.అబ్దుల్ మతిన్ వివరణ...

దుండిగల్ మండలం పరిధిలో ఇటీవల జరుగుతున్న అక్రమ నిర్మాణాల విషయం తన దృష్టికి వచ్చిందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న హైడ్రా పనుల్లో తాము సైతందూర ప్రాంతాలలో విధుల్లో పాల్గొంటున్నామని, కొంత సమయం వెచ్చించక పోవడంతోనే జరుగుతున్నాయని ఇకపై కబ్జాలపై చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 03, 2024 | www.navatelangana.com

బాపూజీకి ఎమ్మెల్యే ఘన నివాళులు



నవతెలంగాణ-ఓయూ

గాంధీజీ ఆశయాలు అన్ని సందర్భాల్లో అనుసరిచ దగినవని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధ వారం గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీ.ఆర్.ఎస్. నేతలు, క్యాంపు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలాను పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి పుష్పాంజలి ఘటించారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ - బంజారాహిల్స్

అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహానికి నివాళ్లు

నవతెలంగాణ-బేగంపేట్

అహింసాయుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ లోని ఎంజీ రోడ్డులో గల గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలను గాంధీ చైతన్యవంతులను చేసి పోరాటాన్ని నిర్వహించారని తెలిపారు. గాంధీ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్పొరేటర్ లు టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

చేనేతవృత్తిని కాపాడుకోవాలి

- పద్మశ్రీ అంజయ్య సలహాలు, సూచనలు తీసుకుంటాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..





నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేతవృత్తిని కాపాడుకోవాలని, పద్మశ్రీ అవార్డు గ్రహీత, చేనేతవృత్తి కోసం పాటుపడిన అంజయ్య సలహాలు, సూచనలు తీసుకొని చేనేతవస్త్ర పరిశ్రమను అభివృద్ధి పథంలో కొనసాగేలా కృషి చేస్తామని తెలంగాణా అగ్రికల్చరల్, హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం అమీర్ పేట కమ్మసంఘంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పెషల్ ఈవెంట్ ఎక్స్ పో పేరిట ఏర్పాటుచేసిన చేనేత వస్త్రప్రదర్శనను ఆయన ప్రారంభించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ..చేనేతవృత్తులు కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో చేనేతవస్త్రాలకు మార్కెటింగ్ అందించేలా కషి చేస్తామన్నారు. చేనేతకారుల ప్రోత్సహానికి ముందుకువచ్చిన మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి కషిని అభినందించారు.

దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన చేనేతకారుల సిల్క్ కాటన్ వస్త్రాలు ఎక్స్ పోలో ఉన్నాయని, ఈనెల 15వ తేదీ వరకూ ఈ చేనేత ప్రదర్శన వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫ్ ఆఫీస్ డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మసంఘం ఫౌండర్ సీవీరావు, స్టేట్ హ్యాం డ్లూమ్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేషమ్, శ్రీజన్ సిల్క్ ఇండస్ట్రీస్ ప్రతినిధి శివకు మార్, పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ టి.రమేష్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళ్లు



ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ , పీఎల్ శ్రీనివాస్. నవతెలంగాణ-బేగంపేట



బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద..



సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో..



చిలకలగూడలో టీడీపీ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-కంటోన్మెంట్

గాంధీ జయంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీకి పలువురు నివాళ్లర్పించారు. న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద గాంధీ చిత్రపటానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గాంధీ చూపిన సత్యం అహింసా బాటలో నడవాలని సూచించారు. అహింసా ఆయుధంగా ఆంగ్లేయులను గడగడ లాడించి మన దేశానికి స్వాత్యంత్రం సాదించించిన ఘనత మహాత్మ గాంధీకే దక్కిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆహింసా బాటలో నడవాలని కోరారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం సందర్భంగా బోయినపల్లి సర్కిల్ కార్యాలయం పరిధి లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి జంపన ప్రతాప్ సన్మానం చేశారు. ప్రభు కుమార్ గౌడ్, మాల్యాద్రి, సాయిబాబా యాదవ్, బండి శ్రీను, ముకేశ్, వరప్రసాద్, సిరాజ్, మౌల, షకీబ్, సత్యనారాయణ, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ : ఈశ్వర్ అల్లా ఒకరే అని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు గాంధీ అని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సికింద్రాబాద్ ఎంజీ రోడ్డు లో గల గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం నీలిమ మాట్లాడుతూ.. చీకట్లో అంధకారంలో బతుకుతున్న ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి, అహింస మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అన్నారు. మహిళలు, దళితులు, పీడిత వర్గాల ప్రజలకు వాయిస్ ఇచ్చిన వారు గాంధీ అన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడిచే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఇది ఓ ప్రత్యేకమైన రోజని తెలిపారు. నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలకలగూడలో బీజేపీ ఆధ్వర్యంలో

ఓయూ : టీడీపీ సీతాఫల్మండి డివిజన్ అధ్యకుడు జీవీ కృష్ణ ఆధ్వర్యంలో చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి గాంధీ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవిరాజు, పుప్పాల విజయ్ కుమార్, మహిళా నాయకురాలు శేషిరేఖ, ప్రసాదరావు, అలెగ్జాండర్, కొయ్యేటి శంకర్, రాపోలు సురేష్, బాలకృష్ణ, శ్రీకాంత్, పాల్గొన్నారు.

చిలకలగూడ గాంధీ విగ్రహం దగ్గర బాపూజీకి బీజేపీ నాయకులు మేకల సారంగపాణి నివాళ్లర్పించారు. డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరి,ఆకారం రమేష్, మద్యర్ల శ్యాంసుందర్, మలికంటి వీరన్న, ప్రభు గుప్తా, అనూష శివచనం బాబు, రమేష్, దేవుడు కుమార్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్, నరేష్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సికింద్రాబాద్ సీనియర్ నేత సుంకు రాం చందర్ బుధవారం బౌద్ధ నగర్ లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ



తిరుమల గిరి వంగపెల్లి గార్డెన్ బొల్లారంలో గాంధీ విగ్రహానికి కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కంటోన్మెంట్

సత్యం, అహింసా మార్గాలను అనుసరించాలి



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ మనికేశ్వర్ నగర్‌లో స్థానిక నాయకులు ఆహ్వానం మేరకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గాంధీ చూపించిన సత్యం, అహింసా మార్గాలను అనుసరించడం ఇప్పటికీ సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. యువతరం గాంధీజీ సిద్ధాంతాలను పాటించడం వల్ల దేశం శాంతియుతంగా, అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ , వి. లాజరస్, రవి, జి వెంకటేష్, కే నరసింహ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలు కొనసాగించాలి



- సీఐటీయూ నాయకులు అశోక్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మహాత్మా గాంధీ ఆశయాలు కొనసాగించాలని సీఐటీయూ నాయకులు అశోక్ అన్నారు. యూసుఫ్ గూడా లేబర్ అడ్డా వద్ద జూబ్లీహిల్స్ జోన్ సీఐటీయూ నాయకులు, స్థానిక కార్మికులతో కలిసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో దేశ ప్రజలందరినీ ఐక్యంగా నడిపి, బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి వెళ్లగొట్టి స్వాతంత్రం తీసుకువచ్చిన మహానుభావుడు గాంధీ అని కొనియాడారు. అర్ధరాత్రి మహిళలు రోడ్డుపై తిరిగినప్పుడే ,నిజమైన స్వాతంత్రం అందరికీ వచ్చినట్లు అని చెప్పిన గాంధీ కలలు ఇంకా నెరవేరలేదన్నారు. అలాగే గాంధీని చంపిన గాడ్సే భక్తులు ఈ దేశాన్ని పాలిస్తున్నారు కావున గాంధీ ఆశయాలు మరుగున పడిపోతావున్నాయని తెలిపారు. మతోన్మాద పార్టీలకు, వారి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు అందరూ కలిసి పోరాటాలు చేసి గాంధీ ఆశించిన స్వాతంత్ర ఫలాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై యాదగిరి ,ప్రసాద్ ,పుల్లయ్య, రమణ,తిరుపాలు ముత్తయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.



పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట

పారిశుధ్య నిర్వహణలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశంసించారు. బుధవారం సికింద్రాబాద్ లోని ఎంజీ రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్లు, చీర సుచిత్ర శ్రీకాంత్, కొంతం దీపిక, సరళ కలిసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం..

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

భూగర్భ జలాలను పెంచటమే ప్రధాన లక్ష్యంగా అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు చేపట్టనున్న బోరబండ డివిజన్‌లో సివరేజ్ పైప్ లైన్ లలో ఉన్న వ్యర్థాలను తొలగించటం, ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటం, వర్షం నీరు సులువుగా కాలవలనుండి వెళ్లిపోవడం ,రోడ్లపై నీరు పారకుండా చేసే 90 రోజుల ప్రత్యేక కార్యాచరణను బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, బుధవారం వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



బోరబండ డివిజన్‌లో స్వచ్ఛతపై అవగాహన

నవతెలంగాణ - జూబ్లీహిల్స్



బోరబండ లోని ఎన్.అర్.అర్ పురం నాలుగు, ఐదు వెల్ఫేర్ అధ్వర్యంలో స్వచ్చతా హీ సేవ " కార్యక్రమం నిర్వహిం చారు. గాంధీ చిత్రపటానికి నివాళ్లు అర్పించి మొక్క నాటి, స్వచ్ఛత పై అవగాహనా కల్పించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర, తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జి విజయ రావు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి కుష్బు, జిల్లా అధికారి విజయ్, యాదగిరి వెల్ఫేర్ ప్రెసిడెంట్, మొఘల్ ఐజాజ్ బేగ్, మొఘల్ ఖాసీం బేగ్, ఎండి .ఫరీదుద్దీన్, షైక్ సమీర్, అహ్మద్, జావేద్, అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

భాషాశాస్త్ర అంతర్జాతీయ వెబ్ నార్



నవతెలంగాణ-ఓయూ

భాషాశాస్త్ర విభాగం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, ఉస్మానియా యూనివర్సిటీ సెకండ్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ అక్విజిషన్‌పై (రెండవ,విదేశీ భాష సముపార్జన) భాషా శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వెబినార్ నిర్వహించారు. ఈ వెబ్‌నార్‌లో డాక్టర్ రాజీవ్ రంజన్, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్, లాంగ్వేజెస్ అండ్ కల్చర్స్, మిచిగాన్ స్టేట్ యూనివర్శిటీ (యూఎస్ఏ), భాషా బోధన కార్యక్రమాల రూపకల్పన, క్రాస్ కల్చరల్ అవగాహన, పాఠ్యాంశాల రూపకల్పన, మెటీరియల్ డెవలప్‌మెంట్, రెండవ, విదేశీ భాషా సముపార్జనకు సామాజిక-సాంస్కృతిక విధానాలు మొదలైన అంశాలపై యూఎస్ఎ మిచిగాన్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ రాజీవ్ ప్రసంగించారు. కార్యక్రమనికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ అండ్ వెబ్ నార్ కన్వీనర్ డాక్టర్ కె. సుశీల్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, డీన్ ప్రొఫెసర్ సయ్యదా తలత్ సుల్తానా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా. రామ్ షెపర్డ్ భీనవేణి,డా. కె. బాలు నాయక్ తో హెడ్ డా.సి.ఎస్ స్వాతి, విభాగం ప్రొపెసర్స్ ,పీహెచ్డీ విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వెబ్‌నార్‌లో 136 దేశాల నుంచి 1500 రిజిస్ట్రేషన్‌లు వచ్చాయని, 800 మంది సభ్యులు జూమ్ యూట్యూబ్‌లో లింక్ ద్వారా పాల్గొన్నారని

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రీలకు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, పండిత్ లాల్ బహదూర్ శాస్త్రీ జన్మదిన సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్రం సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం గృహకల్ప కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపూజీ చూపిన అహింస బాటలో భారతదేశం అన్నిరంగంలో ముందుకు దూసుకెళ్తుందని, జీవితంలో అహింసా మార్గం ఒకటే విజయకేతనం చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సహ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు బాలరాజు, ఉమర్‌ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శాస్త్ర, నరేష్ కుమార్, ఖాలీద్ అహ్మద్, ముహమ్మద్ జహంగీర్ అలీ, ముహమ్మద్ వహీద్, ఇతరులు నాయకులు పాల్గొన్నారు.



జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి ఆదేశాలతో జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలను సైదాబాద్ జోన్‌లోని మలక్‌పేట్‌లోని దాన్ హై స్కూల్‌లో డీఎస్‌వో సి. ధర్మేందర్ రావ్ నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని మొత్తం 64 మంది విద్యార్థులు పాల్గొనగా.. నృపతుంగ హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో, దాన్ హై స్కూల్ మలక్ పేట్ సైదాబాద్ జోన్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. నృపతుంగ హై స్కూల్ విద్యార్థులు ఎస్సీఈఆర్టీ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని డీఎస్‌వో తెలిపారు. ఈ పోటీల్లో దాన్ హై స్కూల్ కరెస్పాండంట్ ఫజ్ల్ ఉర్ రెహమాన్ ఖురం, స్కూల్ ప్రిన్సిపల్ వసి ఉర్ రెహమాన్ పాల్గొని నృపతుంగ స్కూల్ విజేతలు మనోజ్, సిద్దేశ్, సలోని, భవ్య శ్రీ, అంకిత, శివలీల, సాహితీ, నక్షత్రలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మణిదీప్(డైరెక్టర్), సచిన్ (స్క్రిప్ట్ రైటర్) పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

'మ్యానిఫెస్టో అమలు చేసి ఆర్థికంగా ఆదుకోండి'

నవతెలంగాణ-ఓయూ



పార్ట్ టైం లెక్చరర్ల కార్యాచరణ అమలులో భాగంగా టీజీ ఆప్ట ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు, అనసూయ సీతక్కను కలిసి పార్ట్ టైంటీచర్ల సమస్యలు వివరించారు. మంత్రులు ఇద్దరూ స్పందిస్తూ తమ పార్టీ మ్యానిఫెస్టో అంశాలపై తప్పనిసరిగా త్వరలో అమలు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆప్ట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం. నాగేంద్రం, గౌరవ అధ్యక్షులు డా రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ఎం కుమార స్వామి,డా.పి. శ్రీ లక్ష్మీ రెడ్డి,డా. మంచాల. లింగస్వామి, డా కంచి రాజేష్, డా.భిక్షపతి, డా. శ్రీనివాస్, డా కొండలల్ డా.శంకర్ పాల్గొన్నారు.



బోరబండ బస్ స్టాప్ వద్ద, సైట్ వన్ లోని సర్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటీ హాల్ వద్ద, గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ స్థానిక నాయకులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
హైదరాబాద్
HMDA
గురువారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

నేటి నుంచి ఉచిత చేప పిల్లల పంపిణీ

● ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కరీంనగర్‌లో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. మొదటి విడతలో భాగంగా కరీంనగర్, వరంగల్, గద్వాలలో ప్రారంభిస్తున్నామన్నారు. ఆ తర్వాత అన్ని చెరువులలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, ఉచిత చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా చేపడుతున్నామని ఆయన వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాలు మళ్లీ పునరావృతం కావన్నారు. గత పదేండ్లలో చేప పిల్లల పంపిణీలో భారీ కుంభకోణం జరిగిందని, చెరువు రకాలను బట్టి 3 రకాల చేపలను ఉచితంగా ఇస్తున్నామని సాయికుమార్ తెలిపారు.

గంజాయి, హాష్ ఆయిల్ సరఫరా



● రెండు వేర్వేరు కేసుల్లో నలుగురు నిందితుల అరెస్టు
● రూ.30లక్షల విలువగల గంజాయి, హాష్ ఆయిల్ పట్టివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి, హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న ముగ్గురిని గంజాయి, హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్సు పోలీసులు ఆరెస్టు చేశారు. వారి నుంచి 144.72గ్రాముల గంజాయితోపాటు హాష్ ఆయిల్, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డీసీపీ జీ.చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు మల్లపెల్లికి చెందిన సయ్యద్ అబ్దుల్లా, ముంబాయ్‌కి చెందిన ఆనస్ అహ్మద్ షేక్, మహారాష్ట్రకు చెందిన ఇర్ఫాన్ రాజు షేక్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. గంజాయికి బానిసలైన నిందితులు ధూల్‌పేట్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు గంజాయిని సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఇదిలావుండగా ఓడిస్సా నుంచి గంజాయి, హాష్ ఆయిల్‌ను తీసుకొచ్చి నగరంతోపాటు విశాఖపట్నంలో సరఫరా చేస్తున్న ఓడిస్సాకు చెందిన గోవర్ధన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు కేసుల్లో నిందితుల నుంచి రూ.30లక్షల విలువగల గంజాయి, హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

భారతజాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు గాంధీ



● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి భారతజాతి కి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీజీ 155వ జయంతిని పురస్క రించుకొని బుధవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి కాటా పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ 'అహి ంస' సత్యాగ్రహ సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్యం కోసం శాంతియుత మైన మార్గంలో పోరాడిన యోధుడని అన్నారు. దారిద్రియ నిర్మూలనకు, సామాజిక సమానత్వం కోసం కృషి చేసా రని, దేశ స్వాతంత్ర్య సాధనలో వారి పాత్ర కీలకమని ఆమె కొనియాడారు. మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ అహింస, సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడలలో ఆయన ఆశయాలకు అను గుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిష నర్ యాదగిరిరావు, జాయింట్ కమిష నర్ కులకర్ణి, చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఓఎస్‌డి వేణు గోపాల్, ఏఎంసీలు రమణ, శారద, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశ స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించిన మహనీయుల అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అహింసా మార్గంలో నడవాలని ప్రపంచ శాంతిలో అందరూ భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ జహంగీర్, పద్మ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌కు చెందిన ఉపేంద్ర కుటుంబానికి సెవెన్ రేస్ ఫౌండర్ డాక్టర్ సార హ్యాండ్ షోయింగ్ మిషన్ అందజేశారు. ఇద్దరూ వికలాంగులే కావడంతో చేతికి అనుకూలంగా ఉండేలా ఈ మిషన్‌ను ఇచ్చారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



NOTICE
IN THE COURT OF THE ASST.COMMISSIONER OF LABOUR-IV HYDERABAD
E.C.No.173 OF 2021 (NF)

Between:
Pulidindi Murali Krishna ....Petitioner/s
AND
Thirumala Cabs & another ....Respondent/s

To,
Thirumala Cabs,A-Sector, Near: Helipad Road, Po/Ps Nahariagun, Papumpare, Arunchal Pradesh, Pin:791109,Rep by its Proprietor Muthyala Sunil Kumar (Owner of Private Bus Bearing No.AR-02-5358)

Take notice that the above named petitioner/s filed the above case for grant of compensation against you and the said case is posted to 09/10/2024 for your appearance. Therefore, you are hereby informed to be present on 09/10/2024 at 3.00 P.M.,in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//
R.BHUPAL REDDY
PADAM SREENAIAH
Advocates,Nalgonda.
Cell:9848390576, 9440442482.
Nalgonda
Date:01.10.2024.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
IA.No.198 OF 2022
IN
OS.No. 448 OF 2022

BETWEEN:
Bidakanne Subash & Others ....Petitioners/Plaintiffs
AND
Patlolla Eshwaraiah & Others ....Respondents/Defendants

To
Vadla Govinda Chari, S/o. Laxmaiah, aged about 55 years, Occ: Agriculture, R/o. H.No.8-1-55, Karmanghat Old Village, L.B Nagar, Rangareddy District, T.G. (Respondents No.5)

Take notice that, the above case vide IA.No.198/2022 in OS.No. 448/2022 stands posted to 22-10-2024 at 10.30 A.M for your appearance before the Hon'ble I Additional Junior Judge, Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
B. ANIL REDDY
ADVOCATE,
SANGAREDDY
PH: 94410 79640.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, R.R.DIST AT:KUKATPALLY
S.O.P.NO. 07 OF 2024

BETWEEN:
Smt.Dhulipudi Lakshmi Soujanya & Another ....Petitioners
And

To,
1.The Branch Manger, LIC of India R/o.1-56, Block-F, Satyanarayna Enclave, Durga Estates, Madinaguda, R.R.District.
2.All Concerned ....Respondents

Please take notice that my clients Smt.Dhulipudi Lakshmi Soujanya and Another has filed above S.O.P.No.7 of 2024 on the file of The Hon'ble Senior Civil Judge, R.R. Dist., at Kukatpally/Kaithlapur to grant SUCCESSION CERTIFICATE in respect of LIC Policy No.606364433 dated 18-06-2016(which stands in the name of Late Mahesh). Therefore, take notice that you should appear before The Hon'ble Senior Civil Judge, R.R. Dist., at Kukatpally on **25-10-2024 at 10.30am** either in person or through your advocate, otherwise the matter will be heard EXPARTE.

//BY ORDER OF THE COURT//
Sd/-
M.SRINIVAS RAO,
Advocate
H.No.5-5-5, Markendeya Nagar G.R.Road, Jeedimetla, Hyd-55
Cell: 9705741272

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RR.DISTRICT;AT: L.B.NAGAR
EP NO.1130 OF 2021
IN
ARBITRATION CASE NO. IN-DL31076184397413P OF 2017

BETWEEN:
Technology Development Board, Shaeed Jeet Singh Marg.New Delhi-110 016,
Represented by its Authorised Signatory ...Petitioner/ Decree Holder
AND
1. M/S.TELONTO TECHNOLOGIES PRIVATE LIMITED,AND 2 OTHERS ..Respondents/Judgment Debtors

To,
Mr.Prasad Yalamanchi
M/s.Telonto Technologies Private Limited,Director
R/o.1-D, Doctors Colony, Madhapur ,Hyd-500 081

NOTICE

Please take notice that the above named Petitioner/Decree Holder has filed the above Execution Petition and you are arrayed as the Respondent/Judgment Debtor No. 3.in the said proceedings and the matter is posted to 16-10-2024 for your appearance. In case you fail to appear, the matter shall be heard in your absence.

By order of
HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RR.DISTRICT;AT:L.B.NAGAR
VEERENDRA BHUSHAN
Advocate

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (SC/ST'S) DISTRICT JUDGE) AT : NALGONDA
M.V.O.P.No.24 OF 2023

Between:
Palle Janaiah & 2 Others ....Petitioner/s
AND
Muppani Sathish & 2 Others ....Respondent/s

To,
R1-Muppani Sathish S/o. Rangaiah, Age: Major,Occ: Driver,R/o.Flat No.202, FC-3, Vaishnavi Enclave, Pragathi Enclave,Miyapur, Hyderabad.
R2-Palem Sasi Raja S/o. Lakshmi Narayana, Age: Major, R/o. Flat No.104, Block No.10B, Prajacity Apartment, Miyapur, Rangareddy Dist.
(Owner of the Car Bearing No.TS07HA9205)

Take notice that the above named petitioner/s filed the above case for grant of compensation against you and the said case is posted to 02/11/2024 for your appearance. Therefore, you are hereby informed to be present on 02.11.2024 at 10.30 A.M., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//
R.BHUPAL REDDY
PADAM SREENAIAH
Advocates,Nalgonda.
Cell:9848390576, 9440442482.
Nalgonda
Date:01.10.2024.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
OS.No. 448 OF 2022

BETWEEN:
Bidakanne Subash & Others .... Plaintiffs
AND
Patlolla Eshwaraiah & Others .... Defendants

To
Vadla Govinda Chari, S/o. Laxmaiah, aged about 55 years, Occ: Agriculture, R/o. H.No.8-1-55, Karmanghat Old Village, L.B Nagar, Rangareddy District, T.G. (Defendant No.5)

Take notice that, the above case vide OS.No.448/2022 stands posted to 22-10-2024 at 10.30 A.M for your appearance before the Hon'ble I Additional Junior Judge, Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
B. ANIL REDDY
ADVOCATE,
SANGAREDDY
PH: 94410 79640.

IN THE COURT OF HON'BLE ADDL. III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: ATHVELLI
O.S.NO.613 OF 2024

Between:
Moorthala Narender Reddy ...Plaintiff
And
1.Tippa Kirthi
2.All concerned ....Defendants

To
All concerned.

Please take notice that the above named Plaintiffs herein filed the above said suit for declaration to declare them as a legal heirs of late Muthals Venkat Reddy S/o. Moorthala Satyanarayana Reddy who died on 17.04.2023 to claim his share in House premises bearing Municipal No.27-198/1, with a plinth Aren od 400 Sq.Feet of Acc, on a land of 80 yards in survey No.217, situated at Subash Chandra Bose Nagar, Gajulara maram village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District as such the person of persons who are interested in the above said matter they may approach the above said Hon'ble court **on 14.10.2024 at 10.30 A.M** either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

(By order of the court)
M/s.J.Rama Krishna
A.Hussain, Paramjith Singh, Pinki Jha, M.Nagasahith
Advocates
H.No.48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal circle and Mandal, GHMC, Medchal District.

IN THE COURT OF THE 2 ADDITIONAL SENIOR CIVIL JUDGE, MALKAJGIRI AT: MEDCHAL/MALKAJGIRI
E.P.No.690 of 2022
in
O.S.No.1309 of 2015

Between:
Rupesh Soni ...Decree Holder
AND
Chimmire Srinivas Rao & Another ...Judgment Debtor

To,
Chimmire Srinivas Rao S/o.late Venkat Subbaiah Rep by his AGPA Holder P.Sampath Kiran, S/o.P.M.L.Prasad, R/o.Plot No.81, Kartikeya Nagar, Post Nacharam Hyderabad.

Take notice that the above EP filed by DHr is stand posted **on 30-10-2024 at 10-30 A.M.**, before the above court for your appearance either in person or through counsel otherwise the matter will be decided in your absence as per law.

//By Order of the Court//
M/s.S.K.BANG & Co
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BALDWA
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
Advocates
Unit No.C-405 & 406, 4 th Floor , Upasana, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
O.S. NO.148 OF 2024

BETWEEN:
Smt. Vijayalaxmi & Others ...Plaintiffs
And
Md. Basheer Ahmed & Another ...Defendants

To,
All Concerned

Please take notice that the Plaintiffs filed the above suit against the Defendants claiming Declaration to declare the Plaintiffs as a legal heirs of Late Smt. E. Neelavathi, W/o. Late E. Jayaprakash, who died on 25-07- 2021, Declaration to declare the Plaintiffs as a owners of the suit property, cancellation of sale agreement cum GPA without Possession bearing Doct. No. 2107/2007, Dated 17-03-2007 Regd., in the office of SRO Malkajgiri, Mandatory Injunction and Perpetual Injunction.

The above said Suit is posted for appearance on **07-11-2024 at 10:30 A.M.**, if any person/s are having any objection they may appear before the above said Hon'ble Court on the above said date and time otherwise the matter will be decided the matter on merits.

// BY THE ORDER OF COURT //
Sd/- POLICE VENKAT REDDY
ADVOCATE
COUNSEL FOR PLAINTIFFS
H.No. 8-22/17/3, Flat No. 1 F2, S.S. Plaza, North Kamala Nagar, ECIL Post, HYDERABAD-500 062.
Mobile No. 9849923407
Email: policevenkatreddy@gmail.com

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT, AT: CHEVELLA
I.A.No.197 of 2024
IN
O.S.No.6 of 2024

Between:
Kunda shashibhushan & another ...Petioners/ Plaintiffs.
And
Errolla Sushila & others ...Respondents /Dependents

To
R1.Errolla Sushila W/o: E.Narasimha, Age: 58 yrs, Occu: Household, R/o:H.No.2-81, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
R2.Bobbili Savyasachi Abhinand Reddy S/o:B.Yakub Reddy, age: 28yrs, Occu: Business, R/o:H.No. 4-1-35, Plot no.35, Fair Fields Colony, Manikonda, Hyd-500089
R3.Gaddam Venkat Reddy S/o: G.Mukunda Reddy, Age: 51 yrs, Occu: Business, R/o:H.No.2-41, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
R4.Konda Alias Bolicheruvu. Malla Reddy S/o: Krishna Reddy, Age: 37yrs, Occupation: Business, R/o: H.No.4-36, Peddamangalaram Village, Moinabad Mandal, Rangareddy Dist.

Notice:

మిమ్ములను ప్రతివాది నెం.1 నుండి 4గా చూపుతూ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు చెవెళ్ల నందు **suit for declaration of title and perpetual injunction** దావా వేసి ఉన్నారు. మరియు దావాలో చూపబడిన ఆస్తి విషయమై ప్రతివాది గాని వారి సంబంధిత వ్యక్తులు ఎవరైనగాని జోక్యంచేసుకొనరాదని I.A.No.197 of 2024, వేసి యున్నారు. ఇట్టి I.A.No.197 of 2024 పెండింగ్ లో ఉంది. కావున స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గాని ది.22-10-2024న 10.30ని॥లకు కోర్టు వారి సమక్షంలో హాజరు కాగలరు. లేనియెడల మీపై చట్ట ప్రకారం తదుపరి ఆదేశాలు జారీ చేయబడును.

" కోర్టు వారి అనుమతితో "
AKKIRAJU GOPALA KISHAN RAO, ADVOCATE
H.No.16-2-146/22, Dayanand Nagar, Palton, Malakpet, Hyderabad-500 036. Telangana
Mobile: 9849544 739

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT, AT: CHEVELLA
O.S.No.6 of 2024

Between:
Kunda shashibhushan & another ...Plaintiffs.
And
Errolla Sushila & others ...Dependents

To
D1.Errolla Sushila W/o: E.Narasimha, Age: 58 yrs, Occu: Household, R/o:H.No. 2-81, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
D2.Bobbili Savyasachi Abhinand Reddy S/o:B.Yakub Reddy, age: 28yrs, Occu: Business, R/o:H.No. 4-1-35, Plot no.35, Fair Fields Colony, Manikonda, Hyd-500089
D3.Gaddam Venkat Reddy S/o: G.Mukunda Reddy, Age: 51 yrs, Occu: Business, R/o:H.No.2-41, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
D4.Konda Alias Bolicheruvu.Malla Reddy S/o: Krishna Reddy, Age: 37yrs, Occupation: Business, R/o: H.No.4-36, Peddamangalaram Village, Moinabad Mandal, Rangareddy Dist.

Notice:

మిమ్ములను ప్రతివాది నెం.1 నుండి 4గా చూపుతూ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు నందు suit for declaration of title and perpetual injunction దావా వేసి ఉన్నారు. కావున మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని ది. 22-10-2024న. 10.30ని॥లకు కోర్టు వారి సమక్షంలో హాజరు కాగలరు. లేనియెడల మీపై చట్ట ప్రకారం తదుపరి ఆదేశాలు జారీ చేయబడును.

"కోర్టు వారి అనుమతితో "
AKKIRAJU GOPALA KISHAN RAO, ADVOCATE
H.No.16-2-146/22, Dayanand Nagar, Palton, Malakpet, Hyderabad-500 036. Telangana
Mobile: 9849544 739

Form No.2 Summons For Settlement of Issues (Order V Rule 3 & 5) IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: CUM XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 270 OF 2022

Between:
Dendukuri Janikamma ...Plaintiff
AND
Andela Lalitha Devi ... Defendant

To,
Andela Lalitha Devi W/o. A. Satyanarayana Yadav Aged about 60 years, Occ: House Hold. H.No. 10-3-16/1/A, Humayun Nagar, Hyderabad.

Whereas Dendukuri Janikamma has instituted a suit against you for Specific Performance of Contract and You are here by summoned to appear in this court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **16-10-2024** at 10-30 AM (in the forenoon) to answer the claim and further you are hereby directed to file written Statement within 30 days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense. TAKE Notice that in default of your appearance and to file your written statement within thirty days the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
P. RAJESWARA RAO
ADVOCATE
Plot. No. 283/A, Prashanthnagar, Vanasthalipuram, Hyderabad

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT, AT: CHEVELLA
I.A.No.125 of 2024
IN
O.S.No.6 of 2024

Between:
Kunda shashibhushan & another ...Petioners/ Plaintiffs.
And
Errolla Sushila & others ...Respondents /Dependents

To
R1.Errolla Sushila W/o: E.Narasimha, Age: 58 yrs, Occu: Household, R/o:H.No.2-81, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
R2.Bobbili Savyasachi Abhinand Reddy S/o:B.Yakub Reddy, age: 28yrs, Occu: Business, R/o: H.No.4-1-35, Plot no.35, Fair Fields Colony, Manikonda, Hyderabad-500089
R3.Gaddam Venkat Reddy S/o: G.Mukunda Reddy, Age: 51 yrs, Occu: Business, R/o:H.No.2-41, Surangal Village, Moinabad Mandal, Rangareddy Dist.
R4.Konda Alias Bolicheruvu.Malla Reddy S/o: Krishna Reddy, Age: 37yrs, Occupation: Business, R/o: H.No.4-36, Peddamangalaram Village, Moinabad Mandal, Rangareddy Dist.

Notice:

మిమ్ములను ప్రతివాది నెం.1 నుండి 4గా చూపుతూ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు చెవెళ్ల నందు suit for declaration of title and perpetual injunction దావా వేసి ఉన్నారు. మరియు దావాలో చూపబడిన ఆస్తిని అమ్ముటకు వీలులేదని కోర్టువారు I.A.No.125 of 2024 నందు ఆదేశించి యున్నారు. కావున మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని ది. 22-10-2024న, 10.30ని॥లకు కోర్టు వారి సమక్షంలో హాజరు కాగలరు. లేనియెడల మీపై చట్ట ప్రకారం తదుపరి ఆదేశాలు జారీ చేయబడును.

"కోర్టు వారి అనుమతితో "
AKKIRAJU GOPALA KISHAN RAO, ADVOCATE
H.No.16-2-146/22, Dayanand Nagar, Palton, Malakpet, Hyderabad-500 036. Telangana
Mobile: 9849544 739

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY
OS.NO.194 OF 2023

Between:
Smt Chidarala Anasuya W/o.Late ChidaralaBhadraiah ... Plaintiff
And
Thota Sobhan Babu S/o.Lakshmi Narayana Thota ... Defendant

To
Thota Sobhan Babu S/o.Lakshmi Narayana Thota Aged about 56 years, Occ:Business, R/o.7-184, Vishnupriya Nagar, Pragathi Nagar, Bachupally, Hyderabad, T.S. 500090.
... Defendant

The plaintiff has filed the above suit for Perpetual Injunction against the defendant in respect of suit schedule A to C properties situated at KhasimpurVillage, ZaheerabadMandal of Sangareddy District.

Please take notice that the above case is posted for your appearance on 05-11-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, SANGAREDDY
IA.No. 519 OF 2022
IN
OS.No. 1321 OF 2022

BETWEEN:
M.Srinivas Reddy ...Petitioner/ Plaintiff
AND
GLaxmi Narayana & Others ...Respondents/ Defendants

To.
1. G. Laxmi Narayana S/o. Late Vishwanatham, Age: 85 years, Occ: nil. R/o.H.No.3-4-84 1, RK Apartments. Flat No: 202, Barkathpura, Hyderabad.
2. G Rama Krishnaiah S/o. Late Veerabadraiah, Age: 75 years, Occ: Nil. R/o.H.No.8-3-83/59. phase I. Kamalapuri colony. Hyderabad - 500073.
3. G. Padmavathi W/o. Veerabadraiah, Age: 90 years, R/o. Flat No: 202, Sai Prashanthi Lane, Opp: Bank of Baroda, Barkathpura, Hyderabad.

The defendant no. I to 3 represented by regd. GPA holders (Def.No.5 and 6) i.e. 1) G Chandra Shekar S/o.G Laxmi Narayana, Aged about 60 years, Occ: Service R/o. H.No: 3-4-841, RK Apartments, Flat No: 202, Barkathpura, Hyderabad. 2) G Ramesh Babu S/o. G.Rama Krishnaiah, Aged about 55 years, R/o. H.No.8-3-833/59 Phase-1 Kamalapuri Colony, 500073.
4. G Srinivas S/o. Veera Badraiah, Aged about 40 years, Occ: Business. R/o.Flat No.202, Sai Prashanthi Lane, Opp: Bank of Baroda, Barkathpura, Hyderabad.
5. G. Vikram S/o. Late. Veerabadraiah, Aged about 45 years, Occ: Business. R/o.Flat No: 202. Sai Prashanthi Lane, Opp Bank of Baroda, Barkathpura, Hyderabad.
(Respondent Nos. 1 to 3,7 and S)

Take notice that the above case vide IA.No. 519/2022 in OS.No. 1321/2022 stands posted to 28-10-2024 at 10.30 AM. for your appearance before the Hon'ble II Additional Junior Civil Judge, Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

// BY ORDER OF THE COURT //
(B. ANIL REDDY),
Advocate, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, AT: SURYAPET
I.A.No.414 of 2024
In
I.A.No.387 OF 2024
In
O.S.No.20 OF 2023

Between:
Smt.Jaleel Ara Begum ...Petitioner/Plaintiff
And
Mohammad Aga Azeez Ahmed, and others ...Respondents/Defendants

1.Venepalli Srinivasa Rao, S/o Venkateshwarlu, Age 42 Years, Occ: Private Employee Address: 13-1-55/1/2/1, Bubba Guda, A G I Glass Factory, Mothi Nagar, Balanagar, R.R.Dist, 500018
2.Smt.Juvvanapudi Mary Lillian Deepti, W/o J K Christopher Babu, Age 33Yrs, Occ:Housewife Address: R/o: Flat No.1102, Orchid Block 01, Janapriya Metropolis and Classic Homes, Ashok Marg, Erragadda, Hyderabad,
...Respondent Nos.11 & 35

The Petitioner/Plaintiff has filed implead petition vide I.A.No.414/2023 in the above suit for partition and you are arrayed as respondents 11 & 35. The above case is posted to **18-10-2024 at 10.30 am** for your appearance in person or through an advocate failing which the case will be heard and decided exparte.

(By order of the Court)
Sd/-
M/s G.B.S.S.Papa Rao & Mrs. J.Hymavalli
Advocates
Flat No.202, Sree Chalapathi Heights,Indraprastha Colony, Bagh Amberpet,Hyderabad-13.
Cell:9391320436

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY
IA.No.1021 of 2023
In
OS.NO.194 OF 2023

Between:
Smt Chidarala Anasuya W/o.Late ChidaralaBhadraiah ... Petitioner/Plaintiff
And
Thota Sobhan Babu S/o.Lakshmi Narayana Thota ... Respondent/Defendant

To
Thota Sobhan Babu S/o.Lakshmi Narayana Thota Aged about 56 years, Occ:Business, R/o.7-184, Vishnupriya Nagar, Pragathi Nagar, Bachupally, Hyderabad, T.S. 500090.
... Defendant

The plaintiff has filed the above suit for Perpetual Injunction against the defendant in respect of suit schedule A to C properties situated at KhasimpurVillage, Zaheer abadMandal of Sangareddy Districtand also filed the above I.A. for grant of Ad-Interim Injunction restraining the above named person from interfering into the peaceful possession of petition schedule A to C properties.

Please take notice that the above case is posted for your appearance on 05-11-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

గౌరవనీయ III అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి న్యాయస్థానం సమక్షంలో
IA.NO. 519 ఆఫ్ 2022
IN
O.S. No. 1321 ఆఫ్ 2022

దిగువ వారి మధ్య:
ఎం. శ్రీనివాస్ రెడ్డి ...పిటిషనర్ / వాది
మరియు
జి. లక్ష్మినారాయణ & ఇతరులు ...ప్రతివాదులు / ప్రతివాదులు

To
1. జి. లక్ష్మి నారాయణ S/o. లేట్ విశ్వనాథం, వయస్సు: 85 సంవత్సరాలు, వృత్తి: నిల్. R/o. ఇం.నం.3-4-841, RK అపార్ట్మెంట్స్, ఫ్లాట్ నెం: 202,బర్కత్‌పురా, హైదరాబాద్.
2. జి. రామ కృష్ణయ్య తండ్రి. లేట్ వీరభద్రయ్య, వయస్సు: 75 సంవత్సరాలు. వృత్తి: నిల్. R/o. ఇం.నం 8-3-83/59. ఫేజ్-I. కమలాపురి కాలనీ. హైదరాబాద్-500073.
3. జి.పద్మావతి భర్త. వీరభద్రయ్య, వయస్సు: 90 సంవత్సరాలు, R/o. ఫ్లాట్ నెం: 202, సాయి ప్రశాంతి లేన్, ఎదురుగా: బ్యాంక్ ఆఫ్ బరోడా, బర్కత్‌పురా, హైదరాబాద్.

ప్రతివాది సం.1 నుండి 3 వరకు regd ద్వారా ప్రాతినిధ్యం వహిస్తారు. (GPA హోల్డర్లు (ప్రతివాది. నం.5 మరియు 6) అంటే,
1) జి. చంద్ర శేఖర్ తండ్రి. జి. లక్ష్మీ నారాయణ, వయస్సు సుమారు 60 సంవత్సరాలు. Occ: సర్వీస్ R/o. ఇం.నం : 3-4-841, RK అపార్ట్మెంట్స్, ఫ్లాట్ నెం: 202. బర్కత్‌పురా, హైదరాబాద్.
2) జి. రమేష్ బాబు తండ్రి. జి. రామ కృష్ణయ్య, వయస్సు సుమారు 55 సంవత్సరాలు, R/o. ఇం.నం. 8-3-833/59 ఫేజ్ 1, కమలాపురి కాలనీ, 500073.
4. జి. శ్రీనివాస్ తండ్రి. వీర్ల భద్రయ్య, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం. R/o. ఫ్లాట్ నెం.202, సాయి ప్రశాంతి లేన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, బర్కత్‌పురా, హైదరాబాద్.
5.జి.విక్రమ్ తండ్రి. లేట్ వీరభద్రయ్య, సుమారు 45సంవత్సరాలు. వృత్తి: వ్యాపారం. R/o. ఫ్లాట్ నెం: 202. సాయి ప్రశాంతి లేన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, బర్కత్‌పురా, హైదరాబాద్.
(ప్రతివాది సం. 1 నుండి 3, 7మరియు 8)

IA.NO. 519 ఆఫ్ 2022 IN O.S. No. 1321 ఆఫ్ 2022 ప్రకారం పై కేసు గౌరవనీయ III అడి షినల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి సమక్షంలో మీరు హాజరు కావాలని 28-10 -2024 ఉదయం 10.30 గంటలకు వాయిదా వేయబడినది. ఆ రోజు మీరు హాజరు కాని పక్షంలో సదరు కేసు మీ పరోక్షంలో విచారించబడి, తీర్పు నిర్ణయించబడుతుంది.

(గౌరవనీయ కోర్టు ఉత్తర్వు ద్వారా)
బి. అనీల్ రెడ్డి,
అడ్వకేట్, సంగారెడ్డి

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE RANGAREDDY DISTRICT, AT::L.B.NAGAR
O.S.No.37 OF 2023

BETWEEN:-
Samarjit Singh Chhabra ...Plaintiffs
AND
Polichetti George & others ...Defendants

To,
37.K Bikshamaiah, S/o.Lingaiah, Aged about 35 yrs, Occ: Business, R/o.Plot No.82, H.No.17-1-382/P/82, Govt.Press Colony, Champapet , Hyderabad-500079. (D-37)
38.K Vijay Saibaba, S/o.Keshavulu Aged about 55 yrs, Occ: Business, R/o.H.No.8-8-17, Plot No.45/A, Road No.1, Green Park Colony, Karmanghat, Saroornagar, Ranga reddy District, Hyd-500079. (D-38)

The plaintiff herein had filed the above Suit for Declaration of title and recovery of possession & Perpetual Injunction & declare registered documents as null and void not binding on plaintiff in respect of suit schedule property against the defendants including you. The Hon'ble Court was pleased to order for publication of this notice that in above Suit for your appearance and the matter is posted to 25.10.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s.N.PANDU,
Advocate.
Plot No.298, H.No.4-132/38/A Road No.2, Shobanagar Nagar Colony, Turkayamjal, Abdullapurmet Mandal Rangareddy District- 501510.
Cell: 9347804081.

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RR.DISTRICT;AT: L.B.NAGAR
EP NO.1131 OF 2021
IN
ARBITRATION CASE NO. IN-DL50726036924595 0 OF 2016

Between:
Technology Development Board, Shaeed Jeet Singh Marg.New Delhi-110 016,
Represented by its Authorised Signatory ..Petitioner/ Decree Holder
AND
1. M/S. . M/s.Cavera Systems (I) Private Limited,and 2 others ..Respondents/Judgment Debtors

To,
Shri V Venkat Ramna
Managing Director
M/s.Cavera Systems (I) Private Limited,R/o.#8-9-833/22,Phase-I, 2 nd floor, Kamalapuri Colony Hyderabad—500 073
Also At H.No.12-13-207/1, Tarnaka Hyderabad-500 007

NOTICE

Please take notice that the above named Petitioner/Decree Holder has filed the above Execution Petition and you are arrayed as the Respondent/Judgment Debtor No. 2.in the said proceedings and the matter is posted to **16-10-2024** for your appearance. In case you fail to appear, the matter shall be heard in your absence.

By order of
HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RR.DISTRICT;AT:L.B.NAGAR
VEERENDRA BHUSHAN
Advocate

IN THE COURT OF HON'BLE VII ADDL CIVIL JUDGE, RANGA NOTICE METROPOLITAN MAGISTRATE-CUM-ADDL. JUNIOR AT HAYATHNAGAR
O.S.NO. 502 OF 2019

Between:
Nallagulla Shravan Kumar ... Plaintiff
And
M. Ramakanth and others ....Defendants

To
1. Smt. Gillala Sunitha, W/o. G. Ravi Shanker Yadav, Aged about 45 years, Occ: House Wife, R/o. H. No. 27-16-24/2/3, Sri Krishna Colony, Neredmet, R.K. Puram, Secunderabad.
2. G Ravi Shanker Yadav, S/o. late G. Satyanarayana, Aged about 45 years, Occ: Business, R/o. H. No. 27-16-24/2/3, Sri Krishna Nagar Colony, Neredmet, R.K. Puram, Secunderabad.
3. Praveena Kalwala, W/o. Ramesh Kalwala, Aged about 40 years, Occ: Housewife, R/o. Shop No.20, Sri Krupa Market, Amberpet, Malakpet Colony, Hyd - 500 036.
... Defendant Nos.2,3 and 8

Take notice that the plaintiff filed the above suit for cancellation of Registered Sale Deed bearing Doct. No. 10417/2005 and all subsequent sale deeds and AGPAS as null and void and not binding on the plaintiff against the defendants and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court on **18.10.2024** at 10.30 a.m. either in person or through an authorized Advocate and answer the daim of the plaintiff, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
B. THIRMAL REDDY,
T. SATYANARAYANA
Advocates.
D.No.6-2-742/F/15, Road No.2 Near Konark Diagnostic Centre, Andhra Bank Colony, Malakpet, Hyderabad-500 036,
(M) 9246529363





చంద్రకిరణ్ బస్తీవాసులకు 'డబుల్' ఇండ్లు కేటాయింపు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ధూల్ పేట్ ,చంద్రకిరణ్ బస్తీకి చెందిన 10 మందికి జియా గూడలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించారు. నాంపల్లి తహసీల్దార్ మన్నె ప్రేమ్ కుమార్ వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పత్రాలను అందజేశారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీ ఒడ్డున ఉన్న వారికి జియాగూడలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఇండ్ల పత్రాలను అందజేసి వారిని షిఫ్ట్ చేస్తున్నామని తహసీల్దార్ వివరించారు. ఇప్పటి వరకు నాంపల్లి మండల పరిధిలో మూసీ పరీ వాహక ప్రాంతాల్లో నివసించే 21 మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించి వారిని షిఫ్ట్ చేశామని వెల్లడించారు.

స్టాఫ్ నర్స్ కోర్సులు పూర్తిచేసిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు వెయిటేజీ ఇవ్వాలి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్

వైద్య ఆరోగ్య సేవల రిక్రూమెంట్ బోర్డ్ నోటిఫికేషన్ లో జీఎన్ఎమ్, స్టాఫ్ నర్స్ కోర్సులు పూర్తిచేసిన కాంట్రాక్ట్ ఏఎన్ఎం లకు కూడా వెయిటేజీ ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. బుధ వారం ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్దగల గ్రేటర్ హైదరాబాద్ సీఐటీయూ సెంట్రల్ సిటీ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భూపాల్, నగర అధ్యక్షులు కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి కిరణ్ మై మాట్లాడారు. రాష్ట్రంలో గత 17 సంవత్సరాలుగా డీఎస్సీ ద్వారా నియమితులైన రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేస్తున్న ఏ ఎన్ ఎమ్ లు రెగ్యుల రైజేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు.వీరిలో అనేక మందికి స్టాఫ్ నర్స్ అర్హత ఉందని చెప్పారు. జీఎన్ఎమ్ స్టాఫ్ నర్స్ కోర్సులు పూర్తిచేసి కాంట్రాక్ట్‌గా ఏఎన్ఎంలుగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సేవల రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా విడుదలైన స్టాఫ్ నర్స్ నోటిఫికేషన్‌లో జీఎన్ఎమ్ స్టాఫ్ నర్స్ కోర్స్ పూర్తి చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు సైతం రాష్ట్ర ప్రభుత్వం వెయిటేజ్ ఇవ్వాలని కోరారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ హైదరాబాద్- మేడ్చల్ -రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) హైదరాబాద్-మేడ్చల్ -రంగారెడ్డి జిల్లా కమిటీలో మార్పులు, చేర్పులు చేసుకున్నారు. బుధవారం విద్యానగర్, సిపి భవన్ లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షురాలుగా కోలా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా భారతి లను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు పద్మ, వజ్రమని, జయసుధ, కుమారి, రేణుక, సరిత, ఫాతిమా, మాణిమాల తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- హైదరాబాద్ ఆర్జెడీకి ట్రస్మా నూతన కార్యవర్గం వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గల బడ్జెట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి, కార్పొరేట్ స్కూళ్లను నియంత్రిం చాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసి యేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డిలు కోరారు.ట్రస్మా రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటైన సంద ర్భంగా బుధవారం హైదరాబాద్ ఆర్జెడీ ఇ.విజయలక్ష్మిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో గల బడ్జెట్ పాఠశాలల సమస్యలను వివరించినట్టు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయివేటే పాఠశాలల సమస్యలను పరిష్కరించి, కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించాలని కోరినట్టు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడ్జెట్ పాఠశాలల స్కూళ్ల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా పాఠశాలలపై ఒత్తిళ్లు చేసే విద్యార్థి సంఘాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆర్జెడీ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.అనంతరం ఆర్జెడీని శాలువాతో ఘనంగా సత్కరించినట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవాధ్యక్షులు కందాల పాపిరెడ్డి, అధికార ప్రతినిధి చింతల రామచందర్, ముఖ్య సలహా దారులు అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు పి.వి.రామ్ నర్సయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బానాల రాఘవ, జయరాం ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం బీజేపీ దీక్ష చేయడం విడ్డూరం

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



నవతెలంగాణ - ముషీరాబాద్

రైతుల కోసం బీజేపీ దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పార్టీ బీజేపీ అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతులను పొట్టన పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం శోచనీయమైన అంశమన్నారు. పండించిన పంటకు మద్దతు ధర కావాలని చెప్పి ఒక కార్పొరేట్ వ్యవసాయాన్ని వ్యతిరేకించాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా రైతులు ధర్నాలు చేస్తే వారికి అవకాశం కల్పించకుండా వారి ప్రాణాలను తీసినటువంటి మీరు రైతుల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని, రాష్ట్ర ప్రజలు బీజేపీ కార్చే మొసలి కన్నీరు గహించాలని కోరారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు మద్దతు ధర ప్రకటించి వారిపట్ల సబ్సిడీ రుణాలు కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షపాతిగా పేరు ఉన్నటువంటి కాంగ్రెస్‌ను విమర్శించడం బీజేపీకి తగదని హెచ్చరించారు.

బతుకమ్మ సంబరాలు ప్రారంభం

- మొదటి రోజు ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ
- పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడిన మహిళలు





నవతెలంగాణ - కూకట్ పల్లి

హైదరాబాద్‌లో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. తొలిరోజు బుధవారం ఎంగిలి పూలతో బతుకమ్మను పూలతో అలకరించి మహిళలు ఆడుతూ పడుతూ పండుగను ప్రారంభించారు. ముఖ్యంగా కూకట్ పల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్ పల్లికి చెందిన మహిళలందరూ రామాలయం సమీపంలోని హనుమాన్ టెంపుల్ దగ్గరకు చేరుకొని వివిధ పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ,పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సతీమణి యామిని మాట్లాడుతూ ,ఎన్నో ఏండ్లుగా కూకట్ పల్లిలో బతుకమ్మ పండుగను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే బతుకమ్మ పండుగ అనేది ఎంతో ప్రాముఖ్యమైన పండుగ అని గత 100 సంవత్సరాలకు పైగా కూకట్ పల్లిలో ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నారని తాము చిన్నతనం నుండి బతుకమ్మలను పేరుస్తూ ఇక్కడే వేడుకలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ...

కంటోన్మెంట్ : ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బతుకమ్మలు ఘనంగా ప్రారంభమయ్యాయి హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచయ్య,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ పాటలు తో బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. రవీందర్ వైస్ ప్రెసిడెంట్స్ ఏ.మల్లేష్,వి.నరసింహం, సీహెచ్.రజని, ఏ.ఉమా,కె.మహేశ్వరి, రజిత, శ్రీలత, స్వరూప పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం మన 'బతుకమ్మ పండుగ'ను విశ్వవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తారాస్థాయిలో నిలపడం కోసం భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సాలార్ జంగ్ మ్యూజియం, సాంస్కృతిక శాఖ, భారత ప్రభుత్వం, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో "శాప్-బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు-2024" నిర్వహిస్తుందని సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఎం.సీ.శేఖర్ తెలిపారు.బుధవారం భాష సాంస్కృతిక శాఖ కార్యాలయంలో "బతుకమ్మ ఫోటోగ్రఫీ పోటీలు-2024"కు సంబంధించిన గోడ పత్రికను శాఖ సంచాలకులు మామిడి హరి కృష్ణతో కలిసి సిగ్మా అకాడమీ చైర్మన్ ఎం.సీ.శేఖర్, అకాడమీ సెక్రటరీ కె.జనార్ధన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో వయస్సుతో నిమిత్తం లేకుండా ఫోటోలను పంపవచ్చునన్నారు.రెండు విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని, మొదటి విభాగం మొబైల్ కెమెరా ద్వారా చిత్రీకరించినవి, రెండవ విభాగం ప్రొఫెషనల్ కెమెరా ద్వారా చిత్రీకరించినవి, ఈ రెండు విభాగాల్లో కలిపి బంగారు, రజిత, కాంస్య పతకాలతో పాటు సర్టిఫికేట్ లతో కలిపి 99 అవార్డులను రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఫోటో ప్రదర్శన నిర్వహించి, విజేతలకు అందజేస్తామని, భాష సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం ప్రచురించే 'కాఫీ టేబుల్ బుక్' లో ప్రచురిస్తామని వారు వెల్లడించారు.అక్టోబర్ 10వ తేదీ నుండి మీ ఫోటోలను అప్లోడ్ చేయవచ్చునన్నారు.గత సంవత్సరం, ఈ సంవత్సరం తీసిన ఫోటోలు మాత్రమే అనుమతించబడతాయని, ఫోటోలు పంపడానికి చివరి తేదీ 10 నవంబర్ వరకు, పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్లు: 7095692175, 8008021075 సంప్రదించగలరని ఆయన కోరారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు కెనడీ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - ముషీరాబాద్

'బాబాఖాన్ కుంట కాలువలను పునరుద్ధరించండి'

- నాలా ఆక్రమణలతో ఇబ్బందులకు గురవుతున్న స్థానికులు
- తొలగించాలని హైడ్రాకు ఫిర్యాదు చేసిన బహదూర్ పల్లి వాసులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నగర శివారులోని బాబాఖాన్ కుంటను, ఆ కుంట నుంచి వెలువడే కాలువలను రక్షించాలని హైడ్రాకు బహదూర్ పల్లి వాసులు హడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానికులు కృష్ణ, జగదీశ్ లు బుధవారం బషీర్ బాగ్ లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బాబాఖాన్ కుంట కాలువలు సర్వే నెం.179, 180, 208ల మీదుగా వెళుతున్నాయని వాటిని కొందరు ఆక్రమించుకోవడం వల్ల కాలనీలు వర్షాకాలంలో మునిగి పోతున్నా యని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాబాఖాన్ నుంచి వెలువడే మిగులు జలాలు (సర్ ప్లస్ వాటర్) ప్రవహించే నాలాల ఆక్రమణలను తొలగించాలని బహదూర్ పల్లి వాసులు హైడ్రాను డిమాండ్ చేస్తున్నారు. బాబాఖాన్ కుంట నిండిన అనంతరం మిగులు జలాలు వెళ్ళేందుకు అప్పట్లో ఒక కాలువ ఉండేదని ఇప్పుడు ఆ కాలువ కనుమరుగైందని తద్వారా చెరువు నిండిన అనంతరం చెరువు నీళ్ల వెళ్లే మార్గం లేక అలుగు నీళ్లన్నీ కాలనీలను ముంచేత్తుతు న్నాయని హైడ్రాకు సమర్పించిన వినతి పత్రంలో స్థానికులు వివరించారు. ఆ కాలువ వెళ్లే మార్గాన్ని లేకుండా చేయడంతో అక్కడి కాలనీలు వర్షాకాలంలో మునిగిపోయి వరదలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండల పరిధిలోని బాబాఖాన్ కుంట నుంచి రెండు ప్రధాన అలుగు కాలువలు ఉన్నాయని, చెరువు నిండిన అనంతరం ఆ నీరంతా అలుగు (మత్తడి) నుంచి ఈ కాలువల నుంచి ఇతర చెరువుల్లోకి వెళ్ళేవని, కానీ ఇప్పుడు చెరువు నిండితే చాలు కాలువలు లేకపోవడంతో అక్కడి కాలనీలు, చెరువు ఎఫ్‌టీఎల్ అనంతరం ఏర్పడిన కాలనీలు ముంపుకు గురై స్థానికులు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని, ఈ విషయాన్ని హైడ్రా తీవ్రంగా పరిగణించి బాబాఖాన్ కుంటకు ఉన్న రెండు నాలాలను పునరుద్దరిం చాలని కోరుతున్నారు.బాబాఖాన్ కుంట నుంచి ముందుగా ఒక నాలా అలుగు నుంచి బయలు దేరి అనంతరం రెండుగా విడిపోతుందని, విడిపోయిన నాలాలోని ఒక పాయ (నాలా) సర్వే నెం.208, 179, 180ల మీదుగా వెళు తుందని, వాటిని కొందరు ఆక్రమించుకుని తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైడ్రా స్పందించి ఈ బాబాఖాన్ కుంట నాలాలను పరిరక్షించాలని, ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు.బాబాఖాన్ కుంట నుంచి నాలలను హైడ్రా పునరుద్దరిస్తే, నాలాల వెంట ఉన్న కాలనీలను కాపాడినట్టుగా ఉంటుందని కోరారు.

జై జవాన్.. జై కిసాన్ నినాదాన్ని సృష్టించిన లాల్ బహదూర్ శాస్త్రి

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరు వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

జై జవాన్..జై కిసాన్ నినాదాన్ని సష్టించి, దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకోచ్చిన భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి శ్లగనీయుడని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరు వెంకట రాజేశ్వరరావు కొనియాడారు.బుధవారం హిమాయత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో దివంగత భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రి నిర్వహించిన ఏ పదవికైనా వన్నె తెచ్చిన పరిపాలన దక్షుడని కొనియాడారు. రైల్వే మంత్రిగా ఆయన ఉన్న సమయంలో రైలు ప్రమాదం జరిగితే ఆ ఘటనకు నైతిక భాద్యత వహించి, తన పదవికి రాజీనామా చేసిన నికార్సైన రాజకీయవేత్త అని గుర్తు చేశారు. నేడు అలాంటి నేతలు దేశంలో ఎక్కడా కనిపించడం లేదని, నిజాయితీ లేని రాజకీయాలు నేడు దేశంలో కొలువై ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. దేశం కోసం పట్టు విడుపు లేని నిర్ణయాలు తీసుకునే వారని అందుకే ఆయనను పొట్టి వాడు గట్టివాడు అనే నామకారణం సొంతమైందని గుర్తు చేశారు.నేటి యువత శాస్త్రి అడుగు జాడల్లో నడవాలని ఆయన సూచించారు.

అహింసతో ఆంగ్లేయులను తరిమిన గాంధీ

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్
- పలు చోట్ల ఘనంగా గాంధీ జయంతి



గాంధీనగర్‌లో..

నవతెలంగాణ - ముషీరాబాద్

అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమి కొట్టిన సమరయోధుడు మహాత్మా గాంధీ అని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా డివిజన్ లో మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మోహియుద్దీన్, సర్కిల్ 15 ఏఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రవీణ, బీజేపీ సికింద్రాబాద్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, జవాన్ రాజేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ధూల్ పేట్ : గాంధీ శాంతి, అహింస మార్గం లో అందరూ నడవాలని కాంగ్రెస్ బహదూర్ పురా నియోజ కవర్గం ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. ఫతే దర్వాజా లోని మహాత్మా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. కన్నయ్య లాల్, భాను చందర్ యాదవ్, అబేద్ అలీ, అహ్మద్, పలువురు పాల్గొన్నారు.

ముషీరాబాద్ : రామ్ నగర్ ఈ సేవ సెంటర్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్ రెడ్డి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా బిక్షపతి, రోహిత్ కుమార్, సిరిగిరి శ్యామ్, ప్రేమలత రెడ్డి, సత్యనారాయణ ,ముస్తఫా, అరుణ్ ,వెంకటేష్ ,అమిత్ తదితరులు పాల్గొన్నారు

గాంధీజీకి మనం ఇచ్చే గౌరవం సత్యం శాంతి అహింస మార్గాన్ని అనుసరించడమే అని సోషలిస్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు బి పురుషోత్తం అన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు పురుషోత్తం హాజరై గాంధీజీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర సహకార దశ గోవిందు నాయక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సోషలిస్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో..

ధూల్ పేట్ : ఫలక్ నుమా నాగులాబండ డాక్టర్ అంబేద్కర్ నగర్ కమిటీ హాల్‌లో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని డాక్టర్ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించి వారి చిత్ర పటాలకు కమిటీ ముఖ్య సలహాదారుడు బి. విజయకుమార్, అధ్యక్షులు జి. శివకుమార్ ప్రధాన కార్యదర్శి జి. ఈశ్వర్ నివాళ్లర్పించారు. కోశాధికారి జి. రంధీర్, వై. నరేష్, కమిటీ సభ్యులు, బస్తీ ప్రజలు తదితరులు ఉన్నారు.



మహాత్ముని సేవలు మరువలేనివి

- వీ హనుమంతరావు

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేటలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ సత్యం, సామరస్యం, సమానత్వం సిద్ధాంతాలతోనే గాంధీజీ జీవితం నడిచిందని, గాంధీజీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, నాయకులువెంకటేష్ గౌడ్,పులి జగన్, రామ్మోహన్, కిషోర్ కుమార్, శ్రీమంతు గిరి,తదితర నాయకులు పాల్గొన్నారు.



ఫతే దర్వాజాలో



రామ్‌నగర్‌లో..



ఫలక్‌నుమాలో..



బతుకమ్మ పండుగ సందర్భంగా రామంతపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న యువతులు, మహిళలు నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగు రూపులెన్నయినా తన ఒడిలో చేరదీసింది బతుకమ్మ. అమ్మ ఆశగా ఎదురుచూస్తోంది.. బతుకమ్మకు బిడ్డలొస్తారని. బతుకమ్మ అనేది తెలంగాణ వారి రంగుల, ఉత్సాహభరితమైన పండుగ. ప్రతి ప్రాంతంలో ప్రకృతిలో ప్రత్యేకంగా పెరిగే పువ్వులతో తెలంగాణ ఆడబిడ్డలు జరుపుకునేది. తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ప్రకృతిని ఆరాధించే పండుగ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ తొమ్మిది రోజుల పాటు ఉత్సాహంగా జరుపుకుంటారు. ఓ వైపు నవరాత్రుల ఉత్సవాలు మరోవైపు పువ్వుల జాతరే బతుకమ్మ పండుగ.

పూల ఉత్సవం బతుకమ్మ

రంగు రంగుల పూలను అందంగా పేర్చి ప్రకృతి పరవశించి పోయే విధంగా ఈ పండుగను జరుపుకుంటారు. కులం, మతం, చిన్నా పెద్ద, ప్రాంతం అని తేడా లేకుండా అన్ని వర్గాల వారూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే అద్భుతమైన పండుగ బతుకమ్మ. ఆడబిడ్డలు అందరూ బతుకమ్మ తయారు చేసి వాటి చుట్టూ చేరి జానపద గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటారు. యాడ లేని విధంగా పూలను పూజించే ఏకైక పండుగ ఒక్క తెలంగాణలోనే జరగడం మనకు గర్వకారణం. భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య రోజున అంటే బతుకమ్మ వేడుకల్లో తొలి రోజున ఎంగిలిపూలతో వేడుకలు జరుపుకుంటారు. ఆడబిడ్డల ఈ పండగ వస్తుందంటా పువ్వులన్నీ మురిసిపోతున్నాయి.

మహిళల సంబరం

ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మగా సాగి చివరి రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

పూల సేకరణ

నేడు.. బంగారు బతుకమ్మ వనంలో నుండి కాదు పూలన్ని మార్కెట్ లోంచే పుట్టుకొస్తుంది. వెనకటి రోజుల్లో బతుకమ్మ పండుగ కోసం ముందుగానే పువ్వుల సేకరణకు పట్టణాలు పల్లెల వైపు ప్రకృతి బాట పట్టేవారు. చేల వెంట, గుట్టల వెంట వెళ్లి పూలు సేకరించే వారు. కానీ నేడు మార్కెట్లలోనే బతుకమ్మకు కావల్సిన పూలన్నీ ఇట్టే దొరికేస్తున్నాయి. చివరకు గ్రామాల్లో కూడా పువ్వులను కొనుక్కోవల్సి వస్తుంది. కాలం మారితే మంచిదే, కానీ ఇలా కాదు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ స్వయంగా పువ్వులను సేకరించడంలో ఉన్న ఆనందమే వేరు. అటువంటి ఆనందం ఇప్పుడు కనుమరుగయింది. గతంలో ఇంటికో జానపద కవయిత్రి వుండి జానపదాలు పాడుతూ చుట్టూ కాముడు వేస్తూ మన సంస్కృతిని కాపాడే సంస్కృతి వుండేది. కానీ ఇప్పుడు అందరూ గాయనీమణులే కానీ పాటలు మాత్రం డి. జె. లోనే రావాలి అనే ధోరణి వచ్చేసింది. ఈ పద్ధతికి చరమగీతం పాడాలని కోరుకుంటూ అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు.

- జాజుల దినేష్,
9666238266





సంప్రదాయ వంటలు

ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ ఇది. తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ వేడుకలో ఒక్క రోజు మినహా మిగిలిన ఎనిమిది రోజులు ఒక్కో రకమైన నైవేద్యం సమర్పిస్తారు. అలాంటి సాంప్రదాయ వంటలకు సంబంధించి కొన్ని నేటి మానవిలో...

మలీద లడ్డూలు

కావాల్సిన పదార్థాలు : గోధుమ పిండి - ఒక కప్పు, బొంబాయి రవ్వ - అరకప్పు, పాలు - అర కప్పు, నట్స్ - గుప్పెడు (జీడిపప్పు,



బాదం, పిస్తా), ఉప్పు - రుచికి సరిపడా, బెల్లం తురుము- ఒక కప్పు, సోంపు పొడి - అర టీస్పూను, యాలకుల పొడి - ఒక టీస్పూను

తయారీ విధానం :

1. గోధుమ పిండిని, రవ్వను ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. అందులో కాచిన నెయ్యిని పోసి బాగా కలపాలి. ఆ తరువాత పాలు వేసి బాగా కలిపి, చపాతీ పిండిలా కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. ఓ పావుగంట తరువాత మీడియం సైజుల్లో ఉండగా చుట్టుకుని చపాతీల్లా ఒత్తుకుని కాల్చాలి. ఓ కళాయిలో నెయ్యి వేసి జీడిపప్పు, బాదం, పిస్తాలు సన్నగా తరిగి వేయించుకోవాలి. వాటిని తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో చపాతీను చిన్న ముక్కలుగా చేసుకోవాలి. వీలైతే ఓసారి మిక్సీలో కచ్చపచ్చాగా రుబ్బుకోవాలి. నీళ్ల చేరనివ్వకూడదు. ఒక గిన్నెలో చపాతీ పొడిని వేసి, అందులో బెల్లంగా తరుగును వేయాలి. అందులో కాచిన నెయ్యిని, ముందుగా వేయించుకున్న నట్స్ తరుగును, యాలకుల పొడి కూడా అందులో కలపాలి.

అన్నింటినీ బాగా కలిపి లడ్డూల్లా చుట్టుకోవాలి. అంతే మలీద లడ్డూ తయారైనట్టే.

మక్క సత్తు ముద్దలు



తయారు విధానం : ముందుగా మొక్కజొన్న గింజలు వేయించి.. చల్లారాక పొడి చేసుకోవాలి. అదే విధంగా బెల్లం తరుము లేదంటే పంచదారను పొడి చేసి పెట్టుకోవాలి. ఈ రెండింటి మిశ్రమంలో నెయ్యి వేసి ఉండలుగా చుట్టుకుంటే మక్క సత్తు ముద్దలు రెడీ.

అట్ల బతుకమ్మ...

తయారీ విధానం : ఒక గిన్నెలో కప్పు బియ్యంపిండి, పావు కప్పు రవ్వ, పావు కప్పు పెరుగు, జీలకర్ర, తగినంత నీళ్ల వేసి బాగా కలపాలి. దోశె పిండిలా కలుపుకోవాలి. పది నిమిషాలు పక్కన పెట్టాక ఆ పిండితో దోశెలు వేసుకోవాలి.

గోధుమ తేనె హల్వా

కావలసిన పదార్థాలు:

నెయ్యి 4 స్పూన్లు, గోధుమపిండి ఒక కప్పు, తేనె - ఒక కప్పు, నీళ్లు - ఒక కప్పు, తరిగిన బాదాం, పిస్తా ముక్కలు, యాలకుల పొడి - కొద్దిగా.

తయారీ విధానం: కడాయి పెట్టుకుని వేడెక్కాక నెయ్యి వేసుకోవాలి. అది వేడయ్యాక



గోధుమపిండి వేసుకోవాలి. కాస్త రంగు మారి సువాసన వచ్చేవరకు దాన్ని వేయించాలి.

బాగా వేగాక తేనె కూడా పోసుకుని బాగా కలుపుకోవాలి. ఇప్పుడు అందులోనే ఒక కప్పు నీళ్లు కూడా పోసుకుని ఉండలు లేకుండా కలుపుకోవాలి.

చివరగా తరిగిపెట్టుకున్న పిస్తా, బాదాం వేసుకుని కలపుకోవాలి. అంతే కాస్త చిక్కబడ్డాక దింపేసుకుంటే చాలు.

నువ్వుల సద్ది

కావాల్సిన పదార్థాలు:

అన్నం - నాలుగు కప్పులు, నువ్వులు - ఒక కప్పు, మెంతులు - ఒక స్పూను, ధనియాలు - రెండు స్పూన్లు, మిరపకాయలు - 5, వంటనూనె - నాలుగు స్పూన్లు, ఆవాలు - ఒక స్పూను, జీలకర్ర- ఒక స్పూను, శెనగలు - 4 స్పూన్లు, కరివేపాకు - ఒక రెమ్మ, పసుపు - ఒక స్పూను.

తయారీ విధానం: నువ్వులు, మెంతి గింజలు, ధనియాలను వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ స్టవ్ పై పెట్టుకుని .. అందులో ఒక టీస్పూన్ నూనె పోసి అందులో ఎండు మిరపకాయను చిన్న ముక్కలుగా చేసి వేయించి పక్కన పెట్టుకోండి. చల్లారిన తర్వాత వీటన్నింటినీ మిక్సీలో వేసి



పొడి చేసుకోవాలి.

ఆ తర్వాత స్టవ్ పై పాన్ పెట్టి.. వేడెక్కిన తర్వాత నూనె పోసి.. జీలకర్ర, ఆవాలు, శెనగలు, ఎండుమిర్చి, కరివేపాకు, పసుపు, వేసి కొద్దిగా వేయించుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వెడల్పాటి ప్లేట్ తీసుకుని వండిన అన్నాన్ని గది ఉష్ణోగ్రత వచ్చేంత వరకు ఉంచి.. అందులో నువ్వుల గింజల మసాలా మిశ్రమం, ఉప్పు వేసి బాగా కలపండి. అంతే.. రుచికరమైన నువ్వుల సద్దీ తయారైనట్టే. దీన్ని పెరుగు లేదా ఫ్రై లతో సర్వ్ చేసుకోవడమే. ■

మార్కెట్లపై యుద్ధ మేఘాలు

(మొదటిపేజీ తరువాయి)

వేశారు. ఇప్పటికే ఆల్‌టైం గరిష్టాలకు చేరిన మార్కెట్లకు తోడు సెబీ కొత్తగా తీసుకురాబోతున్న ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ నిబంధనల మార్పుల ప్రభావం స్టాక్స్‌పైన ఉండొచ్చన్నారు.గడచిన కొన్ని రోజులుగా మార్కెట్ దిద్దుబాటు (తగ్గింపు) దశలోకి వెళ్లిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రిటైల్ రీసెర్చ్ హెడ్ దీపక్ జసానీ పేర్కొన్నారు. స్వల్పకాలంలో 5-6 శాతం వరకు క్షీణతను చవి చూసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ముడిచమురు ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోయవచ్చన్నారు. ఆర్థిక లోటును ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో ఈ పరిణామాలు మార్కెట్లను పెద్ద కుదుపుకు గురి చేసే అవకాశం ఉందని విశ్లేషించారు. గత నెలలో భారీగా తగ్గిన చమురు ధరలు తాజా భౌగోళిక ఆందోళనలతో తిరిగి పెరగనున్నాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ పేర్కొన్నారు. చమురు ధరల పెరుగుదలతో పెయింట్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, విమానయాన కంపెనీల షేర్లు ప్రతికూల ప్రభావాన్ని చవి చూడొచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేసింది. పెరుగునున్న చమురు ధరలు ప్రత్యక్షంగా భారత కరెంట్ ఎకౌంట్ లోటును పెంచనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ భౌగోళిక ఆందోళనల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని.. అచీతూచీ వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

సిగ్గులేని రాజకీయాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖపై ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగచైతన్య, సమంత జంట విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఏంటీ సిగ్గులేని రాజకీయాలు. సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే చిన్నచూపా? బాధ్యతగల మంత్రి స్థానంలో కొనసాగుతున్న మీరు చేసిన వ్యాఖ్యలు సరికాదు. వెంటనే వాటిని ఉపసంహరించుకోండి" అని సూచించారు.

రాజకీయాల కోసం మమ్మల్ని వాడుకోకండి : నాగార్జున

మంత్రి కొండా సురేఖ తన కుటుంబ సభ్యుల పట్ల నిరాధారమైన ఆరోపణలు చేసిందని హీరో నాగార్జున అన్నారు. ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఎక్స్ వేదికగా స్పందించారు. "దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి" అని ఆమెకు హితవు పలికారు.

మీ తగాదాల్లోకి మమ్మల్ని లాగకండి : సమంత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై నటి సమంత స్పందించారు. "దయ చేసి నా పేరును రాజకీయ పోరాటాలకు దూరంగా ఉంచండి. నేను ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉంటాను. అలానే ఉండాలని కోరుకుంటున్నాను. నా విడాకులు పరస్పర అంగీకారం, సామరస్యపూర్వకంగా జరిగాయి, ఎటువంటి రాజకీయ కుట్ర ప్రమేయం లేదు. వ్యక్తుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలని మంత్రిగా ఉన్న మిమ్మల్ని నేను వేడుకుంటున్నాను. స్త్రీగా బయటకు వచ్చి నిలబడి పోరాడటానికి చాలా ధైర్యం, బలం కావాలి. దయచేసి చిన్నచూపు చూడకండి" అని కొండా సురేఖను అభ్యర్థించారు.

మూసీ నిర్వాసితులకు అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)



మూసీ నిర్వాసితులకు సీపీఐ(ఎం) అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని కాచిగూడ, కృష్ణానగర్, గోల్నాక లంక మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అలాగే సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో సైదాబాద్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు మూసారాంబాగ్, శాలివాహన నగర్, ఓల్డ్ మలక్‌పేట, శంకర్‌నగర్ తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి, డిజి.నర్సింహారావు, అబ్బాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు భూమిని అప్పజెప్పి షాపింగ్ మాల్స్, గార్డెన్లు, స్కై వేలు, స్టార్ హోటల్స్ కట్టి అభివృద్ధి అంటోందని తెలిపారు. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో పరివాహక ప్రాంతంలో నివాసముంటున్న పేదల ఇండ్లను తొలగించి.. వారి బతుకులను రోడ్డుపాలు చేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించకుండా ఖాళీ చేయిస్తామంటే ఊరుకోబోమన్నారు. ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటే.. అందరికీ న్యాయం చేయాలన్నారు. వారికి ఇప్పుడున్న జీవితం కంటే మెరుగైన జీవితాన్ని అందించాలని, లేదంటే వారి ఇండ్లను తొలగించకుండా మూసీ లోపల అభివృద్ధి చేయాలని సూచించారు. లేని పక్షంలో తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దాంతో ఇప్పటికే కూకట్‌పల్లిలో సుబ్బలక్ష్మి అనే మహిళ ఆత్మహత్య చేసుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు గోల్నాక లంక ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడు కుమార్ ఆందోళనతో గుండెపోటుకు గురై ప్రాణం కోల్పోయాడని అన్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా రూ.20 లక్షలు ఇవ్వాలని, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి ప్రజలతో మాట్లాడి బస్తీ మీటింగ్ ఏర్పాటు చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వారందరూ ఒప్పుకుంటేనే ఇక్కడి నుంచి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మహేందర్, అంబర్‌పేట జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు, ఎల్.సోమయ్య, షబానా, వరలక్ష్మి, అఖిల్, లలిత పాల్గొన్నారు.

మూసీ లూటో..ఢిల్లీమే బాటో

(మొదటిపేజీ తరువాయి)



పార్టీ అధిష్టానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది మూసీ బ్యూటిఫికేషన్ కాదు, లూటిఫికేషన్. రూ.16 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.5లక్షలకు పెంచారు. ఇప్పటి వరకు డీపీఆరే పూర్తి కాలేదు. సర్వే చేపట్టలేదు. పునరావాసంపై విధానపరమైన నిర్ణయం తీసుకోలేదు. రాత్రికి రాత్రి మూసీ పరివాహక ప్రాంత పేదలను బలవంతంగా తరలిస్తున్నారు" అని విమర్శించారు. బీజేపీ బుల్డోజర్ రాజ్ నడిపిస్తున్నదని ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో విమర్శిస్తున్న రాహుల్‌గాంధీ, ఆ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో హైడ్రా విధ్వంసంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "కేవలం డబ్బు కోసమే మూసీ ప్రక్షాళన చేపట్టారు. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి కానీ..

బాధితుల కష్టాలు పట్టవు. దేశంలో అతిపెద్ద నమామి గంగే ప్రాజెక్టు ప్రక్షాళనకు కిలోమీటర్‌కు రూ.17 కోట్లు వ్యయం అవుతుంటే, మూసీకి కిలోమీటర్‌కు రూ.2,700 కోట్లు ఖర్చు చేస్తామంటున్నారు. ఇది స్కాం కాక మరేమవుతుంది" అని కేటీఆర్ ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ చేయాలని తమ హయాంలోనే నిర్ణయించినప్పటికీ, పేదల ఇండ్లు కూల్చి చేయాలనుకోలేదని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్ట్‌పై తీసుకున్న నిర్ణయాలు చేసిన పనులపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తానని వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దమ్ముంటే మూసీ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మూడు రెట్ల నష్ట పరిహారం, రూ.5 లక్షల రవాణా చార్జీలు, ఇంటికో ఉద్యోగం కల్పించిన తర్వాతే పేదలను తరలించాలని ప్రభుత్వానికి సూచించారు.

రాష్ట్రంలో గాడి తప్పిన పాలన

రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని కేటీఆర్ విమర్శించారు. "పూర్తి రుణమాఫీ జరిగిందని సీఎం అంటున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం మరో 20 లక్షల మందికి రుణమాఫీ పూర్తి చేయాల్సి ఉందంటారు. సీఎం ఫార్మాసిటీ రద్దంటారు. రద్దు కాలేదంటూ చీఫ్ సెక్రెటరీ కోర్టును మభ్య పెట్టే ప్రయత్నం చేస్తారు. రాష్ట్రంలో మంత్రులు, అధికారులు, సీఎంకు మధ్య సమన్వయం లేదు. నిన్నటితో వర్షాకాలం పూర్తైనప్పటికీ, ఇప్పటి వరకు రైతుబంధు ఊసేలేదు. కొండా సురేఖ దొంగ ఏడుపులు, పెడబొబ్బలు దేనికి? మా పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు. సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? గతంలో మాట్లాడిన బూతు మాటలు ఆమె గుర్తు తెచ్చుకోవాలి" అని కేటీఆర్ విమర్శించారు.

గౌరవానికి భంగం
కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు

మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. మంత్రిగా కేటీఆర్ పని చేస్తున్న కాలంలో ఫోన్ ట్యాపింగ్ చేశారనే వ్యాఖ్యలతో పాటు, నాగచైతన్య సమంత విడిపోవడానికి ప్రధాన కారణమంటూ దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేశారు. " తన గౌరవానికి భంగం కలిగించాలన్న లక్ష్యంగానే వారి పేర్లను ఉపయోగిస్తూ కొండా సురేఖ అడ్డగోలుగా మాట్లాడారు" అని లీగల్ నోటీసులో కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును వాడుకుంటున్నారనీ, మహిళై ఉండి సాటి మహిళ పట్ల వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు.

గాంధీ సేవలు మరువలేం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశి తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

తెర వెనుక ఆయనే..

(మొదటిపేజీ తరువాయి)

సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా అందరినీ ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. కేటీఆర్ మత్తు పదార్థాలకు అలవాటు పడి వారిని కూడా మత్తు పదార్థాలకు అలవాటు చేసి రేవ్ పార్టీలు పెట్టారని విమర్శించారు. హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ తొందరగా పెళ్లి చేసుకోవడానికి కేటీఆరే కారణమని చెప్పారు. కొంతమంది హీరోయిన్ల ప్రయివేట్ సంభాషణను రికార్డు చేసి, వాటిని హీరోయిన్లకు వినిపించి కొందరిని లోబర్చుకున్నారనీ, తన మాట వినకపోతే రికార్డులు బయటపెడతానంటూ బెదిరించారని తెలిపారు. ఈ విషయం సినీ పరిశ్రమలో చాలామందికి తెలుసన్నారు. తనపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన ఆ అకౌంట్ కేటీఆర్‌ది కానప్పుడు వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పాలి కదా? అని ప్రశ్నించారు. వారిని పార్టీ నుంచి బహిష్కరించాల్సిన అవసరముందని చెప్పారు. 'అర్ధరాత్రి నడి రోడ్డుపై మహిళ ఒంటరిగా నడిస్తేనే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని మహాత్మా గాంధీ చెప్పారనీ, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు' అని అన్నారు. మహిళలు, చిన్న పిల్లలు బయటకు వెళితే సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తారన్న నమ్మకం లేదన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసై దారుణాలకు పాల్పడుతున్నారనీ, దీనివల్ల అనేక కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్‌లో తాను ఐదేండ్లు పని చేశాననీ, తన వ్యక్తిత్వం అందరికీ తెలుసన్నారు. కేటీఆర్‌కు తల్లీ ,అక్కాచెల్లెలు లేరా? అని ప్రశ్నించారు. రాజకీయ విలువలు దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తి చూపాలి తప్పితే వ్యక్తుల వ్యక్తిత్వాన్ని దెబ్బతీయవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా నుంచి అసభ్యకర పోస్టులు వస్తే ఊరుకునేలేదని ఆమె హెచ్చరించారు.

కేటీఆర్.. కామన్‌సెన్స్ ఉందా?

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గాంధీభవన్‌లో రక్తదాన శిబిరం

మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.


వాళ్లు ఆడబిడ్డలు కారా?

(మొదటిపేజీ తరువాయి)

మహిళగా మీరు ఆలోచించినారా? మంత్రి పదవిలో ఉండి బాధ్యతారహితంగా మాట్లాడటం బాధాకరం' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

గాంధీజీ జీవితం స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)



సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డాక్టర్ జితేందర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.బాపు ఘాట్ వద్ద గాంధీకి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నివాళులర్పించారు.

ఏచూరి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి

బీహార్‌లో సీతారాం సంతాప సభ : నివాళ్లర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీతారాం ఏచూరి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. బీహార్‌లోని పాట్నాలో బుధవారం సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీహార్ నలుమూలల నుంచి వేలాది మంది హాజరయ్యారు. దీంతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. మొదటగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు లాలన్ చౌదరి అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సభ జరిగింది.

కేంద్ర కమిటీ సభ్యుడు అవధేష్ కుమార్ సంతాప తీర్మానాన్ని చదివి వినిపించారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు, ఏఐకేఎస్



అధ్యక్షుడు అశోక్ ధావలే, సీపీఐఎంఎల్ పొలిట్ బ్యూరో సభ్యుడు, లోక్‌సభ ఎంపీ రాజారాం సింగ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామ్ నరేష్ పాండే, ఆర్జేడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్భయ్ అంబేద్కర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ మహతో సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నేత కేడీ యాదవ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.



వరంగల్ వేయి స్తంభాల గుడి దగ్గర బతుకమ్మ ఆడుతున్న మహిళలు, పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

'సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ' స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

- ఇంకుడు గుంతల నిర్మాణ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం
- డిసెంబర్ 31 వరకు నిర్వహణ
- సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణం
- ప్రతిరోజూ ఎయిర్ టెక్ మిషన్లతో ప్రత్యేక సీవరేజీ టీంలు
- పనులపై జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ బుధవారం ప్రారంభమైంది. మెహదీపట్నంలోని



బాపూఘాట్ వద్ద గాంధీకి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు సరోజినిదేవి ఆస్పత్రి ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ప్రతి వర్షపు చుక్కనూ భూగర్భ జలంగా మార్చాలన్నారు. వర్షపు నీటిని వృథా చేయకుండా.. వినియోగించుకోవాలన్నారు. ప్రజలు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. భవిష్యత్‌లో నీటి కరువు రాకుండా ఖాళీ ప్రదేశాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. నగరంలో ఉన్న మ్యాన్ హెూళ్లలో వ్యర్థాలు వేయొద్దని, మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించొద్దని సూచించారు. హైదరాబాద్ నగరాన్ని 'సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ'గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలన్నారు. ప్రతి పౌరుడూ దీన్నొక బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు, పార్టీలకతీతంగా నాయకులు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా మార్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సీవరేజ్ సమస్యల పరిష్కారం, ఇంకుడు గుంతల నిర్మాణంపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. వాటర్ ట్యాంకర్ డిమాండ్ తగ్గించడానికి వినియోగదారులు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్పెషల్ డ్రైవ్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జలమండలి ఈడీ మాయంక్ మిట్టల్, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం.. జలమండలి ఓఅండ్ఎం అన్ని కార్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించారు.



ఇక మహిళల వంతు!

- నేటి నుంచి టీ20 ప్రపంచకప్
- టైటిల్‌పై కన్నేసిన టీమ్ ఇండియా

నవతెలంగాణ-షార్జా

2024 టీ20 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్ దశాబ్ది కాలం ఐసీసీ టైటిల్ నిరీక్షణకు సీనియర్ మెన్స్ జట్టు తెరదించింది. పొట్టి ప్రపంచకప్ విజయంతో రోహిత్‌సేన.. స్వదేశంలో క్రికెట్‌కు మరింత జోష్ తీసుకొచ్చింది. అంతర్జాతీయ వేదికపై నిలకడగా రాణిస్తున్నా.. ఐసీసీ టైటిల్ అమ్మాయిలకు అందని ద్రాక్షగానే మిగిలింది. గతంలో ఫైనల్‌కు చేరుకున్నా.. విజయానికి అడుగు దూరంలోనే ఆగిపోయింది. యుఏఈ వేదికగా జరుగుతున్న 2024 ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఆసీస్ అమ్మాయిల నుంచి టైటిల్‌ను లాగేసుకునేందుకు ఇంగ్లాండ్‌తో పాటు భారత్ సైతం సిద్ధమవుతోంది. బంగ్లాదేశ్‌లో జరగాల్సిన



మహిళల పొట్టి ప్రపంచకప్ అక్కడి భద్రతా కారణాల రీత్యా యుఏఈకి తరలివచ్చింది. నేడు షార్జా వేదికగా బంగ్లాదేశ్, స్కాట్లాండ్ మ్యాచ్‌తో పొట్టి ప్రపంచకప్ షురూ కానుంది.

బరిలో పది జట్లు : ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఈసారి పది జట్లు పోటీపడుతున్నాయి. టోర్నమెంట్ గ్రూప్ దశ, నాకౌట్ పద్ధతిలో సాగుతుంది. గ్రూప్ దశలో పది జట్లు రెండు గ్రూపులుగా ఆడనున్నాయి. ప్రతి గ్రూప్‌లో ఐదు జట్లు ఉంటాయి. ప్రతి జట్టు ఇతర నాలుగు జట్లతో ఓ సారి తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచుల అనంతరం ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన జట్లు నాకౌట్ దశకు చేరుకుంటాయి. గ్రూప్-ఏలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా సహా భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక ఉండగా.. గ్రూప్-బిలో ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, వెస్టిండీస్, స్కాట్లాండ్ పోటీపడుతున్నాయి. టీ20 ప్రపంచకప్ తొలిసారి తటస్థ వేదికపై జరుగుతుంది. యుఏఈ పిచ్‌లు, పరిస్థితుల ప్రకారం ఇక్కడ స్పిన్నర్లకు అనుకూలత ఎక్కువ. దీంతో భారత్ ఈసారి టైటిల్ సాధించేందుకు అవకాశాలు మరింత మెండుగా కనిపిస్తున్నాయి.

ప్రతి పల్లెకు క్రీడా జ్యోతి

- నేడు సీఎం కప్ టార్చ్ రిలే ఆరంభం
- హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్ : దశాబ్ద కాలంగా తెలంగాణలో క్రీడా రంగం కుంటుపడిందని, ఇక నుంచి పల్లెల నుంచి ప్రపంచ విజేతలను తయారు చేయటమే లక్ష్యంగా పని చేస్తామని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మన్ కే. శివసేనా రెడ్డి తెలిపారు. మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఎల్బీ స్టేడియంలో వారి చిత్ర పటాలకు నివాళులు అర్పించిన శివసేనా రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో ప్రతి పల్లెకు క్రీడా సంస్కృతి వ్యాపించాలి. యువత క్రీడలను ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రోత్సహించే దిశగా శాట్ ప్రణాళికలు రూపొందిస్తుంది. ఇందులో భాగంగా సీఎం కప్ పోటీలను నాలుగు అంచెల్లో నిర్వహిస్తున్నాం. గ్రామ, మండల, జిల్లా సహా రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ పోటీలకు రంగం సిద్ధమైంది. సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అథ్లెట్లకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ వర్తింపజేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా శాట్ యంత్రాంగం, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్‌లు, జిల్లా యంత్రాంగం కలిసికట్టుగా సీఎం పోటీలను విజయవంతం చేసేలే రోడ్‌మ్యాప్ సిద్ధం చేశామని' శివసేనా రెడ్డి తెలిపారు.

నేడు టార్చ్ రిలే : సీఎం కప్ 2024 పోటీల సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేడు టార్చ్ రిలే కార్యక్రమాన్ని ఆరంభించనున్నారు. తెలంగాణలో ప్రతి పల్లెకు క్రీడా జ్యోతి నినాదంతో 33 జిల్లా కేంద్రాల్లో టార్చ్ రిలే నిర్వహిస్తున్నారు. నేడు సాయంత్రం ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్న రేవంత్‌రెడ్డి.. క్రీడా జ్యోతిని వెలిగించనున్నారు. అనంతరం టార్చ్ రిలే ఎల్బీ స్టేడియం నుంచి వికారాబాద్‌కు చేరుకోనుంది.

అక్కడ్నుంచి 16 రోజుల్లో 33 జిల్లాలు చుట్టేయనుంది. 2023 జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు, ఇటీవల జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందించనున్నారు. రెండు సార్లు ప్రపంచ చాంపియన్, స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ ఇటీవల గ్రూప్-1 కేడర్‌లో డీఎస్పీగా నియామకమైన సంగతి తెలిసిందే. నేడు నిఖత్ జరీన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ర్యాంకులు ప్రదానం చేయనున్నారు.

సర్ఫరాజ్ అజేయ ద్వి శతకం

ముంబయి తొలి ఇన్నింగ్స్ 536/9



లక్నో : ఇరానీ కప్‌లో యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (221 నాటౌట్, 276 బంతుల్లో 25 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ డబుల్ సెంచరీతో చెలరేగాడు. భారత టెస్టు జట్టుకు ఎంపికైనా.. తుది జట్టులో అవకాశం రాకపోవటంతో బెంచ్‌కు పరిమితమైన సర్ఫరాజ్ ఆ జోరు ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియా బౌలర్లపై చూపిస్తున్నాడు. కెప్టెన్ అజింక్య రహానె (97), శ్రేయస్ అయ్యర్ (57), తనుశ్ కోటియన్ (64) అర్థ సెంచరీలతో రాణించారు. ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగిన సర్ఫరాజ్ ఖాన్ బౌండరీల మోత మోగించాడు. 149 బంతుల్లో 14 ఫోర్లతో సెంచరీ కొట్టిన సర్ఫరాజ్.. 253 బంతుల్లో ద్వి శతకం నమోదు చేశాడు. సర్ఫరాజ్ మెరుపులతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో 138 ఓవర్లలో 536/9 పరుగులు చేసింది. రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. యశ్ దయాల్, ప్రసిద్ కృష్ణలు రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు.

నవచిత్రం

శ్వాగ్ హిట్ ఖాయం



శ్రీవిష్ణు, డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

రీతూ వర్మ హీరో యిన్‌గా నటించిన ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమా ఈనెల 4న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, 'ఎంత మంచి కథైనా తెరకెక్కాలన్నా.. అది ప్రేక్షకుల ముందుకు రావాలన్నా నిర్మాత కావాలి. టీజీ విశ్వ ప్రసాద్ వంద కాదు రెండు వందల సినిమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. ఈనెల 4న ఈ సినిమా గట్టిగా కొట్టబోతోంది. మిగతా సినిమాల కంటే ఈ సినిమాకి ఒక మెట్టు ఎక్కువ కష్టపడ్డాం. సినిమా చాలా ప్యాక్డ్‌గా వచ్చింది. ప్యాక్డ్‌గా ఉన్న థియేటర్స్‌లో చూడండి పిచ్చెక్కిపోతుంది. ఇది నా ప్రామిస్. తెలుగు ప్రేక్షకుల ప్రోత్సాహం వల్ల మేం గెలుస్తూ ఉంటాం. ఎన్నో విజయాలు అందించారు. ఈసారి మిమ్మల్ని నేను గెలిపించాలనుకుంటున్నా. మీకు సినిమా నచ్చితే సినిమా పూర్తయిన తర్వాత రెండు చప్పట్లు కొట్టండి. అంతకంటే ఎక్కువ ఆశించడం లేదు. ఈ సినిమాలో కథతో పాటు అద్భుతమైన కామెడీ, ప్యూర్ ఎమోషన్ ఉంటుంది. చాలా రోజుల పాటు ఇంపాక్ట్ చూపించే సినిమా' అని అన్నారు.

'ప్రతి సినిమాకి ఒక కమర్షియల్ మీటర్, స్పాన్ ఉంటుంది. ఒకొక్కసారి కంటెంట్ వున్నప్పుడు, మార్కెట్ కి మించిన స్పాన్ వున్నప్పుడు చేసే సినిమాలు కొన్ని వుంటాయి. అలా చేసిన వాటిలో మాకు గూఢచారి, ఓ బేబీ, కార్తికేయ2 చాలా పెద్ద సక్సెస్ ఇచ్చాయి. ఇది కూడా అలాంటి కేటగిరీలోకే వస్తుంది. అలాంటి సక్సెస్ వస్తుంది. ఈ మూవీలో శ్రీవిష్ణుని కమల్ హాసన్‌తో పోల్చడం అనేది ధైర్యంగా చెప్పొచ్చని భావిస్తున్నాను. ఇందులో శ్రీవిష్ణు చేసిన క్యారెక్టర్స్ దేనికవి యూనిక్‌గా ఉంటాయి. హసిత్ అద్భుతంగా తీశాడు. వివేక్ సాగర్ మ్యూజిక్ కూడా చాలా బాగా కుదిరింది' అని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ చెప్పారు.

డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ, 'ఈనెల 4న బెస్ట్ ఇంటర్వెల్, బెస్ట్ క్లైమాక్స్, బెస్ట్ మూవీని చూడబోతున్నారు. దసరా అయిపోయిన తర్వాత కూడా ఈ సినిమాని ఇంకా చూస్తూనే ఉంటారనేది నా నమ్మకం' అని అన్నారు.

పాన్ ఇండియా సినిమా ఫణి




వీఎన్ ఆదిత్య

డైరెక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమాకు 'ఫణి' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ థ్రిల్లర్ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కేథరీన్ ట్రెస్సా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్, ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఈ సినిమా టైటిల్‌ను డాక్టర్ తోటకూర ప్రసాద్ లాంచ్ చేయగా, నిర్మాత అనిల్ సుంకర బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుగొండ అతిథులుగా పాల్గొని ఈ సినిమా టీమ్‌కు బెస్ట్ విషెస్ అందించారు.

ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్, నిర్మాత డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ, 'నేను ఇప్పటిదాకా మీకు బాగా మ్యూజిక్ చేస్తానని, పాటలు పాడతానని తెలుసు. ఈ సినిమాతో మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్ బ్యానర్ పై తొలి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే 50 శాతం షూటింగ్ కంప్లీట్ చేశాం. మిగతా షూటింగ్ పూర్తి చేసి, త్వరలోనే పాన్ ఇండియా రిలీజ్‌కు తీసుకొస్తాం' అని అన్నారు. హీరోయిన్ కేథరీన్ ట్రెస్సా మాట్లాడుతూ, 'ఈ కథ విన్న వెంటనే ఈ మూవీ చేస్తానని చెప్పాను. కథ నన్ను అంతగా ఇంప్రెస్ చేసింది. నా కెరీర్‌లో చేస్తున్న ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఇదేనని చెప్పగలను. దర్శకుడు డాక్టర్ వీఎన్ ఆదిత్యతో వర్క్ చేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. త్వరలోనే మీ ముందుకు ఓ మంచి థ్రిల్లర్ మూవీతో రాబోతున్నాం' అని తెలిపారు.

'మీనాక్షి మ్యూజిక్ డైరెక్టర్‌గా నాకు బాగా తెలుసు. తను సినిమా ప్రొడ్యూస్ చేస్తానని అన్నప్పుడు ముందు ఒక షార్ట్ ఫిలిం చేయి, ప్రొడ్యూసర్ ఇబ్బందులు తెలుస్తాయి అన్నాను. కథ చెప్పండి అంది. అలా కథ చెప్పిన సాయంత్రమే షూటింగ్‌కి వెంటనే ఏర్పాట్లు చేసింది. అప్పుడు అనుకున్నా తను ప్రొడ్యూసర్‌గా రాణిస్తుందని. ఈ సినిమా కథ చెప్పగానే కేథరీన్‌కి బాగా నచ్చింది. కేథరీన్ లేకుంటే ఈ మూవీ లేదు' అని డైరెక్టర్ వీఎన్ ఆదిత్య చెప్పారు. నిర్మాత డాక్టర్ మీనాక్షి అనిపిండి త్వరలోనే వాకో సిటీలో తను నిర్మించబోయే 'ఫిష్ ఐ' స్టూడియో బ్రోచర్‌ని మాస్టర్ ధన్విన్ పాకా, మాస్టర్ శ్రీకర్ కల్లూరి ఆవిష్కరించారు.

వేటకి రంగం సిద్ధం



రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టయన్- ద హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. సుభాస్కరన్ నిర్మాత. దసరా సందర్భంగా ఈనెల 10న రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ని విడుదల చేశారు.

'ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు. కానీ, పోరంబోకులకు బాగా భద్రత ఉంది. ఇలాంటి మగ మృగాలను ఎన్‌కౌంటర్‌లో చంపేయాలి' అని ట్రైలర్‌లో వినిపించే డైలాగులతో అక్కడ జరిగిన విషయమేంటో సగటు ప్రేక్షకుడికి ఇట్టే అర్థమైపోతుంది. వారంలో ఎన్‌కౌంటర్ జరిగిపోవాలి అని రావు రమేష్ అనే మాటకు అక్కర్లేదు సార్. మూడే రోజుల్లో డిపార్ట్ మెంట్‌కి మంచి పేరొస్తుంది అంటూ సమాధానం చెబుతూ ఎంట్రీ ఇస్తారు రజనీకాంత్. జస్టిస్ డినైడ్ అంటూ... కారులో వెళ్తూ కనిపిస్తారు అమితాబ్ బచ్చన్. అలాగే కాలం విలువ తెలిసిన మనిషి మాత్రమే ఏదైనా సాధించగలడు అంటూ స్క్రీన్ మీద ఎంట్రీ ఇచ్చారు రానా. దొంగంటే ముసుగేసుకుని తిరగాలనే రూలేం లేదు. కొంచెం బుర్రుంటే చాలు.. అంటూ వైవిధ్యమైన కేరక్టర్‌తో పరిచయమయ్యారు ఫాహద్ ఫాజిల్. క్రైమ్ కేన్సర్ లాంటిది. దానికి పెరగనివ్వకూడదు.. ఇలాంటి తూటల్లాంటి మాటలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. '2.0, దర్బార్, లాల్ సలామ్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత రజనీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న సినిమా ఇది. అలాగే రజనీకి అనిరుధ్ నాలుగోసారి సంగీతం అందించిన సినిమా కావటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇవ్వటానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.

భిన్న పాయింట్‌తో మిస్టర్ సెలెబ్రిటీ



'మిస్టర్ సెలెబ్రిటీ' చిత్రంతో పరుచూరి వెంకటేశ్వర రావు మనవడు పరుచూరి సుదర్శన్ హీరోగా పరిచయం కాబోతున్నారు.

ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చందిన రవి కిషోర్ దర్శకత్వంలో చిన్న రెడ్డయ్య, ఎన్. పాండు రంగారావు నిర్మించారు.

ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను రానా దగ్గుబాటి విడుదల చేశారు. ట్రైలర్ విడుదల చేసిన రానా చిత్ర యూనిట్‌కి అభినందనలు తెలియజేశారు. ఇక ఈ మూవీ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో రాబోతోంది అని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ ట్రైలర్‌లో హీరో యాక్షన్, వినోద్ ఆర్ఆర్, శివకుమార్ కెమెరా వర్క్ హైలెట్ అయ్యాయి. ఇక విలన్ ఎవరన్నది చూపించకుండా ట్రైలర్‌ను కట్ చేసిన విధానం దర్శకుని ప్రతిభను కనబరుస్తుంది. ఆ పాయింట్‌తో సినిమా మీద అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు.

ఈనెల 4న భారీ ఎత్తున ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఈ చిత్రానికి కెమెరామెన్ - శివ కుమార్ దేవరకొండ, సంగీతం - వినోద్ యజమాన్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - వెంకట్ రెడ్డి, ఎడిటర్ - శివ శర్వాణి.

ఆత్మహత్యల నేపథ్యంలో కలి



రాఘవేంద్ర రెడ్డి

యువ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించిన సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. శివ శేషు దర్శకత్వం వహించారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాత. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఈ నేపథ్యంలో సమర్పకులు కె రాఘవేంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, 'ఆత్మహత్యల నేపథ్యంలో దర్శకుడు శివ శేషు రాసుకున్న కథ విన్నప్పుడు నాకు కొత్తగా అనిపించింది. శివరామ్ అనే గుడ్ పర్సన్ తన జీవితంలో ఎదురైన కొన్ని ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ టైమ్‌లో ఒక అపరిచిత వ్యక్తి వచ్చి అతని ఇంటి తలుపు తడతాడు. ఆ అపరిచిత వ్యక్తి ఇంట్లోకి వచ్చాక శివరామ్ జీవితం ఎలా మారింది అనేది ఈ సినిమా కథ. మా మూవీలో వీఎఫ్ఎక్స్ మంచి క్వాలిటీతో ఉంటాయి. ఇందులో బల్లి పాత్రకు ప్రియదర్శి, గోడ గడియారంకు అయ్యప్ప పి శర్మ డబ్బింగ్ చెప్పారు. మీరు సినిమా చూస్తున్నప్పుడు వాళ్లు నటించిన ఫీల్ కలుగుతుంది. ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ సినిమా మేకింగ్ మీద ప్యాషన్ ఉన్న యువకుడు. ప్రేమకథలు కాకుండా ఇలాంటి మెచ్యూర్డ్ సబ్జెక్ట్ ఎంచుకున్నాడు. దర్శకుడు శివ శేషుకి ఈ సినిమా పేరు తెస్తుంది' అని తెలిపారు.

వినోదం+సందేశం



ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి, మౌనిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహీష'.

ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన మీడియా సమావేశంలో దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ, 'ఈ సినిమాను మా టీమ్ అంతా ఎంతో కష్టపడి రూపొందించాం. సెన్సార్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మంచి సినిమా చేశారంటూ సెన్సార్ వాళ్ళు అభినందించారు. చిన్న సినిమాలు ఆడియెన్స్‌కు రీచ్ అయ్యేలా చేయడం కష్టం. మీ మీడియా సపోర్ట్ ఉంటేనే అది సాధ్యం. రీసెంట్‌గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్‌కు దాదాపు రెండు లక్షల వ్యూస్ వచ్చాయి. ఇవి జెన్యూన్ వ్యూస్. ఇది పెద్ద నెంబర్ కాకపోవచ్చు. కానీ మా మహీష సినిమా టీజర్ ప్రేక్షకులకు నచ్చిందని చెప్పేందుకు ఈ వ్యూస్ నిదర్శనం. మా సినిమాలో విలన్‌గా చేసిన విజయ్ రాజ్‌కి మంచి పేరొస్తుంది. మూవీ కంప్లీట్ చేసి రిలీజ్‌కు రెడీగా ఉన్నాం. ఈ సినిమాలో మంచి మేసేజ్‌తో పాటు ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ప్రేక్షకులు మా మూవీని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

కొత్తగా 600 శాఖలు తెరుస్తాం

- ఎస్‌బీఐ చైర్మెన్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చైర్మెన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద నివాస టౌన్‌షిప్పుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి 22,542 శాఖలు, 65వేల ఏటీఎం కేంద్రాలు, 85వేల బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 137 శాఖలను తెరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 50 శాఖలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 50 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ప్రతి భారతీయుడికి, కుటుంబానికి చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. వాటాదారుల దృష్టిలోనే కాకుండా ఎస్‌బీఐతో అనుబంధం కలిగిన వారందరిలోనూ అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నామన్నారు. డిపాజిట్ల సేకరణకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. డిపాజిట్లను ఆకర్షించేందుకు రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్టు వెల్లడించారు. తమకున్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో పెద్ద ఎత్తున డిపాజిట్లను సేకరించనున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరగడంతో పాటుగా వినియోగదారులు సైతం ఆర్థిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు.

భారత్‌లో మస్సే ఫెర్గూసన్ బ్రాండ్ మాదే

- అగ్కొకు వ్యతిరేకంగా టఫె దిక్కార ఫిటీషన్

చెన్నయ్ : అమెరికాకు చెందిన అగ్కొ కార్పొరేషన్ చెన్నయ్ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందున ఆ సంస్థపై దిక్కార పిటీషన్ దాఖలు చేసినట్టు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫె) తెలిపింది. టఫే మాస్సే పెర్గూసన్ బ్రాండ్‌పై తమకే హక్కులు ఉన్నాయని ఇందులో పేర్కొంది. అగ్కొలో 2012లో కీలక వాటాను సొంతం చేసుకుని దాని ఏకైక పెద్ద వాటాదారుగా, దీర్ఘకాలిక పెట్టుబడిదారిగా మారినట్లు పేర్కొంది. 65 ఏండ్ల మాస్సే బలమైన ఆర్‌అండ్‌డీ, 500 మోడల్స్ వాహనాలను కలిగి ఉన్నట్టు పేర్కొంది. ఏడాదికి 1,80,000 ట్రాక్టర్లను తయారు చేస్తే.. అందులో 1 లక్ష మాస్సే ఫెర్గూసన్ ఉత్పత్తి చేస్తుందని.. 30 లక్షల మంది సంతృప్తికర ఖాతాదారులు తమకున్నట్టు తెలిపింది. 80 దేశాలకు ఎగుమతులను కలిగి ఉన్న టఫె, మాస్సేను వేరువేరుగా చూడలేమని పేర్కొంది.

పుష్ప2తో ఐటీసీ మంగళదీప్ భాగస్వామ్యం

హైదరాబాద్ : ప్రముఖ అగరుబత్తిల బ్రాండ్ ఐటీసీ మంగళదీప్ త్వరలో విడుదల కానున్న పుష్ప2 ది రూల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్‌ను విడుదల చేశామని ఆ కంపెనీ ప్రతినిధి గౌరవ్ తాయల్ తెలిపారు. అల్లూ అర్జున్ ముఖ చిత్రంతో రానున్న వీటిని తొలుత దక్షిణాదిలో అందుబాటులోకి తేనున్నామన్నారు.

అకాయ్ నుంచి నూతన శ్రేణీ టివిలు

హైదరాబాద్ : వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అకాయ్ ఇండియా ఈ పండుగ సీజన్‌లో పెద్ద పరిమాణంలో 190 సెంటీమీటర్లు, 254 సెంటీమీటర్ల టీవీలను ఆవిష్కరించినట్టు తెలిపింది. వీటి ధరలను వరుసగా రూ.99,900, రూ.3,99,999గా నిర్ణయించింది. ఆండ్రాయిడ్ 11తో నడుస్తున్న ఈ సిరీస్‌లో అధునాతన 4కె క్యూఎల్‌ఈడీ డిస్‌ప్లే టెక్నాలజీ, డాల్బీ విజన్, డాల్బీ అట్మాస్ సౌండ్ ఫీచర్లు ఉన్నాయని పేర్కొంది. వీటిపై రెండేండ్ల వారంటీ ఉంటుందని తెలిపింది.

నిజాంపేట మున్సిపల్ కమిషనర్‌కు ముందస్తు బెయిలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసి వాటిని ప్రోత్సహించారంటూ హైడ్రా ఫిర్యాదు ఆధారంగా సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసులో నిజాంపేట మున్సిపల్ కమిషనర్‌కు హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. హైడ్రా ఫిర్యాదుతో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు కోరుతూ నిజాంపేట మున్సిపల్ కమిషనర్ పి రామకష్టారావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ఇటీవల జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారించి మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. పిటిషనర్ రెండు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలనీ, రూ 20 వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులు పిటిషనర్ నుంచి తీసుకోవాలని ఆదేశించింది. అనంతరం పిటిషనర్‌ను పోలీసులు విడుదల చేయాలంటూ పలు షరతులు విధించింది.. ఎర్రకుంట బఫర్ జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు అనుమతించారన్న కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలనీ, 1,000 గజాలు లోపు స్థలంలో నిర్మాణాలకు మాత్రమే అనుమతులు మంజూరు చేసే అధికారం పిటిషనర్‌కు ఉందని న్యాయవాది వి. సురేందర్ రావు వాదించారు. అదనపు అంతస్తులు తదితరాలన్నింటికీ హెచ్‌ఎండీయేనే అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. సర్వే నెం 48, 49లో ఎర్రకుంట బఫర్ జోన్లో ఉందనీ, అనుమతులు ఇచ్చేముందు పరిశీలించాలని పిటిషనర్ హెచ్‌ఎండీఏకి లేఖ రాశారని చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారనీ, దర్యాప్తు జరుగుతున్నందున బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. వాదనలను విన్న హైకోర్టు, పిటిషనర్ లేఖతోనే హెచ్‌ఎండీయే నిర్మాణాలను నిలిపివేసిందని గుర్తు చేస్తుంది. పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేశాక పిటీషన్‌పై విచారణ ముగించింది.

ఇరాన్ క్షిపణి దాడిని ఖండించిన జపాన్ ప్రధాని

జపాన్ : ఇజ్రాయిల్ అణచివేత దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణి దాడి చేసింది. ఇజ్రాయెల్‌పై జరిగిన క్షిపణి దాడి ఆమోదయోగ్యం కాదని జపాన్ కొత్త ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో తీవ్రతరం కాకుండా నిరోధించే ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ%ౌ% "దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కానీ అదే సమయంలో, పరిస్థితిని తగ్గించడానికి మరియు అది పూర్తిస్థాయి యుద్ధంగా మారకుండా నిరోధించడానికి మేము %ళ%యునైటెడ్ స్టేట్స్‌తో%ు% సహకరించాలనుకుంటున్నాము" అని ఆయన తెలిపారు.తన ప్రభుత్వం వరుస రాజకీయ కుంభకోణాలను ఎదుర్కొన్నందున పదవీ విరమణ చేసిన అవుట్‌గోయింగ్ లీడర్ ఫుమియో కిషిడా స్థానంలో మంగళవారం జపాన్ ప్రధానమంత్రిగా అధికారిక నియామకం తర్వాత యుఎస్ అధ్యక్షుడు జో బిడెన్‌తో ఫోన్ కాల్ చేసిన తర్వాత ఇషిబా తన వ్యాఖ్యలు చేశారు.

ప్రవీణ్ ప్రకాశ్‌కు జైలుశిక్ష

- ఇంటర్ బోర్డు గత కార్యదర్శికి కూడా..

అమరావతి :కోర్టు ధిక్కార కేసులో పాఠశాల విద్యాశాఖ గత ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌కు హైకోర్టు జైలుశిక్ష, జరిమానాను విధించింది. ఆయనతోపాటు ఇదే కేసులో ఇంటర్ బోర్డు గత కార్యదర్శి ఎంవి శేషగిరిబాబుకు కూడా శిక్ష విధించింది. వీరిద్దరికీ నెల రోజుల జైలుశిక్ష, రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తీర్పు చెప్పారు. తీర్పుపై అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలిపేశారు. వాయిదా వేయాలన్న అధికారుల అభ్యర్థనను ఆమోదించారు. తీర్పుపై ధర్మాసనం స్టే ఇవ్వని పక్షంలో జైలుశిక్ష నిమిత్తం ఈ నెల 21న రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ముందు లొంగిపోవాలని వారిద్దరినీ ఆదేశించారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచిన నేపథ్యంలో తనకు కూడా ఆ అవకాశం కల్పించాలని కోరుతూ ఇంటర్ బోర్డులో పాలనాధికారిగా పనిచేస్తున్న ఎం విజయలక్ష్మి దాఖలు చేసిన కేసులో హైకోర్టు ఆమె వాదనను ఆమోదించింది. ఆమె ఉద్యోగ విరమణ వయసు పెంపుదల చేయకపోవడంతో దాఖలైన కోర్టు ధిక్కారణ కేసులో వారిద్దరికీ పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

పశ్చిమాసియా పరిణామాలపై

త్వరలో జీ 7 నేతల సమావేశం



రోమ్ : తాజాగా ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య చెలరేగిన దాడులతో మొత్తంగా పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలపై జీ-7 దేశాల నేతలందరూ చర్చించాలని, ఈ మేరకు ఒక వీడియో సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సి వుందని ఇటలీ ప్రధాని జార్జియా మెలొని పేర్కొన్నారు. అయితే సమావేశపు సమయాన్ని ఇంకా నిర్ణయించలేదు. ఎజెండా సమన్వయంపై నేతలు ఒక అభిప్రాయానికి వచ్చిన తర్వాత సమావేశం ఎప్పుడు జరిగేది నిర్ణయిస్తారు. మధ్యప్రాచ్య సంక్షోభానికి దౌత్యపరమైన పరిష్కారం వుండాలని ఇటలీ కోరుకుంటోందని మెలొని చెప్పారు. ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య సరిహద్దు వద్ద భద్రతకు హామీ కల్పించేందుకు ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్)ను బలోపేతం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని భద్రతా మండలికి ఇటలీ ప్రతిపాదించనుందని చెప్పారు.

ఇదిలావుండగా, లెబనాన్‌లో తక్షణమే మిలటరీ ఆపరేషన్‌కు స్వస్తి పలకాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ఇజ్రాయిల్‌ను కోరారు. భద్రతా మండలి 1701 తీర్మానానికి అనుగుణంగా లెబనాన్ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను పునరుద్ధరించాలని ఆయన ఆకాంక్షించారు. యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్‌కు తమ దేశం కట్టుబడి వుందని మాక్రాన్ పునరుద్ఘాటించారు. ఈ దిశగా చర్యలు తీసుకునేవారికి బాసటగా నిలబడుతుందని తెలిపారు. త్వరలోనే లెబనాన్ ప్రజల కోసం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇజ్రాయిల్, లెబనాన్ ప్రజలల భద్రతకు హామీ కల్పిస్తూ దీర్ఘకాలిక పరిష్కారాన్ని అన్వేషించాలని ఈ దిశగా కృషి చేయాలన్నారు.

ఇరాన్‌కు అనవసర ప్రయాణాలొద్దు : కేంద్రం

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. 'దాడుల ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్నవారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి' అని కేంద్రం పేర్కొంది. కాగా ఢిల్లీలోని ఇజ్రాయిల్ దౌత్య కార్యాలయం వద్ద భారీ భద్రతను భారీ స్థాయిలో పెంచారు.

గూడ్స్ షెడ్ తరలింపుపై చట్టప్రకారం వెళ్లండి

- రైల్వే అధికారులకు హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్ రైల్వే గూడ్స్ షెడ్ తరలింపు వ్యవహారంపై కేంద్ర రైల్వే శాఖ చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. తరలింపు అంశంపై 2009, 2016లో దక్షిణ మధ్య రైల్వే డివిజన్ ఆపరేషనల్ సీనియర్ మేనేజర్ సిఫారసులపై చట్ట ప్రకారం చర్యలుండాలని పేర్కొంది. నిర్ణయం తీసుకునే ముందు రైల్వేశాఖ విధివిధానాలను పరిగణనలోకి తీసుకోవాలని రైల్వే శాఖకు సూచించింది. సనత్‌నగర్ గూడ్స్ షెడ్డును ప్రత్యామ్నాయ స్టేషన్‌కు తరలించేలా ఆదేశాలివ్వాలంటూ ఉదయకుమార్ ఇతరులు వేసిన కేసును జస్టిస్ నగేష్ భీమపాక విచారించారు. పిటిషనర్ల తరఫు అడ్వకేట్ వాదిస్తూ, రైల్వే నిర్వహించే గూడ్స్ షెడ్ కార్యకలాపాల వల్ల రద్దీ పెరిగిందన్నారు. 2009, 2016లో సనత్‌నగర్ కార్యకలాపాలను మౌలాలి, చర్లపల్లి, నాగలపల్లి, శంకరపల్లి స్టేషన్లకు తరలించాలని రైల్వే సీనియర్ డీఎం సిఫారసు చేశారన్నారు. ఈ వాదనను రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. ఆహార ధాన్యాలు, ఎరువులు, స్టీల్, సిమెంట్, ఉప్పు తదితరాలన్నీ కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లాంటి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రవాణా జరుగుతుంటాయని చెప్పారు. ప్రతినిత్యం 1,500 మంది కూలీలు, 500 లారీలు ఇక్కడకు వస్తాయని వివరించారు. గూడ్స్‌షెడ్‌ను తరలిస్తే జీడిమెట్ల, బాలానగర్, చందానగర్, ఫతేనగర్ వంటి పారిశ్రామికవాడల కార్యకలాపాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు, ఢిల్లీ, చెన్నై తదితర మెట్రో ప్రాంతాల్లో 10కిపైగా గూడ్స్ షెడ్లు ఉన్నాయన్నారు. ఇరుపక్షాల వాదనలు, రికార్డులు, స్థానికులు, ప్రజాప్రతినిధుల వినతి పత్రాలు పరిశీలించిన హైకోర్టు, రద్దీ ఉన్న షెడ్లకు ప్రత్యామ్నాయాలు చూడాలనీ, దానికి ప్రోత్సాహకాలు ప్రకటించాలన్న విధాన నిర్ణయాన్ని రైల్వే శాఖ తీసుకుందని గుర్తుచేసింది. కాబట్టి సనత్‌నగర్ గూడ్స్ షెడ్ తరలింపుపై గతంలో రైల్వే డివిజనల్ సీనియర్ మేనేజర్ చేసిన సిఫారసులను పరిశీలించి చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్టు ప్రకటించింది.

కార్మిక విజయం

- దిగొచ్చిన విశాఖ ఉక్కుయాజమాన్యం
- కాంట్రాక్టు సిబ్బందిని తొలగించబోమని హామీ
- లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం



విశాఖపట్నం : ఐక్యంగా పోరాడిన విశాఖ ఉక్కు కార్మికులు కీలక విజయం సాధించారు. ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్టు కార్మికులను భారీగా తగ్గించడానికి యాజమాన్యం చేసిన కుట్రను అడ్డుకున్నారు. వేలాదిమంది కాంట్రాక్టు సిబ్బందితో పాటు రెగ్యులర్ కార్మికులు రెండు రోజుల పాటు కదం తొక్కారు. వీరికి మద్దతుగా వివిధ కార్మిక, ప్రజా సంఘాలు కదిలాయి. కార్మికుల నినాదాలు, ఆందోళనలు, రాస్తారోకోలతో బుధవారం ఉక్కు నగరం మారుమ్రోగింది. వీరిని అదుపుచేయడానికి పోలీసుల సహాయంతో యాజమాన్యం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆందోళన మరింత తీవ్రమయ్యే సంకేతాలు కనిపించడంతో యాజమాన్యం బుధవారం సాయంత్రం దిగివచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలకు సిద్ధపడింది. 'ఎవరినీ తొలగించం. అందరినీ విధుల్లో కొనసాగిస్తాం' అని లేబర్ కమిషనర్ సమక్షంలో రాతపూర్వకంగా ఒప్పుకుంది. దీంతో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సెయిల్‌లో విలీనాన్ని సాధిస్తామని కార్మికసంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించాయి.

దిగొచ్చిన యాజమాన్యం ...

కార్మికుల ఆందోళనలు పెద్దఎత్తున జరుగుతుండటంతో కార్మిక సంఘాలను యాజమాన్యం చర్చలకు పిలవక తప్పనిస్థితి ఏర్పడింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ లేబర్ కమిషనర్ సమక్షంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి, కాంట్రాక్టు కార్మిక సంఘాలకు మధ్య సుదీర్ఘ చర్చలు నడిచాయి. చివరకు దిగివచ్చిన యాజమాన్యం ప్రస్తుతానికి కాంట్రాక్టు కార్మికులను ఎవరినీ తొలగించబోమని, ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తొలగించిన 3700 మంది కాంట్రాక్టు కార్మికుల లేబర్ పాస్‌లను తిరిగి పునరుద్ధరిస్తామని, అలాగే సిస్టంలో బయోమెట్రిక్ డేటాబేస్‌ను కూడా పునరుద్ధరిస్తామని చెప్పింది.

పాత పద్ధతిలోనే గేట్ పాస్‌లను కొనసాగించడానికి అంగీకరించింది. ఏడు రోజులలో ఆన్‌లైన్‌లో పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. ఈ చర్చల సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు. లేబర్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి పెంపుదల వంటి అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు.

చెరువులను శుద్ధి చేసే పండుగే బతుకమ్మ

- సరస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల్లో మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చెరువులను శుద్ధి చేసే పండుగే బతుకమ్మ పండుగని మంత్రి సీతక్క అన్నారు. ప్రభుత్వం తరఫున తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం సరస్ సంస్థ పని చేస్తుందని తెలిపారు. చెరువులను శుద్ధి చేసే బతుకమ్మ పండుగతో చెరువులకు ప్రత్యేక అనుబంధం ఉంటుందని చెప్పారు. పసుపుతో చేసిన గౌరమ్మ , తంగేడు పువ్వులో ఉండే యాంటిబయాటిక్స్ చెరువులను శుద్ధి చేస్తాయని తెలిపారు. పండుగలో భాగంగా సాగే ఆటపాటలతో శరీరానికి మంచి వ్యాయామం అవుతుందన్నారు. చప్పట్ల ద్వారా నాడీ వ్యవస్థ, పాటలతో గొంతుకి తగిన వ్యాయామం అందుతుందని చెప్పారు.

ప్రశాంత్ కిశోర్ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు

- నితీశ్ పాలన వదిలి జన్ సురాజ్ వెనుక బీజేపీ..?



పాట్నా : ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రెండేండ్ల కిందట ప్రారంభించిన 'జన్ సురాజ్ పార్టీ'కి ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు లభించింది. బుధవారం ఇక్కడ జరిగిన ఒక కార్యాక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నికల సంఘం గుర్తింపు లభించడంతో తన రాజకీయ పార్టీని ఆయన అధికారికంగా ప్రారంభించారు. 'ఈ పార్టీ రెండేండ్లుగా క్రియాశీలంగా ఉంది. ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది' అని ఆయన అన్నారు. అయితే తమ పార్టీకి నాయకత్వం మాత్రం తన చేతుల్లో లేదని, రెండేళ్లుగా పార్టీ కోసం శ్రమించిన వారే నాయకత్వంపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మూడు దశాబ్దాలుగా బీహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా బీజేపీకి మాత్రమే ఓటు వేస్తున్నారని, ఇప్పుడు ఆ సంప్రదాయానికి తెరపడాలని ఆయన కోరారు. అయితే బీజేపీకి నమ్మినబంటుగా ఆ పార్టీ కనుసన్నల్లోనే ఆయన పని చేస్తున్నారని, బీహార్‌లో నితీశ్ పాలన అప్రతిష్ఠపాలైన నేపథ్యంలో కొత్త ఎత్తుగడగానే ప్రశాంత్ కిశోర్‌ను బీజేపీకి తెరపైకి తీసుకొస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాను బీజేపీతో కలిసి పని చేస్తున్నట్టు వస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని ప్రశాంత్ కిశోర్ అన్నారు. విద్య, వైద్య రంగాల్లో అత్యున్నత ప్రమాణాల కోసం, ప్రజల జీవనోపాధులు మెరుగుపడాలనే సంకల్పంతోనే తాను రాజకీయ పార్టీని ప్రారంభించినట్టు ఆయన చెప్పారు.

పాలస్తీనియన్ల మద్దతు ర్యాలీని రద్దు చేయండి

- ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్

ఆస్ట్రేలియా: గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోతకు పాల్పడి అక్టోబరు 7కి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆస్ట్రేలియాలో పాలస్తీనియన్లకు మద్దతుగా చేపట్టనున్న ర్యాలీని రద్దు చేయాలని ఆ దేశ ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ తెలిపారు. సిడ్నీలో ఈవెంట్‌ను నిషేధించాలని పోలీసులు కోరుతున్నారు. అక్టోబరు 7న జరగనున్న ఈ కార్యక్రమం రెచ్చగొట్టేదిగా ఉందని, చాలా బాధను కలిగిస్తుందని అల్బనీస్ బుధవారం తెలిపారు. అల్బనీస్ ఆస్ట్రేలియా యొక్క నేషనల్ బ్రాడ్‌కాస్టర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ప్రస్తావిస్తూ మాట్లాడారు. 12 నెలల మారణహోమం, ఉగ్రవాదానికి సంతాపం అల్బనీస్ ప్రకటించారు. మరోవైపు అక్టోబర్ 6న జరగనున్న మరో పాలస్తీనియన్ అనుకూల కొవ్వొత్తుల ప్రదర్శనను నిషేధించాలని న్యూ సౌత్ వేల్స్‌లోని పోలీసులు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికి దరఖాస్తు చేసిన తర్వాత అల్బనీస్ తన వ్యాఖ్యలు చేశాడు.

ఇజ్రాయిల్‌తో ఇస్లామిక్ దేశాల యుద్ధం అనివార్యమా?

నెల్లూరు నరసింహారావు

వ్యాఖ్య-నం

లెబనీస్ షియా గ్రూప్ హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రుల్లా హత్య మధ్యప్రాచ్యంలో తీవ్రస్థాయి సైనిక సంఘర్షణ ప్రమాదాన్ని గణనీయంగా పెంచింది. ఇది ఈ ప్రాంతానికే కాకుండా యావత్ ప్రపంచానికి కూడా వినాశకరమైనది. ఇప్పటికే క్లిష్ట స్థాయికి చేరుకున్న ఉద్రిక్తతలు ఇప్పుడు పూర్తిస్థాయి యుద్ధంగా చెలరేగే అవకాశాలు కనబడుతున్నాయి. ఇది లెబనాన్, ఇజ్రాయిల్‌లను మాత్రమే కాకుండా ఇరాన్, టర్కీ వంటి ఇతర ప్రాంతీయ శక్తులను కూడా ప్రభావితం చేస్తుంది. హిజ్బుల్లా ఈ ప్రాంతంలో ఇరాన్ మద్దతుతో ఒక బలమైన సైనిక, రాజకీయ శక్తిగా ఉంది. అంటే హిజ్బుల్లాపైన ఇజ్రాయిల్ దాడి అంటూ చేయటం జరిగితే అది ఇరాన్ పైన దాడి చేసినట్టే అవుతుంది.

నస్రుల్లా హత్యతో ప్రతీకార దాడులు, ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలు పెరిగాయి. ఇది ఈ ప్రాంతంలో పరిస్థితిని మరింత అస్థిరపరుస్తుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లు, అంతర్జాతీయ భద్రతకు ముప్పును కలిగిస్తుంది. టెహ్రాన్‌లో ఇటీవల జరిగిన ఇస్మాయిల్ హనియెహ్, బీరూట్‌లో హిజ్బుల్లా వ్యవస్థాపకులలో ఒకరైన ఫువాద్ షుక్ర్‌ల హత్యలను పరిశీలిస్తే వీటి వెనుక ఇజ్రాయిల్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనేది సుస్పష్టం. అయితే, హిజ్బుల్లా నాయకుడి మరణం నిజంగా ఊహించనిది కాదు. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ అనేక ఏండ్లుగా నస్రుల్లా కోసం వేటాడుతోంది. అక్టోబర్ 7 నాటి విషాద సంఘటనలు జరగకపోయినా, ఇజ్రాయిల్ ఏజెన్సీలు తమ జాతీయ భద్రతకు ముప్పుగా భావించిన వ్యక్తిని అడ్డు తొలిగించేందుకు అన్ని ప్రయత్నాలను చేస్తాయి. నస్రుల్లా చాలా ఏండ్లుగా బహిరంగంగా కనిపించలేదు. నిరంతరం ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారుతుండేవాడు. అతని ప్రాణానికి ముప్పు ఉందని అతనికి స్పష్టంగా తెలుసు. అయితే, అతని మరణం ఒక శకం ముగింపుకు సూచికగా నిలిచేలా వుంది.

హసన్ నస్రుల్లా ఎవరు?

నస్రుల్లా అనేక విధాలుగా ఒక సమస్యాత్మక వ్యక్తి. అంకితమైన షియా. అతను అమల్ ఉద్యమంలో చేరాడు. ఈ ఉద్యమం 1975లో లెబనీస్ అంతర్యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రాముఖ్యతను సంతరించుకుంది. అతను లెబనాన్‌కు తిరిగి రావడానికి ముందు పవిత్ర ఇరాకీ నగరమైన నజాఫ్‌లోని షియా సెమినరీలో చదువుకున్నాడు. అక్కడ అతను తిరిగి అమల్ ఉద్యమంలో చేరాడు. 1982లో ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడి చేసిన కొద్దికాలానికే నస్రుల్లా, అతని మిత్రులు అమల్ నుంచి విడిపోయి ఇస్లామిక్ అమల్ అనే కొత్త సైనిక ఉద్యమాన్ని ప్రారంభించారు. వారు ఇరాన్‌లో



కొత్తగా స్థాపించిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) నుంచి గణనీయమైన సైనిక, సంస్థాగత మద్దతును పొందారు. అలా ఇరాన్ మద్దతు ఈ లెబనీస్ ఉద్యమం ప్రముఖ షియా శక్తిగా మారడానికి సహాయపడింది. చివరికి, ఈ సమూహం హిజ్బుల్లాగా పరిణామం చెందింది.

1992లో నస్రల్లా తన పూర్వీకుడు, హిజ్బుల్లా సెక్రటరీ-జనరల్ అబ్బాస్ అల్-ముసావి హత్య తర్వాత హిజ్బుల్లా నాయకుడయ్యాడు. ఆ సమయంలో నస్రల్లా వయసు కేవలం 32 ఏండ్లు. ప్రాథమికంగా లెబనాన్‌లో ఇజ్రాయిల్ దళాలను ప్రతిఘటించడం లక్ష్యంగా పెట్టుకున్న చిన్న ఉద్యమం అతని నాయకత్వంలో లెబనీస్ సైన్యాన్ని అధిగమించే సైనిక శక్తిగా పరిణామం చెందింది. 2000లో హిజ్బుల్లాహ్ ఇజ్రాయిల్‌పై "చిన్న యుద్ధం"గా ప్రారంభమై, దక్షిణ లెబనాన్ నుంచి ఇజ్రాయిల్ దళాల ఉపసంహరణతో ముగిసింది. ఇజ్రాయిల్ సైనికులతో జరిగిన పోరాటంలో నస్రుల్లా తన పెద్ద కుమారుడు హదీని కోల్పోయినప్పటికీ, హిజ్బుల్లా ఇజ్రాయిల్‌పై మొదటి విజయాన్ని సాధించినట్టు ప్రకటించాడు. "లెబనాన్ మొత్తం భూభాగాన్ని విముక్తి చేయాలి" అని పట్టుబట్టి, ఉద్యమం ఎప్పటికీ ఆయుధాలను వదిలిపెట్టదని అతను స్పష్టం చేశాడు. నస్రుల్లా ఆధ్వర్యంలో, హిజ్బుల్లా తన స్వంత సామాజిక కార్యక్రమాలు, కేంద్రాలు, వైద్య సదుపాయాలను స్థాపించిన ప్రధాన రాజకీయ శక్తిగా కూడా మారింది. ఇరాన్ తన ప్రాంతీయ ప్రభావాన్ని విస్తరించే వ్యూహంలో ఇది కీలకమైన సాధనంగా మారింది. ఇరాక్, యెమెన్‌లోని హమాస్ యోధులు, షియా తిరుగుబాటుదారులకు హిజ్బుల్లా కమాండర్లు శిక్షణ ఇచ్చారు. ఇజ్రాయిల్‌ను ప్రతిఘటించడానికి కావలసిన క్షిపణులు, ఆయుధాలు హిజ్బుల్లాకు నిరంతరంగా అందుతూనే ఉన్నాయి. తత్ఫలితంగా హిజ్బుల్లా ఉద్యమం ఇజ్రాయిల్‌కు సవాలుగా మారింది. దీనితో ఇజ్రాయిల్ హిజ్బుల్లాను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేసింది.

గత అక్టోబర్‌లో ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన దాడిలో హిజ్బుల్లా, దాని నాయకుడు హసన్ నస్రుల్లా ప్రమేయం లేదు. వాస్తవానికి, ఇజ్రాయిల్ అధికారులు కూడా హిజ్బుల్లా లేదా ఇరాన్ దాడికి సంబంధం ఉన్నట్టు ఎటువంటి ఆధారాలు లేవని గుర్తించారు. ఆగస్టులో ఐఆర్జీసీ నాయకులు టెహ్రాన్‌లో హిజ్బుల్లా నాయకులతో అనేక సమావేశాలు నిర్వహించారని, ఇజ్రాయిల్‌ను రెచ్చగొట్టవద్దని ఇరాన్ నాయకత్వం వారిని కోరారని అనేక మీడియా నివేదికలు తెలియజేశాయి. టెహ్రాన్‌లో హమాస్ పొలిటికల్ బ్యూరో చైర్మెన్ ఇస్మాయిల్ హనియెహ్ హత్య నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. ఇది దేశ సార్వభౌమాధికారం, భద్రతకు ప్రత్యక్ష అవమానంలాగా కనిపిస్తున్నందున, ఈ ప్రాంతంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక దేశాలు ఇరాన్ ప్రతిస్పందిస్తుందని ఆశించాయి.

ఇరాన్ మొన్నటిదాకా ఎందుకు మౌనంగా ఉంది?

నిజానికి, ఇటీవలి వారాల్లో ఇస్లామిక్ రిపబ్లిక్ సుప్రీం లీడర్, అయతుల్లా అలీ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, వివిధ ఇరాన్ రాజకీయ, సైనిక ప్రముఖులతో పాటు, లెబనాన్‌లో పేజర్లు, ఇతర పరికరాల భారీ పేలుళ్ల తర్వాత ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా బలమైన ప్రకటనలు చేశారు. ఈ దాడిలో హిజ్బుల్లా మిలిటెంట్లే కాకుండా డజన్ల కొద్దీ అమాయక పౌరులు కూడా ప్రాణాలను కోల్పోయారు. ఈ ప్రాంతంలో ఇరాన్ కీలక మద్దతుదారైన హిజ్బుల్లాను పూర్తిగా నిర్మూలించడానికి పూర్తి స్థాయి సైనిక చర్యను ప్రారంభించిన వాస్తవాన్ని ఇజ్రాయిల్ దాచలేదు. ఇజ్రాయిల్ 'అన్ని పరిమితులను' దాటిందని తన చివరి బహిరంగ ప్రసంగంలో నస్రుల్లా ఆరోపించాడు. సెప్టెంబరు 27, శుక్రవారం సాయంత్రం నస్రుల్లా మరణం గురించి మొదటి నివేదికలు వెలువడ్డాయి. ఆ రోజు బీరూట్‌కు దక్షిణంగా ఉన్న దహీహ్ శివారులోని హరత్ హ్రీక్ మునిసిపాలిటీలో హిజ్బుల్లా కేంద్ర ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిలీ సైన్యం వైమానిక దాడులు నిర్వహించింది. ఇది అనేక టన్నుల ఆయుధాలను జారవిడిచింది. ఈ దాడిలో నస్రుల్లాతో పాటు ఇతర ఉన్నత స్థాయి కమాండర్లు చనిపోయారు. అయితే, ఇరాన్ ఎందుకు మౌనంగా ఉంది అనేదానికి ప్రధాన కారణం ఇది తన సమయాన్ని వెచ్చించి, సరైన సమయంలో ఊహించని విధంగా దాడి చేయడానికి సిద్ధమవుతోందని మొన్న ఇరాన్ ఇజ్రాయిల్‌పై చేసిన దాడి తేటతెల్లం చేసింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఇరాన్ పెద్ద యుద్ధంలోకి లాగబడుతుందని పేర్కొన్నాడు. అమెరికా మద్దతుతో ఇరాన్, హిజ్బుల్లాలను రెచ్చగొట్టడానికి ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందని, మధ్యప్రాచ్యంలో ప్రక్రియలపై వాషింగ్టన్ తన గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవాలని కోరుకుంటోందని కూడా అతను పేర్కొన్నాడు.

ఇంతలో ఇజ్రాయిల్ బాంబుదాడులు, లెబనాన్‌పై దండయాత్ర కొనసాగుతోంది. బుధవారం కనీసం ఐదు ఇజ్రాయిల్ వైమానిక దాడులు బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపై జరిగాయి. 2006లో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేసిన దాడిలో మరణించిన 1,200 మందితో పోలిస్తే, గత 12 నెలల్లో లెబనాన్‌లో ఇజ్రాయిల్ చేత చంపబడిన వారి సంఖ్య 2,000కు చేరువైంది. లెబనాన్ పైన దండయాత్రను ప్రారంభించిన ఒక రోజు తర్వాత ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాదాపు 200 క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడి ఇరాన్ ప్రభుత్వానికి అధికారిక అతిథిగా వచ్చిన టెహ్రాన్‌లోని హమాస్ రాజకీయ కార్యాలయ అధిపతిని హత్య చేయడంతో పాటు హిజ్బుల్లా సెక్రెటరీ జనరల్ హత్యకు ప్రతిస్పందనగా ఇరాన్ విదేశాంగ మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

ఇరాన్ క్షిపణి దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయిల్ మిలిటరీ ఘర్షణను తీవ్రతరం చేసే మార్గాన్ని ఎంచుకుని, ఇరాన్‌ను ఒక పెద్ద యుద్ధంలోకి లాగితే మధ్యప్రాచ్యంలో జరగనున్న పరిణామాలు నిస్సందేహంగా యావత్ ప్రపంచానికి విపత్కరంగా మారతాయి. యుద్ధం అనివార్యమైనప్పుడు సిరియా, ఇరాక్, గల్ఫ్ దేశాలతో సహా అనేక ఇస్లామిక్ దేశాలు అమెరికా మద్దతిస్తున్న ఇజ్రాయిల్‌తో తలపడతాయి. నాటో సభ్యదేశమైన టర్కీ, పాకిస్తాన్‌లు కూడా తటస్థంగా ఉండజాలవు. ప్రపంచ ఇంధన మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడుతుంది. కీలకమైన సముద్ర మార్గాల భద్రత ప్రమాదంలో పడుతుంది. ఈ పరిస్థితి ఇంధన ధరలు అపరిమితంగా పెరగటానికి, పర్యవసానంగా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత ఏర్పడటానికి దారి తీస్తుంది.